అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 13-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 13 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు వెల : 6.50

సంక్రాంతికి చలో చలో

- పంతంగి టోల్‌గేట్ వద్ద వాహనాల బారులు



నవతెలంగాణ-చౌటుప్పల్

సంక్రాంతి పండుగ నేపథ్యంలో జాతీయ రహదారులు రద్దీగా మారాయి. గురువారం నుంచే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి జనం సొంతూళ్లకు పయనమయ్యారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజా రవాణాతోపాటు వ్యక్తిగత వాహనాలు పెద్దఎత్తున రోడ్డెక్కడంతో హైదరాబాద్-విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారిపై పంతంగి టోల్ గేట్ వద్ద రద్దీ భారీగా పెరిగింది.

బీజేపీని నమ్మితే తాలిబన్ రాజ్యమే..!

కేంద్రానివి దుష్ట పన్నాగాలు.. దుర్మార్గపు యత్నాలు

- ఎన్నికలలో పార్టీలు కాదు.. ప్రజలు గెలవాలి
- కమ్యూనిస్టు విప్లవ భావాలతో కూడిన ప్రగతిశీల గడ్డ ఇదీ
- దేశాన్ని రక్షించుకునేందుకు ఖమ్మం నుంచే శంఖారావం
- పనికిమాలిన పాలసీలతో నీటి యుద్ధాలు : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్
- భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల సమీకృత కార్యాలయాల భవన సముదాయాలు ప్రారంభం
- రెండు జిల్లాలకు ముఖ్యమంత్రి వరాల జల్లు



మాట్లాడుతున్న సీఎం కేసీఆర్



నవతెలంగాణ - ఖమ్మం, వరంగల్ ప్రాంతీయ ప్రతినిధులు/కొత్తగూడెం/పాల్వంచ/ మహబూబాబాద్

"ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం రాష్ట్రంలోనూ వస్తే ఇక్కడా మత చిచ్చు.. కులాల కుంపట్లు తలెత్తుతాయి. మనం తాలిబాన్ల లెక్క తయారవుతాం.. అశాంతి నెలకొంటుంది. దుష్ట పన్నాగాలు.. దుర్మార్గపుయత్నాలు ఊపందుకుంటాయి.." అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆందోళన వ్యక్తం చేశారు. సర్వజనహితంగా పాలన ఉండాలన్నారు.. ఎన్నికల్లో ప్రజల గెలవాలి పార్టీలు కాదని ఉద్బోధించారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల సమీకృత కార్యాలయాల భవన సముదాయాలను కేసీఆర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన రెండు జిల్లాలకు వరాల జల్లు ప్రకటించారు.

ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కొత్తగూడెం సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ. 'దేశంలోనే అనేక రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా ఉంది' అన్నారు. ఏ రాష్ట్రం ఇవ్వని సీఎంఆర్ఎఫ్ నిధులు ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 33 నూతన జిల్లాలు ఏర్పాటు చెయ్యడంతో పాటు నూతన కలెక్టరేట్ భవనాలు నిర్మించామన్నారు. జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశామని తెలిపారు. కమ్యూనిస్టు విప్లవ భావాలు ఉన్న ఈ గడ్డమీద అద్భుత ప్రగతిశీల కార్యక్రమాలు కొనసాగాలన్నారు. ఉద్యమ సమయాన తనను ఖమ్మం జైల్లో పెట్టినప్పుడు ఇక్కడి ప్రజలు ...2లో

సక్సెస్ కాదనే..?

మోడీ పర్యటన రద్దుపై గుసగుసలు

- 18న ఖమ్మంలో సీఎం సభతోనే వెనకడుగంటూ ప్రచారం
- అందులో పాల్గొననున్న ఐదుగురు సీఎంలు, ఇద్దరు మాజీ సీఎంలు!
- అందరి చూపూ బీఆర్ఎస్ సభవైపే..బీజేపీ వెనుకడుగు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈనెల 19న రాష్ట్రానికి రాబోతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకత్వం తెగ హడావిడి చేసింది. వందేభారత్ రైలును ప్రారంభించడంతోపాటు సికింద్రాబాద్ పెరేడ్‌గ్రౌండ్‌లో పెద్ద బహిరంగ సభ నిర్వహించేందుకు ఆ పార్టీ వ్యూహాలు రచించింది. ఆయన చేతుల మీదుగా నాయకగణం గ్రౌండ్‌నూ పరిశీలించింది. ఇంతలోనే ప్రధాని పర్యటన రద్దయినట్టు ప్రకటన వెలువడింది. దీనికి ఖమ్మంలో బీఆర్ఎస్ 18వ తేదీన తలపెట్టిన బహిరంగ సభనే కారణమనే చర్చా నడుస్తున్నది. ఆ సభకు తెలంగాణ సీఎం కేసీఆర్‌తో పాటు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు సీఎం స్టాలిన్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్‌మాన్ హాజరుకానున్నట్టు ప్రచారం జరుగుతున్నది. రాష్ట్రాల హక్కులను హరించే విషయంలోనూ, బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడటంలోనూ విభిన్న పార్టీలకు చెందిన ఐదుగురు సీఎంలతో పాటు పలు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులు హాజరుకానుండటంతో కచ్చితంగా ప్రభావం ఉంటుందనే భావనతోనే బీజేపీ తన సభను వాయిదా వేసుకున్నట్టు తెలిసింది. ఖమ్మంలో ఎట్లాగూ వామపక్షాల బలంతో ఆ సభ విజయవంతమై.. సికింద్రాబాద్‌లో 19న జరిగే బహిరంగ సభకు జనం పెద్దగా రాకపోతే తెలంగాణలో బలపడటం ఏమోగానీ మెత్తానికే ఎసరొస్తుందనే భయంతోనే ప్రధాని పర్యటనను వాయిదా వేయించారనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల సందర్భంగా ఆ పార్టీని హైలెట్ కాకుండా చేయడంలో టీఆర్ఎస్ పార్టీ విజయవంతమైంది. గులాబీ పార్టీ తరపున కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న విధానాలపై హోర్డింగ్‌లు ...5లో

ఉపాధి కూలీలకు సంక్షేమ బోర్డు

కేరళలో 30లక్షల మంది కార్మికులకు లబ్ది

- చేరువకానున్న సంక్షేమ ఫలాలు
- దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా గుర్తింపు

కార్మిక,కర్షక,శ్రామిక జనాన్ని మోడీ ప్రభుత్వం గాలికొదిలేస్తోంది..కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అండగా నిలుస్తుంటే...కేరళలోని వామపక్ష ప్రభుత్వం బడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కంకణం కట్టుకున్నది. కార్మికులకు సంక్షేమ ఫలాలు అందేలా సంక్షేమబోర్డు ఏర్పాటు చేసింది. దీన్ని పకడ్బందీగా అమలు చేసేలా కార్యాచరణ రూపొందించింది. దీంతో కార్మికవర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

న్యూఢిల్లీ : కేరళలో ఉపాధి హామీ చట్టం కింద పనిచేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తూ ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసిన మొదటి రాష్ట్రంగా కేరళ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. తద్వారా ఉపాధి హామీ చట్టం వర్తిస్తున్న దాదాపు 30 లక్షల మంది కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో లబ్ది చేకూరుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ సేవలు పొందటం సులభతరమవుతుందని ...5లో



నేటినుంచి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో ఏర్పాట్లు

- ముఖ్యఅతిథిగా విద్యామంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ప్రారంభోపన్యాసం చేయనున్న కేరళ మాజీ మంత్రి శైలజా టీచర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ఐదో మహాసభలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మహాసభలను రంగారెడ్డి జిల్లా సాగర్ రోడ్ మన్నెగూడలోని బీఎంఆర్ సార్థా కన్వెన్షన్‌లో రెండురోజులపాటు నిర్వహించనున్నారు. టీఎస్‌యూటీఎఫ్ జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలు, పోస్టర్లతో ఆ ప్రాంతమంతా ముస్తాబైంది. ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, యాజమాన్యాలు, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల నుంచి 550 మంది ప్రతినిధులు, పరిశీలకులు హాజరవుతారు. ఈ సందర్భంగా శుక్రవారం తొలిరోజు ఉపాధ్యాయుల మహాప్రదర్శన, బహిరంగ సభను నిర్వహిస్తారు. దీనికి ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి హాజరవుతారు. కేరళ మాజీ మంత్రి కెకె శైలజా టీచర్ ప్రారంభోపన్యాసం చేస్తారు. అతిథులుగా ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఆహ్వానసంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కె నాగేశ్వర్‌తోపాటు రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు హాజరవుతారు. విద్యారంగం, ఉపాధ్యాయుల సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించనున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఇప్పటి వరకు నిర్వహించిన పోరాటాలను సమీక్షిస్తారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణకు రూపకల్పన చేస్తారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి తీర్మానాలను ఆమోదిస్తారు. ముఖ్యంగా భవిష్యత్ తరాలకు విద్యను దూరం చేసే నూతన విద్యావిధానం (ఎన్ఈపీ)-2020, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సామాజిక భద్రతకు విఘాతం కలిగిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానం రద్దు కోసం నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందిస్తారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నియామకాలతోపాటు 317 జీవో ...5లో



నవతెలంగాణ



అధ్యాపకుల సమస్యలు పరిష్కరిస్తాం

- టిగ్లా నాయకులకు ఇంటర్ విద్యా కమిషన్ హామీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలను పరిష్కరించేందుకు ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ హామీ ఇచ్చారని తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ (టిగ్లా) రాష్ట్ర అధ్యక్షులు మైలారం జంగయ్య, ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణగౌడ్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో మిట్టల్‌తో వారు సమావేశమయ్యారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ కళాశాలలో పనిచేసే అన్ని కేటగిరీల ఉద్యోగుల సీనియార్టీ జాబితాలను త్వరగా పూర్తి చేసి వెబ్‌సైట్‌లో పెట్టేందుకు అంగీకరించారని తెలిపారు. రాబోయే ఇంటర్ పరీక్షల్లో అన్ని రకాల విధులనూ బోర్డు నిబంధనల ప్రకారం సీనియార్టీ ఆధారంగా కేటాయిస్తామన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో కనీస అవసరాలు తీర్చడానికి నిధులు కేటాయిస్తామంటూ హామీ ఇచ్చారని వివరించారు. బోధనేతర సిబ్బందికి పది శాతం కోటా కింద జూనియర్ లెక్చరర్లుగా అతి త్వరలో పదోన్నతులు కల్పించేందుకు అంగీకరించారని తెలిపారు. ఇంటర్ బోర్డు, కమిషనర్ కార్యాలయంలో సిబ్బందికి త్వరలోనే పనివిభజన చేస్తామన్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు బేసిక్ లెర్నింగ్ మెటీరియల్ సాఫ్ట్ కాపీ ఇస్తామన్నారని వివరించారు. కాంట్రాక్టు అధ్యాపకులకు స్పౌజ్ బదిలీలు, మెడికల్ బదిలీలు, పరస్పర జోనల్ బదిలీలకు కమిషనర్ అంగీకరించారని తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకుల సమాచారాన్ని ప్రభుత్వానికి పంపేందుకు కృషి చేస్తామన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు చంద్రయ్య, మాన్య నాయక్, అవిలయ్య, సంయుక్త కార్యదర్శి మంజునాయక్, నాయకులు సైదులు, డాక్టర్ పరశురాములు, మృత్యుంజయ, ఆనంద్, స్వప్న, ముడి శేఖర్, సైదులు, గణేష్, వెంకన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బండి సంజయ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ గురువారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తపస్ అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్, ఏబీఆర్ఎస్ఎం ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు మల్లికార్జున్, నాయకులు లక్ష్మీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, కాశీరావు, సుమ రంజిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విడివిడిగా నేతలతో...కలివిడిగా కమిటీలతో...

- ఎడమొహం...పెడమొహంగానే సీనియర్లు
- నియోజకవర్గాల వారీగా 26న 'హాత్ సే హాత్' యాత్రకు శ్రీకారం
- శాంతించని కోమటిరెడ్డి...ఏఐసీసీపై అసంతృప్తి
- ఎమ్మెల్యే జగ్గారెడ్డి దూరం
- రెండు రోజులపాటు సమావేశాలతో ఠాక్రే బిజీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల కొత్త ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే రెండు రోజులపాటు గాంధీభవన్‌లో బిజీబిజీగా గడిపారు. పార్టీ సీనియర్ నేతలతోనూ ఆయన విడివిడిగా సమావేశమయ్యారు. పీఏసీ, కార్యవర్గ కమిటీ, అనుబంధ సంఘాలతో ఉమ్మడిగా భేటీ అయ్యారు. ఎన్నికలతోపాటు భారత్ జోడ్ యాత్ర స్ఫూర్తిగా హాత్ సే హాత్ అభియాన్ యాత్రకు సంసిద్ధం చేశారు. నియోజకవర్గాల వారీగా జనవరి 26 నుంచి యాత్రలు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి ఇంచార్జిగా వచ్చిన ఆయనకు...పార్టీ నేతల్లో ఉన్న అంతర్గత విభేదాలు సవాల్‌గా మారాయి. వారిని శాంతింపజేయడం ఆయనకు కత్తిమీద సాములా మారింది. రెండు రోజులపాటు జరగనున్న సమాశాలకు హాజరు కావాలంటూ గాంధీభవన్ నుంచి సమాచారం వెళ్లినప్పటికీ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిగానీ, ఎమ్మెల్యే జగ్గారెడ్డిగానీ హాజరు కాలేదు. వారు పార్టీ ఆదేశాలను సైతం లెక్క చేయలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హస్తం గుర్తుపై గెలిచిన విశ్వాసం కూడా వారికి లేదనే గుసగుసలు వినిపించాయి. కొత్త కార్యవర్గంపైన, రేవంత్‌రెడ్డిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సీనియర్లు మాత్రం ఎట్టకేలకు హాజరయ్యారు. పార్టీ సమావేశాల్లో వారంతా ముభావంగానే ఉన్నారని నేతలు చెబుతున్నారు. పార్టీ అధ్యక్షునితో ఎడమొహం, పెడమొహంగానే ఉన్నారని సమావేశాల్లో పాల్గొన్న నేతలు తెలిపారు. ఇప్పటికే అనేక అటుపోట్లు ఎదుర్కొంటున్న కాంగ్రెస్‌కు ఇలాంటి పరిస్థితులు ఇబ్బందికరంగా మారుతున్నాయనే ఆవేదన వ్యక్తమవుతున్నది. దీనికారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్‌రెడ్డి పాదయాత్రపై పార్టీ నేతల్లో ఏకాభిప్రాయం రాలేదనే చర్చ కొనసాగుతున్నది. నియోజకవర్గాల వారీగా రెండు నెలలపాటు హాత్ సే హాత్ అభియాన్ యాత్ర చేపట్టాలని ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే చెప్పారు తప్ప రేవంత్ పాదయాత్రపై స్పష్టత ఇవ్వలేదు. దీనికి వెనుక పార్టీ సీనియర్ల ఒత్తిడి ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేవంత్ తన పాదయాత్రను భద్రాచలం నుంచి ప్రారంభిస్తారనే ప్రచారం చక్కర్లు కొడుతున్నది. కానీ మాణిక్‌రావు ఠాక్రే దాన్ని ప్రస్తావించలేదనే వాదన వినిబడుతున్నది. 'ఊరంత ఒక్కదారైతే ఉలిపికట్టది మరోదారి' అన్నట్టు కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూటే సపరేట్‌గా ఉన్నది. ఉత్తమ్‌కుమారెడ్డి అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ కాంగ్రెస్‌కు పంటికింద రాయిలా వ్యవహరించిన ఆయన...రేవంత్‌రెడ్డి విషయంలోనూ అదే వైఖరితో మాట్లాడుతున్నారు. మునుగోడు ఎన్నికలో బీజేపీకి మద్దతు తెలిపిన ఆయన...తనను తాను సమర్థించుకునేలా మాట్లాడుతూ ఏఐసీసీపై దాడి చేస్తున్నారు. తాజాగా 'నాలుగుసార్లు ఓడిపోయిన వారితో నేను కూర్చోవాలా' అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆయన కమలదళంలో చేరుతారనే చర్చ మొదలైంది. అయితే ఆయనంతట ఆయనే పార్టీ వీడాలనే వైఖరితో రాష్ట్ర నాయకత్వం ఉండగా, పార్టీ నుంచి సస్పెండ్ చేస్తానే పోవాలనే ఉద్దేశంతో వెంకటరెడ్డి ఉన్నట్టు తెలిసింది.

నేటినుంచి బడులకు సంక్రాంతి సెలవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలకు శుక్రవారం నుంచి సంక్రాంతి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి అకడమిక్ క్యాలెండర్‌లోనే సర్కారు వెల్లడించింది. ఈనెల 17 వరకు ఈ సెలవులుంటాయి. 18న తరగతులు ప్రారంభమవుతాయి. శనివారం నుంచి జూనియర్ కాలేజీలకు ఇంటర్ బోర్డు సెలవులను ప్రకటించింది. అవి 16 వరకు కొనసాగుతాయి. 17న జూనియర్ కాలేజీల్లో తరగతులు ప్రారంభమవుతాయి. అయితే జూనియర్ కాలేజీలకు ఈనెల 14న రెండో శనివారం, 15న ఆదివారంపోగా 16న సోమవారం మాత్రమే ప్రభుత్వం సెలవు ప్రకటించిందంటూ విద్యార్థులు, అధ్యాపకులు వాపోతుండడం గమనార్హం.

అలిశెట్టి కుటుంబానికి ప్రభుత్వ అండ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రముఖ కవి అలిశెట్టి ప్రభాకర్ కుటుంబానికి తెలంగాణ సర్కార్ అండగా నిలిచింది. మంత్రి కేటీఆర్ చొరవతో ప్రభాకర్ కుటుంబ సభ్యులకు భరోసా అందింది. పేదోడి బాధను, సమాజంలోని అసమానత లను అక్షరీకరించిన అలిశెట్టి జయంతి, వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ పరిస్థితి గురించి పలువురు కేటీఆర్ దృష్టికి తీసుకుచ్చారు. దీంతో అలిశెట్టి కుటుంబ సభ్యులతో వెంటనే మాట్లాడాలంటూ మంత్రి తన కార్యాలయ అధికారులను ఆదేశిం చారు. ఆయన ఆదేశాలతో అలిశెట్టి భార్య భాగ్యతో మాట్లాడిన అధికారులు, వాళ్ల అభిప్రాయాన్ని తెలుసుకుని మంత్రి కి తెలియజేశారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి, సొంతింటిని నిర్మించి ఇచ్చే విషయంలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

శరద్ యాదవ్ కన్నుమూత

- సీఎం కేసీఆర్ సంతాపం



న్యూఢిల్లీ : కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ (75) గురువారం రాత్రి కన్నుమూశారు. జనతాదళ్ యునైటెడ్ వ్యవస్థాపక అధ్యక్షుడైన ఆయన లోక్‌సభకు ఏడు సార్లు ప్రాతినిధ్యం వహించారు. తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయనను కుటుంబసభ్యులు గుర్‌గ్రామ్‌లోని ఫోర్టిస్ దవాఖానలో చేర్చారు. కానీ పరిస్థితి విషమించడంతో యాదవ్ తుది శ్వాస విడిచారని వైద్యులు తెలిపారు. ఆయన మరణాన్ని కూతురు సుభాషిణి శరద్ యాదవ్ ధ్రువీకరిస్తూ ట్వీట్ చేశారు.

సోషలిస్టు నేతగా...

మధ్యప్రదేశ్‌లో 1947 జూలై ఒకటో తేదీన శరద్ యాదవ్ జన్మించారు. దేశంలోని ప్రముఖ సోషలిస్టు నేతల్లో ఆయన ఒకరు. బీహార్‌లో ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, బీహార్ సీఎం నితీశ్ కుమార్ తదితరులతో కలిసి పనిచేశారు. 1989కి ముందు విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ స్థాపించిన జనతాదళ్ పార్టీలో యాదవ్ కీలకపాత్ర పోషించారు. బీహార్ సీఎంగా లాలూ ప్రసాద్ యాదవ్.. పశుగ్రాసం కుంభకోణం కేసులో అరెస్టు కావడంతో పార్టీని చీల్చి రాష్ట్రీయ జనతాదళ్‌ను స్థాపించారు. కొన్ని రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన 2003లో జనతాదళ్ యునైటెడ్‌ను స్థాపించారు. ఆ క్రమంలో లాలూ ప్రసాద్ యాదవ్‌కు వ్యతిరేకంగా జార్జి ఫెర్నాండెజ్, నితీశ్ కుమార్ తదితరులతో కలిసి పని చేశారు. కేంద్రంలో 1999-2004 మధ్య అటల్ బిహారీ వాజ్‌పేయి సర్కార్‌లో పలు మంత్రి పదవుల్లో పని చేశారు. 2004 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత నితీశ్ కుమార్ సాయంతో రాజ్యసభకు ఎన్నికయ్యారు. తిరిగి 2009లో మధేపురా నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2015 అసెంబ్లీ ఎన్నికల తర్వాత 2017లో నితీశ్ కుమార్ సారథ్యంలోని జేడీయూ.. బీజేపీతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పుడు నితీశ్ కుమార్‌తో కలిసి ముందుకు సాగేందుకు శరద్ యాదవ్ నిరాకరించారు. దీంతో 2018లో సొంతంగా లోక్‌తాంత్రిక్ జనతాదళ్ (ఎల్జేడీ) ఏర్పాటు చేశారు. శరద్‌యాదవ్ మరణంపట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన మద్దతును సీఎం ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. యాదవ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

రూ.163.62 కోట్లు చెల్లించాల్సిందే..

కేజ్రీవాల్‌కు ఎల్జీ నోటీసు • మరో కొత్త ప్రేమ లేఖ : ఆప్

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు లెఫ్టినెంట్ గవర్నర్ వికె. సక్సేనా మరో నోటీసు పంపారు. ప్రభుత్వ ప్రకటనల ముసుగులో ఆప్ పార్టీ తరపున ప్రకటనలు ఇచ్చారనీ, దీంతో వందలకోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని ఆరోపిస్తూ చర్యలకు ఆదేశించారు. అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ డైరెక్టరేట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ విభాగం రూ.163.62 కోట్ల రికవరీ నోటీసులు జారీ చేసింది. 10 రోజుల్లోగా ఈ నగదును చెల్లించాలని నోటీసులు పంపింది. ఆ ప్రకటనల ఖర్చులు వసూలు చేయాలని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. నగదు చెల్లించకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆ రికవరీ నోటీసుల్లో పేర్కొన్నారు.డిసెంబర్ 20వ తేదీన 97 కోట్ల రూపాయల్ని ఆప్ నుంచి రికవరీ చేయాలంటూ లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశించారు. రాజకీయ ప్రకటనల కోసం 2017, మార్చి 31 దాకా రూ.99.31 కోట్లు ఖర్చు చేశారనీ, మిగిలిన రూ.64.31 కోట్లను ఖర్చు చేసినదానికి వడ్డీ కింద చెల్లించాలంటూ తాజా నోటీసుల్లో పేర్కొంది. ఈ నోటీసులపై ఉప ముఖ్యమంత్రి మనీశ్ శిసోడియా ఆగ్రహం వ్యక్తం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్, బీజేపీలు ఎన్నికైన మంత్రులను, ఆప్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నాయని విమర్శించారు. ఎల్జీ సక్సేనా నుంచి మరో కొత్త ప్రేమ లేఖ వచ్చిందని ఆప్ అధికార కార్యదర్శి చురకలంటించారు. ఆప్ జాతీయ పార్టీగా మారడంతో పాటు ఢిల్లీ మునిసిపల్ (ఎంసీడీ) ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోవడంతో బీజేపీకి భయం పట్టుకుందని విమర్శించారు. బీజేపీ ఆదేశాలకనుగుణంగా ఎల్జీ చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. బీజేపీ చర్యలతో ఢిల్లీ ప్రజలు ఆందోళనలు చెందుతున్నారని అన్నారు. ప్రజలు ఎంత ఎక్కువ ఆందోళన చెందితే.. బీజేపీ అంతగా సంతోషిస్తుందని భరద్వాజ్ ధ్వజమెత్తారు.

బీజేపీని నమ్మితే తాలిబన్ రాజ్యమే..!



(మొదటిపేజీ తరువాయి)

కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని గుర్తు చేశారు. దేశాన్ని రక్షించుకునేందుకు ఖమ్మం నుంచే శంఖారావాన్ని పూరించాలన్నారు. తెలంగాణ రాకముందు 87000 ఉన్న తలసరి ఆదాయం ఇప్పుడు 2.78 లక్షలకు చేరిందన్నారు. 5 లక్షల కోట్లు ఉన్న జీడీపీ వృద్ధి రేటు.. ఇప్పుడు 11 లక్షల కోట్లకు చేరిందన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. కులమత వర్గాలకు కతీతంగా.. సర్వజనహితంగా పాలన సాగిస్తున్నామని చెప్పారు. దేశంలోనే అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. కృష్ణ, గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునేందుకు సీతారామ, సీతమ్మ సాగర్ వంటి ప్రాజెక్టులు చేపట్టినట్టు తెలిపారు. కేంద్రం అసమర్థ విధానాలు దుర్మార్గపు పాలన వల్ల 14.50 కోట్లు ఉండాల్సిన తెలంగాణ జీడీపీ వృద్ధిరేటు మూడున్నర లక్షల కోట్లు వెనుకబడిందని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లయినా నీళ్ల కోసం యుద్ధాలు చేయడమేంటని ప్రశ్నించారు. పనికిమాలిన పాలసీల వల్లే నీటి యుద్ధాలు జరుగుతున్నాయన్నారు. కేంద్రం మంచినీళ్లు, కరెంటు, ఉద్యోగాలు ఇవ్వదు.. ఇంకా ఏమిస్తుందని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలవాల్సింది ప్రజలు కానీ, పార్టీలు కాదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వాలను ఎన్నుకోవాలని కోరారు. తెలంగాణ విజ్ఞాన వీచికలు భారతదేశం అంతటా ప్రసారం కావాలన్నారు. సీతారామ, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. సింగరేణి సీఎండితో మాట్లాడి ఇక్కడి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 481 పంచాయతీలకు గ్రామానికి రూ.10 లక్షల చొప్పున సీఎం ప్రత్యేక నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు.

మత విద్వేషాలపై చర్చ పెట్టాలి

ప్రాజెక్టులు కట్టేదెన్నడు ? సాగునీరు వచ్చేదెన్నడు?

మహబూబాబాద్ సభలో సీఎం కేసీఆర్

మత విద్వేషాలపై ఈరోజు సాయంత్రమే మీ గ్రామంలో చర్చ పెట్టాలని మహబూబాబాద్ సభలో ప్రజాప్రతినిధులకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. దేశం చెడిపోవద్దనే ఈ మాటలు చెబుతున్నానన్నారు. కేంద్రంలో అభివృద్ధి కాముక, పక్షపాత వైఖరి లేని ప్రభుత్వముంటేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వైఫల్యం వల్ల తెలంగాణ రాష్ట్రం రూ.3 లక్షల కోట్లను నష్టపోయిందని సీఎం విమర్శించారు. కృష్ణ ట్రిబ్యునల్ తీర్పుకే 20 ఏండ్లు పడితే మనం ప్రాజెక్టులకు అనుమతులు తీసుకునేదెన్నడు ? ప్రాజెక్టులు కట్టేదెన్నడు ? సాగునీరు వచ్చేదెన్నడు ? అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. కావేరీ నది జలాలపై తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మధ్య ఘర్షణ వుందన్నారు. రావి, బియాస్ నది జలాల పంపకాలపై రాజస్థాన్, హర్యాన, పంజాబ్ రాష్ట్రాల మధ్య వివాదాలున్నాయన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీకి రూ.50 కోట్లు, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ మున్సిపాల్టీలకు రూ.25 కోట్ల చొప్పున మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. మహబూబాబాద్‌కు ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీని మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. 'మీ పాలనలో మమ్మల్ని భాగస్వాములను చేసినందుకు సీఎంకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని' మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. రూ.505 కోట్లను మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీల నిర్మాణానికి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడిన మహబూబాబాద్ ప్రాంతాన్ని జిల్లాగా చేసి అభివృద్ధిలో ముందుకు నిలిపినందుకు సీఎంకు జిల్లా రుణపడి వుంటుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, పువ్వాడ అజయ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంఓ ప్రత్యేక కార్యదర్శి స్మితా సబర్వాల్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, మేయర్‌లు, జెడ్పీ చైర్మెన్లు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టీచర్‌పై దాడి అమానుషం

- దుండగులను వెంటనే అరెస్టు చేయాలి
- మల్లికార్జున్‌పై అక్రమ కేసులను ఎత్తేయాలి
- స్వేచ్ఛ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నిరసన

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా కోటగిరి జెడ్పీ హైస్కూల్ టీచర్ మల్లికార్జున్‌పై దాడి అమానుషమని, దుండగులను వెంటనే అరెస్టు చేయాలని స్వేచ్ఛ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కలెక్టర్‌తోపాటు సీపీకి, విద్యాశాఖాధికారులకు విజ్ఞప్తి చేసింది. రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు భావప్రకటన స్వేచ్ఛ పరిరక్షణకు నడుం బిగించాయి. ఈ మేరకు స్వేచ్ఛ జేఏసీగా ఏర్పడి గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నేతలు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. తర్వాత పోలీస్ కమిషనర్ నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. మల్లికార్జున్‌పై కేసులు ఎత్తివేయాల్సిందిగా, టీచర్‌పై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాల్సిందిగా కోరారు. అక్కడి నుంచి కలెక్టర్ కార్యాలయానికి చేరి వినతిపత్రం ఇచ్చి.. వెంటనే చర్య తీసుకోవాలని కోరారు. ఇకముందు ఇలాంటి చర్యలు ఎక్కడ జరిగినా జేఏసీ తక్షణ కార్యాచరణ ప్రకటిస్తుందని, ఈ విషయంలో చర్యలు తీసుకోకపోతే. రాష్ట్ర స్థాయిలో ఉన్న ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తుందని జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఏమాత్రం అశ్రద్ధ చేసినా త్వరలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని ప్రకటించారు. భావ ప్రకటన స్వేచ్ఛను అందిస్తున్న ప్రాథమిక హక్కు ఆర్టికల్ 19(1)కు ఆటంకం కలిగించే ఎటువంటి చర్యలనైనా ఖండిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి మల్లికార్జున్‌కు రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్ర స్థాయి నుంచి జేఏసీ స్టీరింగ్ కమిటీ మెంబర్లు, కన్వీనర్ రమేష్, స్టీరింగ్ కమిటీ మెంబర్స్ కోల జనార్దన్, ఝాన్సీ, గుత్తా జ్యోత్స్న, వహీద్, హనుమంతరావు, స్కైలాబ్‌బాబు, కోట రమేష్, అయిత విజయ్, ఆదంరాజ్, స్పార్టకస్, డా.తిరుపతయ్య, ఆల్గోట్ రవీందర్, గొర్రెపాటి మాధవరావు, జిల్లా నుంచి జేఏసీ నాయకులు రమేష్ బాబు, ఆకుల పాపయ్య, నర్రా రామారావు, సుధాకర్, కోయేడి నరసింహులు, గోవర్ధన్, రామ్మోహన్‌రావు, నరేందర్, గణేష్, దాసు, శివకుమార్, మహేష్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

17న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు, సామూహిక రాయబారాలు :సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిజామబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్ మల్లికార్జున్‌పై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ యాక్టు నమోదు చేయాలనీ, నిందితులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ నెల 17న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేయాలనీ, సామూహిక రాయబారాలు నడిపి అధికారులకు వినతి పత్రాలు అందజేయాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు గురువారం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటన విడుదల చేశారు. వినాయక చవితి చందాను ఇవ్వడానికి నిరాకరించాడనే కారణంతో ఉపాధ్యాయుడిని అవమానించి, దాడి చేయడాన్ని ప్రజా సంఘాలు, ప్రజాతంత్రవాదులు, సామాజిక సంస్థలు, ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. కులం పేరుతో దూషిస్తూ, బలవంతంగా గుడిలో బొట్టు పెట్టించి, అవమానించేలా గ్రామ విధుల్లో ఊరేగించి అనాగరిక చర్యలకు పాల్పడిన ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాద దుండగుల చర్యలు దుర్మార్గపూరితమైనవని పేర్కొన్నారు. సీఐటీయూ పిలుపులో టీచర్లు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని మనువాదుల దాడికి గురైన మల్లిఖార్జున్‌కు అండగా నిలవాలని కోరారు.

మోడీ పర్యటనలో భద్రతా లోపం

న్యూఢిల్లీ : దేశంలోనే ఐదంచెలతో అత్యంత పటిష్టమైన భద్రతను కలిగి ఉండే భారత ప్రధాని మోడీ పర్యటనలో భద్రతా వైఫల్యం బయటపడింది. కర్నాటకలోని ఒక రోడ్‌షోలో ఎస్‌యూవీ రన్నింగ్ బోర్డుపై నిలబడి ప్రధాని ప్రజలకు అభివాదం చేస్తుండగా ఒక బాలుడు (11) ఆయన వైపు ఒక పూల మాలతో దూసుకొచ్చాడు. సెక్యూరిటీ జోన్‌లోకి ప్రవేశించి మరీ ప్రధానికి అతి దగ్గరగా వచ్చాడు. పూల మాలతో సత్కరించే ఉద్దేశంతోనే ఆ బాలుడు ప్రధాని వైపునకు వచ్చినట్టు తెలిసింది. అయితే, అప్రమత్తమైన ప్రధాని ప్రత్యేక భద్రతా సిబ్బంది (ఎస్పీజీ) ఆ వ్యక్తిని నిరోధించింది. ఆ బాలుడిని అక్కడి నుంచి తీసుకెళ్లింది.

అనంతరం ప్రధాని ప్రజలకు అభివాదం చేస్తూ తన రోడ్‌షోను కొనసాగించారు. 29 నేషనల్ యూత్ ఫెస్టివల్‌ను గురువారం సాయంత్రం ప్రారంభించడానికి ముందు ఆయన ఈ రోడ్ షోను చేపట్టారు. ఏయిర్‌పోర్టు నుంచి కార్య క్రమం జరిగే రైల్వే స్పోర్ట్స్ గ్రౌండ్ వరకు సాగిన ఈ రోడ్ షో లోనే భద్రతా వైఫల్యం బయట పడటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

పరుగుపందెం ఆధారంగా మెయిన్స్‌కు అవకాశమివ్వండి

- సీఎం కేసీఆర్‌కు కూనంనేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టుల భర్తీలో దేహదారుఢ్య పరీక్షల్లో నూతన నిబంధనలను సవరించాలనీ, పరుగు పందెం ఆధారంగా మెయిన్స్ అవకాశం కల్పించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు గురువారం ఆయన లేఖ రాశారు. పోలీసు నియామకాల నోటిఫికేషన్‌లో పురుషులకు, మహిళలకు దేహదారుఢ్య పరీక్షల్లో కొన్ని మార్పులు చేస్తూ కొత్త నిబంధనలను తీసుకొచ్చారని తెలిపారు. దాని వల్ల పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులు నష్టపోయారని పేర్కొన్నారు. రన్నింగ్‌కు సంబంధించి పురుషులకు 1,600 మీటర్లు, మహిళలకు 800 మీటర్ల పరుగు పందెంలో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. లాంగ్‌జంప్ విభాగంలో పురుషులకు 3.80 మీటర్లు, మహిళలకు 2.50 మీటర్లుంటే వాటిని సవరించి పురుషులకు నాలుగు మీటర్లు, మహిళలకు 2.50 మీటర్లకు పెంచారని వివరించారు. అలాగే షాట్‌పుట్ విభాగంలో గతంలో పురుషులకు 5.60 మీటర్లు, మహిళలకు 3.75 మీటర్లుంటే దానిని పురుషులకు ఆరు మీటర్లకు, మహిళలకు నాలుగు మీటర్లకు పెంచారని పేర్కొన్నారు. ఇలాంటి నిబంధనలు ఆర్మీ నియామకాల్లోనూ లేవని తెలిపారు. గతంలో ఐదు ఈవెంట్లలో ఏవైనా మూడింటిలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఫైర్‌మెన్, సివిల్, జైల్ వార్డెన్, ఎక్సైజ్, కమ్యూనికేషన్, డ్రైవర్ లాంటి పరీక్ష ఆధారిత పోస్టులకు ఎంపికయ్యే వారని గుర్తు చేశారు. ఇప్పుడు తీసుకొచ్చిన నోటిఫికేషన్‌లో ఐదు ఈవెంట్లను మూడుకు కుదించి, ఎలాంటి ఆప్షన్ లేకుండా వాటన్నింటిలో అర్హత సాధించాలంటూ నిబంధనలు పెట్టారని తెలిపారు. మూడు ఈవెంట్లలో ఏ ఒక్కటి అర్హత సాధించలేకపోయినా 15 రకాల పోస్టులకు అర్హత కోల్పోయారని పేర్కొన్నారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ నియామకాల్లో దేహదారుఢ్య పరీక్షలైన లాంగ్‌జంప్, షార్ట్‌పుట్ విభాగంలో కొత్తగా తీసుకొచ్చిన నిబంధనలను సవరించాలనీ, ఇప్పటికే పరుగుపందెంలో అర్హత సాధించిన అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

ఆగ్రో యూత్ సమ్మిట్ షురూ...

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హార్ట్ ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ (హెచ్ఇటి), ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) ఆధ్వర్యంలో మూడు రోజుల ఆగ్రో యూత్ సమ్మిట్ గురువారం ప్రారంభమైంది. హైదరాబాద్ శివారుల్లోని హార్ట్ ఫుల్ నెస్ ప్రధాన కేంద్రంలో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్.సీ.అగర్వాల్, హార్ట్ ఫుల్ నెస్ వరల్డ్ వైడ్ గైడ్ కమలేష్ పటేల్ దాజీ పాల్గొన్నారు. హార్ట్ ఫుల్ క్యాంపస్ డైరెక్టర్ రమేశ్ క్రిష్ణన్, సమ్మిట్ కన్వీనర్ డాక్టర్ నివేదిత శ్రేయాన్స్, వివిధ యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు, విద్యావేత్తలు, బోధనా సిబ్బంది సమ్మిట్‌లో భాగస్వాములయ్యారు. దేశంలో రెండు లక్షల మంది విద్యార్థులు వ్యవసాయ విద్యను అభ్యసిస్తుండగా, వారికి సహాయ పడేందుకు వీలుగా హెచ్ఇటి, ఐసీఏఆర్ మధ్య గతేడాది ఆగస్టులో ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా మూడు రోజుల సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారు.

ఫారం జి

ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంలో మార్పులు
కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు
(తేది.23.08.2021నాటి ఫారం-జి అనుసరించి చదవగలరు)
ఛత్తీస్‌ఘడ్ వద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీలో ఆపరేటింగ్
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఎ (1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN మరియు CIN నెం.తోసహా	కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AADCK6247P CIN: U41000TG2009PTC062890
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	8-1-293/82/ఎ/431/1, రోడ్ నెం.22, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	https://kskwater.co.in/
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	ఛత్తీస్‌ఘడ్
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	1)పంపింగ్ స్టేషన్లు-(1.ఆపరేషనల్,2 ఇంకా ప్రారంభం కానివి)2.ఛత్తీస్‌గఢ్‌లోని నదియాన వద్ద బసంత్‌పూర్ నుంచి కెఎస్‌కె మహానది వాటర్ ప్లాంట్ వరకు 60కిలోమీటర్ల పైప్‌లైన్ ఏర్పాటు.
6.	గత చివరి సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	రూ.134.34 కోట్లు
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	6
8.	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు(షెడ్యూల్స్‌తో)సహా మరిన్ని వివరాలు, రుణదాతల జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్లకు సంబంధిత తేదీ ఇక్కడ లభించును.	తదుపరి వివరాలను దిగువ ఇమెయిల్ ఐడి పై అభ్యర్థన ద్వారా రిజొల్యూషన్ ప్రొఫెషనల్ నుండి పొందవచ్చును E-mail– ip.kskwipl@ibcprofessionalsolutions.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజొల్యూషన్ దరఖాస్తులకు అర్హత ఇక్కడ లభించును	తేది.23, ఆగస్టు, 2021నాటి వివరణాత్మక ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంతో అనుసరించి అర్హతగల రిజొల్యూషన్ దరఖాస్తుదారులు గుర్తించబడినారు. ఇక్కడ లభించును: http://kskwater.co.in/
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	చివరి తేది.7, సెప్టెంబర్, 2021 తదుపరి పొడిగింపులు ఇవ్వబడలేదు
11.	నిర్థిత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజనల్ జాబితా జారీ తేది	13 సెప్టెంబర్, 2021న జారీచేయబడినది
12.	ప్రొవిజనల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	18 సెప్టెంబర్, 2021
13.	EOI సమర్పించుటకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	ip.kskwipl@ibcprofessionalsolutions.com
14.	రిజొల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	14,ఫిబ్రవరి, 2023 (ఇదివరల 14,ఫిబ్రవరి,2023 తేది నుండి పొడిగించినట్లుగా) (అనుమతించదగిన పొడగింపుకు లోబడిఉంటుంది)
15.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు రిజొల్యూషన్ ప్లాన్స్ సమర్పించు విధానం	ఫారం-జి తేది.23.08.2021ను అనుసరించి నిర్థిత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితాలో పేరు గుర్తించబడిన అర్హ్ రిజొల్యూషన్ దరఖాస్తుదారులకు మాత్రమే రిజొల్యూషన్ ప్లాన్ (ఆర్ఎఫ్ ఆర్పీ) కొరకు అభ్యర్థనలో ఇచ్చిన విధానంలో రిజొల్యూషన్ ప్లాన్‌ను సమర్పించాలి.

కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున సం/–
వి.వెంకటాచలం
రిజొల్యూషన్ ప్రొఫెషనల్
Reg No.: IBBI/IPA-002/IP-N00267/2017-18/10780
రిజిస్టర్డు చిరునామా: నెం.12-13-205, స్ట్రీట్ నెం.2, తార్నాక, సికింద్రాబాద్-500017.
తేది: 13-01-2023
ప్రదేశం: హైదరాబాద్

ఫారం జి

ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంలో మార్పులు
రాయ్‌గఢ్ చంపా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు
(తేది.24.08.2021నాటి ఫారం-జి అనుసరించి చదవగలరు)
ఛత్తీస్‌ఘడ్ వద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీలో ఆపరేటింగ్
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఎ (1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN మరియు CIN నెం.తోసహా	రాయ్‌గఢ్ చంపా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AADCK6757C CIN: U60300TG2009PTC063665
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	8-1-293/82/ఎ/431/1, రోడ్ నెం.22, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	https://rcrinfra.co.in/
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	ఛత్తీస్‌ఘడ్
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	అకల్తారరైల్వేస్టేషన్ నుంచి కెఎస్‌కె మహానది పవర్ ప్లాంట్ వరకు రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్
6.	గత చివరి సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	రూ.151.82 కోట్లు
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	3
8.	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు(షెడ్యూల్స్‌తో)సహా మరిన్ని వివరాలు, రుణదాతల జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్లకు సంబంధిత తేదీ ఇక్కడ లభించును.	తదుపరి వివరాలను దిగువ ఇమెయిల్ ఐడి పై అభ్యర్థన ద్వారా రిజొల్యూషన్ ప్రొఫెషనల్ నుండి పొందవచ్చును E-mail– ip.rcripl@ibcprofessionalsolutions.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజొల్యూషన్ దరఖాస్తులకు అర్హత ఇక్కడ లభించును	తేది.24 ఆగస్టు, 2021నాటి వివరణాత్మక ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంతో అనుసరించి అర్హతగల రిజొల్యూషన్ దరఖాస్తుదారులు గుర్తించబడినారు. ఇక్కడ లభించును: http://kskwater.co.in/
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	చివరి తేది.8 సెప్టెంబర్, 2021 తదుపరి పొడిగింపులు ఇవ్వబడలేదు
11.	నిర్థిత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజనల్ జాబితా జారీ తేది	13 సెప్టెంబర్, 2021న జారీచేయబడినది
12.	ప్రొవిజనల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	18 సెప్టెంబర్, 2021
13.	EOI సమర్పించుటకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	ip.rcripl@ibcprofessionalsolutions.com
14.	రిజొల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	11,ఫిబ్రవరి,2023 (ఇదివరల 12,జనవరి,2023 తేది నుండి పొడిగించినట్లుగా) (అనుమతించదగిన పొడగింపుకు లోబడిఉంటుంది)
15.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు రిజొల్యూషన్ ప్లాన్స్ సమర్పించు విధానం	ఫారం-జి తేది.24.08.2021ను అనుసరించి నిర్థిత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితాలో పేరు గుర్తించబడిన అర్హ్ రిజొల్యూషన్ దరఖాస్తుదారులకు మాత్రమే రిజొల్యూషన్ ప్లాన్ (ఆర్ఎఫ్ ఆర్పీ) కొరకు అభ్యర్థనలో ఇచ్చిన విధానంలో రిజొల్యూషన్ ప్లాన్‌ను సమర్పించాలి.

రాయ్‌గఢ్ చంపా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున సం/–
వి.వెంకటాచలం
రిజొల్యూషన్ ప్రొఫెషనల్
Reg No.: IBBI/IPA-002/IP-N00267/2017-18/10780
రిజిస్టర్డు చిరునామా: నెం.12-13-205, స్ట్రీట్ నెం.2, తార్నాక, సికింద్రాబాద్-500017.
తేది: 13-01-2023
ప్రదేశం: హైదరాబాద్

వికలాంగుల ఆసరా పెన్షన్ల తగ్గింపునకు కుట్ర

- జీవో 17ను రద్దు చేయాలి
- ఈ నెల 30న కలెక్టరేట్ల ముందు ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో ధర్నాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆదాయ పరిమితి విధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా పెన్షన్లను కుదించేందుకు తీసుకొచ్చిన జీవో 17ను వెంటనే రద్దు చేయాలని వికలాంగుల జాతీయ హక్కుల వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వెంకట్, ఎం అడివయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటి సమావేశాన్ని నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ పరికరాలు, రుణాలు అందించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న వివాహ ప్రోత్సాహకాలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యతనివ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. 2014లో జీవో 17 విడుదల చేసిందనీ, దాన్ని 2022 అక్టోబర్ నుండి ప్రభుత్వం అమలు చేయడం ద్వారా అర్హులైన అనేకమంది లబ్ధిదారుల పింఛన్లు రద్దు అయ్యాయని తెలిపారు. పెన్షన్ల మీద ఆధారపడిన వికలాంగులు వృద్ధులు, ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రద్దు చేసిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వికలాంగుల వివాహ ప్రోత్సాహకానికి సంబంధించిన వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లకు నిధులు విడుదల చేసినట్టుగానే వికలాంగుల వివాహ ప్రోత్సాహకానికి కూడా నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. 2020-21, 2021-2022, ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నప్పటికీ స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి రుణాలు మంజూరు చేయడం లేదని తెలిపారు. బ్యాంకు లింకేజి లేనటువంటి రూ.50వేల రుణాలను మాత్రమే పంపిణీ చేసీ, బ్యాంకు లింక్ చేసినటువంటి రుణాలను మంజూరు చేయడం లేదని తెలిపారు. వేలాది మంది దరఖాస్తు దారులు బ్యాంకుల చుట్టూ తిరుగు తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వలన నిరుద్యోగ వికలాంగులు తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొం టున్నారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చదువుతో నిమిత్తం లేకుండా వైకల్య తీవ్రతను బట్టి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి మోటర్ వెహికల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక టీచర్లను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం గుర్తించిన 21 రకాల వైకల్యాలకు ధ్రువీకరణ పత్రాలను తక్షణమే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో స్పీచ్, హియరింగ్ క్లినిక్‌లు పుట్ట గొడుగుల్ల పుట్టుకొస్తున్నాయని తెలిపారు. వాటిపైన ప్రభుత్వ నియంత్రణ లేక పోవడం వలన ప్రతి నెల ఒక్కొక్క పేషెంట్ నుండి రూ.30 వేల నుండి రూ.50 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నాయని పేర్కొన్నారు.

రెండో దశ కంటి వెలుగు

- ఖమ్మం నుంచి శ్రీకారం
- 18న ప్రారంభించనున్న సీఎం కేసీఆర్
- జిల్లా కలెక్టర్లు, డీఎంహెచ్వోలతో మంత్రి హరీశ్ రావు సమీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని ఈ నెల 18న మధ్యాహ్నం ఒంటి గంటకు ఖమ్మంలో సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు గురువారం ఖమ్మం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, డీఎంహెచ్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముమ్మరం చేయాలని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రానికి కండ్ల పరీక్ష పరికరాలు, కండ్లద్దాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా స్థాయిలో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసుకోవాలనీ, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకెళ్లాలనీ, పరీక్ష బృందాలకు అవసరమైన సౌకర్యాలు స్థానికంగా కల్పించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే కుటుంబ సంక్షేమ విభాగం కమిషనర్ శ్వేతా మహంతికి రిపోర్టు చేయాలని స్పష్టం చేశారు. బృందాలు ఉదయం 9 గంటలకు, సాయంత్రం 4 గంటలకు ఒకసారి వాట్సప్‌లో అప్డేట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించేలా గ్రామాలు, పట్టణాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు అర్థమయ్యేలా వివరాలతో కూడిన ఫ్లెక్సీలు, బోర్డులు ఎక్కడిక్కడ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్ ద్వారా స్క్రీనింగ్ నిర్వహణ ఉంటుంది కాబట్టి సాంకేతిక సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆధార్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. వంద రోజుల్లో పూర్తి చేసేందుకు 1,500లకు బృందాలు పని చేస్తాయని తెలిపారు. విడతల వారీగా, 16,533 లొకేషన్స్ (రూరల్ -12,763, అర్బన్ -3,788)లో క్యాంపులు నిర్వహణ చేస్తున్నట్టు చెప్పారు. ప్రాథమికంగా 30 లక్షల రీడింగ్ గ్లాసెస్, 25 లక్షల ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అవసరమైన వారికి ఉచితంగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

మండల స్థాయిలో ఎంపీడీవో, ఎమ్మార్వో, మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో పర్యవేక్షించాల్సి ఉంటుందనీ, జిల్లా స్థాయిలో డీఎంహెచ్‌వో, డిప్యూటీ డీఎంహెచ్‌వో, ప్రోగ్రాం ఆఫీసర్స్ క్యాంపులను మానిటరింగ్ చేయాలని స్పష్టం చేశారు. క్యాంపుల సందర్శన చేసేలా వీరికి టూర్ షెడ్యూల్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి రోజు క్యాంపుల సందర్శన ఉండేలా చూడాలని సూచించారు. జిల్లా స్థాయిలో అడిషన్ కలెక్టర్ (లోకల్ బాడీస్) పూర్తి పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలకు చేరే కంటి శిబిర బృందాలతో కలెక్టర్లు ఇంటరాక్ట్ కావాలని, వారికి మార్గనిర్దేశనం చేయాలని మంత్రి సూచించారు. అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యాన్ని సాకారం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, డీఎంఇ రమేష్ రెడ్డి, డీపీహెచ్ శ్రీనివాస రావు, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా వైద్యాధికారులు పాల్గొన్నారు.

కనీస వేతనాల జీవోలను విడుదల చేయాలి

- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఒప్పందాన్ని అమలు చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులకు వర్తించే కనీసవేతనాల జీవోలను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఒప్పందాన్ని అమలు చేయాలని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ అనుబంధం) సమావేశాన్ని యర్రగాని కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్కరాములు మాట్లాడుతూ..కనీస వేతనాలను రివైజ్ చేయకపోవడం వల్ల అరకొర వేతనాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రంగాల కార్మికులు దశల వారీగా పోరాటాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. గత సెప్టెంబర్‌లో జేఏసీ ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు 18 రోజులపాటు చేసిన సమ్మె ఫలితంగా లేబర్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం కుదిరిందన్నారు. అయితే, ఆ ఒప్పందం అమలుకు తక్షణమే యాజమాన్యం సర్క్యులర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 అమలు కోసం సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఢిల్లీలో జరుగుతున్న కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. సింగరేణిలో సమస్యల పరిష్కారానికి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రసంగించారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు, కోశాధికారి వి.కుమారస్వామి, రాష్ట్ర నాయకులు కె. రాజయ్య, శ్రీను, ఓదెలు, వి. కుమారి, ఐలయ్య, ఎం, చంద్రశేఖర్, శ్రీనివాస్, వేణు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'రెడ్‌మీ నోట్ 12' లాంచ్

- ఆవిష్కరించిన టాలీవుడ్ నటి నిహారిక



హైదరాబాద్ : సెల్‌బే సంస్థ తన గచ్చిబౌలి షోరూంలో రెడ్‌మీ నోట్ 12 (5జీ) సిరీస్ మొబైల్ ఫోన్‌ను ఆవిష్కరించింది. టాలీవుడ్ హీరోయిన్ కొణిదెల నిహారిక చేతుల మీదుగా దీనిని ఘనంగా లాంచ్ చేసింది. ఈ సందర్భంగా సెల్ బే సంస్థ వినియోగదారులకు అందిస్తున్న సేవలను నిహారిక అభినందించారు. లాంచ్ సందర్భంగా మొబైల్ ఫోన్ ప్రత్యేకతల గురించి సెల్ బే సంస్థ ఎండీ సోమ నాగరాజు వివరించారు. అలాగే, రెండు తెలుగు రాష్ట్రాల వినియోగదారులకు, సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సెల్ బే డైరెక్టర్ సుహాస్, జియోమీ ఏపీ, తెలంగాణ సీనియర్ మేనేజర్ అన్వర్, మార్కెటింగ మేనేజర్ శివ కృష్ణ, ఇస్తెకార్, సెల్ బే వైస్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్, సెల్ బే సిబ్బంది పాల్గొని సందడి చేశారు.

నీట్ ఎండీఎస్ 2023 పరీక్షకు అవకాశం కల్పించాలి

- ఆల్ ఇండియా డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలో 2017-2018 బ్యాచ్ బీడీఎస్ విద్యార్థులకు నీట్ ఎండీఎస్-2023 పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించాలని ఆల్ ఇండియా డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ మంజూర్ అహ్మద్ వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావుకు లేఖ రాశారు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా విద్యా సంవత్సరం ఆలస్యం కావడంతో ఈ బ్యాంచ్ చివరి సంవత్సరం పరీక్షలను 2022 జనవరి 19 నుంచి ఫిబ్రవరి 19 వరకు నిర్వహించారని గుర్తుచేశారు. వారి ఫలితాలను అదే ఏడాది ఏప్రిల్ 11న ప్రకటించడంతో ఇంటర్న్‌షిప్ ఏప్రిల్ 12న మొదలై ఈ ఏడాది ఏప్రిల్ 11న ముగియనున్నదని తెలిపారు. అయితే నీట్ ఎండీఎస్ 2023 పరీక్ష రాసేందుకు వీలుగా ఇంటర్న్ షిప్ మార్చి 31తో ముగించి ఉండాలని నిబంధన పెట్టారని తెలిపారు. దీంతో రాష్ట్రం లో ఈ బ్యాచ్‌కు సంబంధించిన దాదాపు వెయ్యి మందికి పైగా బీడీఎస్ విద్యార్థులు ఎండీఎస్ రాసే అర్హత కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీరికి న్యాయం చేసేందుకు వీలుగా అవసరమైన చర్యలను తీసుకోవాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 4818 OF 2021

BETWEEN :
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad.
Rep., by its Manager & P.O.A Holder, Mr. Ravi Ranjan Ojha, S/o. Suresh Kumar Ojha, Aged 47 years, Occ: Manager R/o. Hyderabad. ...PLAINTIFF
AND
MD TAQI UDDIN AHMED
TO,
MD TAQI UDDIN AHMED
S/O. MOHD FASIM UDDIN
AGED ABOUT : 33 YEARS,
OCC. PRIVATE EMPLOYEE
R/O. H. NO. 19-5-16 2A 50S
BAHADURPUR, KISHAN BAGH
HYDERABAD- 500064

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted to **10-02-2023** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at **10:30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

BY ORDER OF THE HONOURABLE COURT
Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 82.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 659 OF 2021

BETWEEN :
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad. Rep., by its Debt Service Manager & P.O.A. Holder, Mr. Satish Kumar M, S/o. M. Thirupati Rao Aged 47 years, Occ. Debt Service Manager R/o. Hyderabad. ...PLAINTIFF
AND
Lakkamaneni Suresh
To,
Lakkamaneni Suresh
S/D/W/O Hari Babu Lakkamneni
Aged about : 36 years,
Occ : Private Employee
R/o : H. No. 5-1134, Adarshnagar Colony, Saideva Residency, Serilingampally, Hyderabad- 500019

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted to **09-02-2023** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at **10:30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

BY ORDER OF THE HONOURABLE COURT
Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 82.

రిజిస్ట్రార్, లిమిటెడ్ లయబిలిటి పార్ట్‌నర్‌షిప్, తెలంగాణ, హైదరాబాద్ వారి సమక్షంలో
లిమిటెడ్ లయబిలిటి పార్ట్‌నర్‌షిప్ చట్టం 2008 యొక్క సెక్షన్ 13 మరియు లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ రూల్స్, 2009 యొక్క రూల్ 17 విషయంలో
మరియు
ఎల్ఎల్‌పిఐఎన్ : ఎఎపి-7032 ప్రకారం రివర్‌వేల్ట్ హైడ్రో ఎల్ఎల్‌పి ("ది ఎల్ఎల్‌పి") దాని నమోదిత కార్యాలయం: ఇం.నెం. 2-56-33/12ఎ, సర్వే నెం. 12, మంతెనా హౌస్, ఆర్.ఆర్. రెసిడెన్సీ లేన్, హైదరాబాద్-500081, తెలంగాణ, ఇండియా వద్ద కలిగి ఉన్న విషయంలో

....దరఖాస్తుదారు

సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఎల్ఎల్‌పి యొక్క నమోదిత కార్యాలయం "తెలంగాణ రాష్ట్రం" నుండి కర్ణాటక రాష్ట్రం"నకు మార్పు యొక్క నిర్ధారణను కోరుతూ శుక్రవారం, 06వ రోజు జనవరి, 2003న జరిగిన భాగస్వామ్యుల సమావేశం వద్ద ఆమోదించబడిన తీర్మానం యొక్క షరతులలో లిమిటెడ్ లయబిలిటి పార్ట్‌నర్‌షిప్ చట్టం 2008 యొక్క సెక్షన్ 13(3) మరియు లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ రూల్స్, 2009 యొక్క రూల్ 17 క్రింద రిజిస్ట్రార్ లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ తెలంగాణ, హైదరాబాద్ వారికి దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించుచున్నది.

ఎల్ఎల్‌పి యొక్క నమోదిత కార్యాలయం మార్పుటకు ప్రతిపాదిత మార్పు ద్వారా ప్రభావితం అయ్యే ఆసక్తి అయిన ఏ వ్యక్తి అయినా ఇన్‌వెస్టర్ కంప్లైంట్ ఫారం సమర్పించుట ద్వారా **ఎంసిఎ-21 పోర్టల్** (www.mca.gov.in) వద్ద అందజేయవలెను లేదా అతని / ఆమె ఆసక్తి యొక్క ప్రభావమును తెలుపుతూ అఫిడవిట్ ద్వారా మద్దతుగా అతని / ఆమె అభ్యంతరాలను రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపించవలెను లేదా అందజేయవలెను మరియు వ్యతిరేకించుటకు గల ఆధారాలను రిజిస్ట్రార్, లిమిటెడ్ లయబిలిటి పార్ట్‌నర్‌షిప్, చిరునామా 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్ఐ పోస్టు, నాగోలు, బండ్లగూడ, హైదరాబాద్-500 068 వారికి మరియు ఈ దిగువ సూచించిన చిరునామా వద్ద నమోదిత కార్యాలయం వద్ద దరఖాస్తుదారు ఎల్ఎల్‌పినకు ఈ నోటీస్ ప్రచురించిన తేదీ నుండి **ఇరవై ఒక రోజుల లోపల** అందజేయవలెను.

రివర్‌వేల్ట్ హైడ్రో ఎల్ఎల్‌పి
చిరునామా: ఇం.నెం. 2-56-33/12ఎ, సర్వే నెం.12, మంతనా హౌస్, ఆర్ఆర్ రెసిడెన్సీ లేన్, హైదరాబాద్-500081, తెలంగాణ, ఇండియా.

రివర్‌వేల్ట్ హైడ్రో ఎల్ఎల్‌పి తరఫున మరియు కొరకు
సునితా మంతెనా
నియమించబడిన భాగస్వామి
DIN: 07379457

తేది : 12-01-2023
ప్రదేశం: హైదరాబాద్

ఫారం A
బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)
మేస్ట్రియా పెయింట్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ యొక్క
రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు
సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు	మేస్ట్రియా పెయింట్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	06/03/2018
3.	ఇన్‌కార్పొరేటెడ్ చేసిన/ రిజిస్టర్డు చేసిన కార్పొరేట్ డెటార్ క్రింది అథారిటీ	ఆర్ఓసి-హైదరాబాద్
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./ లిమిటెడ్ లియబిలిటీ గురింపు నెంబరు	U36990TG2018PTC122698
5.	కార్పొరేట్ డెటార్ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మరియు ప్రిన్సిపల్ ఆఫీసు (ఏదేనిఉన్నచో) చిరునామా	ఇంటి నెం.6-3-349/15/17, ఫ్లాట్ నెం.103,ద్వారకాపూరి కాలనీ,పంజాగుట్ట, హైదరాబాద్, టిజి-500 082, ఇండియా.
6.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది	06-01-2023 (ఉత్తర్వు వెలువడిన తేది:06-01-2023 మరియు ఆన్‌లైన్ కాపీ పొందిన తేది:10-01-2023)
7.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రక్రియ ముగింపు అంచనా తేది	05-07-2023 (From 06-01-2023)
8.	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	మలిరెడ్డి రమణారెడ్డి IBBI/IPA-003/IP-N-00308/2020-2021/13452
9.	బోర్డుతో నమోదుచేసుకొన్నట్లు ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.202,ఇంటి నెం.8-3-191/155 (16/ఎ) సాయి సౌరభ్ రెసిడెన్సీ, వెంగళ్‌రావు నగర్, హైదరాబాద్-500 038, తెలంగాణ. ramanareddycsrp@gmail.com
10.	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	మలిరెడ్డి రమణారెడ్డి, ఫ్లాట్ నెం.403,నిర్మల్ టవర్, ద్వారకాపూరి కాలని, సాయి బాబా టెంపుల్ పక్కన, పంజాగుట్ట, హైదరాబాద్-500 082. ramanareddymaestria@yahoo.com
11.	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేది	23-01-2023
12.	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించిన సెక్షన్ 21లోని సబ్-సెక్షన్ (6ఎ) యొక్క నిబంధన (బి)లో క్రెడిటార్ల తరగతులు, ఏవైనా ఉన్నచో	క్లాస్/సుల యొక్క పేరు -వర్తించదు-
13.	తరగతిలోని క్రెడిటర్స్ యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ యొక్క పేర్లు (ప్రతి తరగతికి మూడు పేర్లు)	1. 2.వర్తించదు 3.
14.	(ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరములు ఇక్కడ లభించును.	ఐబిబిఐ వెబ్‌సైట్ లేదా ఇమెయిల్ : ramanareddymaestria@yahoo.com

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా **06-01-2023** తేదిన మెసర్స్ మేస్ట్రియా పెయింట్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రక్రియ ప్రారంభమైనదిగా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ ఆదేశించింది.

మెసర్స్ మేస్ట్రియా పెయింట్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయింలను **23-01-2023** తేదీన లేదా ముందుగా ఎంట్రీ నెం.10లో పేర్కొన్న చిరునామాలో ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.

ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతోవారి క్లెయింలను నేరుగా, పోస్టుద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా దాఖలుచేయాలి.

తప్పుడు లేదా తప్పుదోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి.

సం/- మలిరెడ్డి రమణారెడ్డి
ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్
Regn. No. IBBI/IPA-003/IP-N-00308/2020-2021/13452
తేది:12-01-2023
ప్రదేశం: హైదరాబాద్

GOLDSTONE TECHNOLOGIES LIMITED
Regd. Office: My Home Hub, Block-I, 9th Floor,Hitec City, Madhapur, Hyderabad - 500081, Telangana.
CIN: L72200TG1994PLC017211,
Tel:+91 40 66284999, Website: www.goldstonetech.com; E-mail:cs@goldstonetech.com

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, సెక్షన్ 110 మరియు ఇతర వర్తింపదగిన సెక్షన్స్ ("ద యాక్ట్") దీనితో పాటు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 మరియు దీనితో పాటు చదవదగిన కంపెనీలు (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 ("ద రూల్స్") మరియు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్స్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్"), సెక్రటేరియల్ స్టాండర్స్ ఆన్ జనరల్ మీటింగ్స్ (ఎస్ఎస్-2), దీనితో పాటు చదవదగిన జనరల్ సర్క్యులర్ నెం.14/2020 మరియు తేది.08 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020, తేది.13 ఏప్రిల్, 2020 మరియు జనరల్ సర్క్యులర్ నెం.22/2020, తేది:జూన్15, 2020, జనరల్ సర్క్యులర్ నెం.33/2020, తేది:28, సెప్టెంబర్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.39/2020, తేది:31, డిసెంబర్, 2020,జనరల్ సర్క్యులర్ నెం.10/2021, తేది:23, జూన్,2021 మరియు జనరల్ సర్క్యులర్ నెం.20/2021, తేది: 8, డిసెంబర్, 2021, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన సర్క్యులర్స్ ("ఎంసిఎ సర్క్యులర్స్") మరియు దీనితో పాటు చదవదగిన మరియు వర్తింపదగిన చట్టాలు మరియు రెగ్యులేషన్స్, ఎప్పటికప్పుడు సవరించిన నిబంధనలు (చట్టబద్ధమైన సవరణలు లేదా కాలానుగుణంగా రిఎనాక్ట్‌మెంట్స్) గోల్డ్‌స్టోన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ద "కంపెనీ") యొక్క సభ్యుల ద్వారా ప్రతిపాదించిన తీర్మానాలను సభ్యులంతా పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ నిర్వహించేందుకు సభ్యుల అంగీకారం కోసం నిర్వహించబడును. ("రిమోట్ ఇ-ఓటింగ్").

క్ర. సం.	పోస్టల్ బ్యాలెట్ ద్వారా నిర్వహించనున్న వాణిజ్యం
1.	శ్రీ దీపంకర్ తివారి గారిని (డిఐఎన్: 00278842) కంపెనీ యొక్క స్వతంత్ర్య డైరెక్టర్‌గా నియమించడం

పైన పేర్కొన్న ఎంసిఎ సర్క్యులర్స్‌లోని నిబంధనలకు అనుగుణంగా, పోస్టల్ బ్యాలెట్ నోటీసు ("నోటీసు") వివరణాత్మక స్టేట్‌మెంట్‌తో పాటుగా **12,జనవరి,2023** తేదీన పంపించడం జరిగింది. సభ్యుల రిజిస్టర్/కంపెనీ ద్వారా నిర్వహించబడుతున్న లబ్ధిదారులైన యజమానుల జాబితాలో పేర్కొన్న సభ్యులకు/ సంబంధిత డిపాజిటరీలకు వాణిజ్య నిర్వహణ పని గంటల ముగింపు అనగా **శుక్రవారం, 6, జనవరి,2023** ("ద కటాఫ్ తేది")మరియు ఎవరివైతే ఇ-మెయిల్ ఐడీలు కంపెనీ/ డిపాజిటరీల వద్ద అందుబాటులో ఉన్నాయో వారికి పంపడం జరిగింది. పైన పేర్కొన్న సర్క్యులర్స్ ప్రకారం, సభ్యులంతా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మాత్రమే ఓటు నమోదు చేయవచ్చును. ఇంకనూ, పైన పేర్కొన్న సర్క్యులర్స్‌కు ప్రకారం, పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క భౌతిక కాపీలు మరియు పోస్టల్ బ్యాలెట్ ఫామ్స్ మరియు ప్రీపెయిడ్ బిజినెస్ ఎన్వెలప్‌లను సభ్యులకు పంపడం జరగదు.

నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.goldstonetech.comలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్స్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్స్ www.bseindia.com, www.nseindia.comలలో మరియు సెంట్రల్ & డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) యొక్క వెబ్‌సైట్ www.evotingindia.com లో అందుబాటులో ఉంటుంది.

రిమోట్ ఇ-ఓటింగ్ నిర్వహణకు సూచనలు :

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, సెక్షన్ 110 మరియు ఇతర వర్తింపదగిన సెక్షన్స్ మరియు దీనితో పాటు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదవదగిన రెగ్యులేషన్ 44 ఆఫ్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్స్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015, ఎప్పటికప్పుడు సవరించబడిన నిబంధనల ప్రకారం కంపెనీ తమ సభ్యులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసుకునేందుకు వీలుగా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ("సిడిఎస్ఎల్") ఏర్పాటు చేయబడింది. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసేందుకు లాగిన్ క్రెడెన్షియల్స్‌తో పాటుగా నోటీసును సభ్యులకు పంపడం జరిగింది. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓట్లు నమోదు చేసే విధానాన్ని నోటీసులో పేర్కొనడం జరిగింది.

రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా సభ్యుల యొక్క రిజిస్టర్‌లో పేర్లు నమోదై ఉన్నవారు/లబ్ధిదారులైన యజమానుల జాబితాలో పేర్లున్నవారు కటాఫ్ **తేది:6,జనవరి,2023, శుక్రవారం** నాటికి పేర్లు నమోదై ఉన్నవారంతా తీర్మానంపై ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసేందుకు అర్హులు. పైన పేర్కొన్న తేదీ నాటికి ఓటింగ్ హక్కులు సభ్యుల పేరిట నమోదై ఉన్న ఈక్విటీ షేర్ల ప్రకారం లెక్కించబడతాయి. సభ్యులంతా వారికి యొక్క సమ్మతిని లేదా ప్రతిసమ్మతిని రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే తెలియజేయాలి.

రిమోట్ ఇ-ఓటింగ్ విధానం దిగువ పేర్కొన్న పీరియడ్‌లో అందుబాటులో ఉంటుంది.

ప్రారంభం	ముగింపు
శనివారం, 14, జనవరి, 2023 (ఉదయం గం.9-00)	ఆదివారం, 12, ఫిబ్రవరి,2023 (సాయంత్రం గం.5-00)

(రెండు తేదీలను కలుపుకొని)

సభ్యులంతా పైన పేర్కొన్న సమయంలో మాత్రమే ఎలక్ట్రానిక్ విధానం ద్వారా తమ ఓటును నమోదు చేయాలి. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ఆదివారం, **12,ఫిబ్రవరి, 2023** గం.5-00 (ఐఎస్‌టి) నిలిపివేయబడుతుంది మరియు నిర్దిష్ట గడువు తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్‌కు అనుమతించబడదు. ఈ పిరియడ్‌లో కంపెనీలో భౌతిక రూపంలో లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలున్న వారు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చును.ఒక్కసారి ఓ తీర్మానంపై ఓటు నమోదు చేసిన సభ్యులు తీర్మానంపై చేసిన ఓటును మార్చేందుకు లేదా మరోసారి నమోదు చేసేందుకు అవకాశం ఉండదు.

వాటాదారులు ఎవరైతే తమ ఇ-మెయిల్ ఐడీలను రిజిస్టర్ చేసుకోలేదో వారంతా నోటీసులో పేర్కొన్న పద్ధతిని అనుసరించాలి:

పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని పారదర్శకంగా నిర్వహించడంతో పాటు స్క్రుటినీ చేసేందుకు వీలుగా శ్రీ నవజ్యోత్ పుట్టపర్తి గారిని, మెసర్స్ పుట్టపర్తి జగన్నాథం & కం, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రెటరీల పార్ట్‌నర్ (మెంబర్‌షిప్ నెం.ఎఫ్‌సిఎస్9896, సిపి నెం.16041) (csnavajyoth@gmail.com) నియమించడం జరిగింది.

ఇ-ఓటింగ్ ఫలితాలను **సోమవారం, 13, ఫిబ్రవరి, 2023** తేదీన లేదా అంతకంటే ముందుగా విడుదల చేయడం జరుగుతుంది. ఈ ఫలితాలు స్క్రుటినైజర్ రిపోర్టుతో పాటుగా కంపెనీ యొక్క నోటీసు బోర్డుపై రిజిస్టర్ కార్యాలయం వద్ద అందుబాటులో ఉంటుంది. కంపెనీ యొక్క వెబ్‌సైట్‌తో పాటుగా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్‌లో మరియు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.

ఇ-ఓటింగ్ సౌకర్యానికి సంబంధించి సందేహాలున్నట్టయితే దిగువ పేర్కొన్న వ్యక్తులను దిగువ పేర్కొన్న చిరునామా వద్ద సంప్రదించవచ్చును:

శ్రీ రాకేష్ దాల్వి, సీనియర్ మేనేజర్, సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ Email: helpdesk.evoting@cdslindia.com Phone: 022-23058542/43	శ్రీమతి నిరాలీ రాకేష్ కోటదవాలా, కంపెనీ సెక్రెటరీ, గోల్డ్‌స్టోన్ టెక్నాలజీస్ లిమిటెడ్ Email: cs@goldstonetech.com Phone: 040-27807640 / 0742 / 1910

సభ్యులంతా గమనించాల్సిన విషయం ఏమిటంటే దయచేసి వారంతా నోటీసులో పొందుపర్చిన సూచనలను చదవాలి, తదనుగుణంగా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేయాలని కోరడమైనది.

For **Goldstone Technologies Limited**
సం/-
నిరాలీ రాకేష్ కోటదవాలా
కంపెనీ సెక్రెటరీ
ప్రదేశం: హైదరాబాద్
తేది:12-01-2023

OIL COUNTRY TUBULAR LIMITED
(CIN: L26932TG1985PLC005329)
Regd. Office: "Kamineni", 3rd Floor, King Koti, Hyderabad-500001 (T.G.)

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 29 మరియు 47ప్రకారం కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల యొక్క సమావేశం హైదరాబాద్‌లో శుక్రవారం, **27,జనవరి,2023** తేదీన కంపెనీ యొక్క **31,డిసెంబర్, 2022**తో ముగిసిన మూడో త్రైమాసికానికి సంబంధించి ఆడిట్‌చేయబడనటువంటి ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు మరియు రికార్డులోకి తీసుకొనుటకు సంబంధించి నిర్వహించబడును.

అయిల్ కంట్రీ ట్యూబులర్ లిమిటెడ్
సం/- (టిఎస్ఆర్ స్వామి)
కంపెనీ సెక్రెటరీ
తేది:12, జనవరి,2023
ప్రదేశం: హైదరాబాద్

TELANGANA STATE POWER GENERATION CORPORATION LIMITED
VIDYUT SOUDHA :: HYDERABAD - 500 082

SHOW CAUSE NOTICE TO Sri K. VENKATESHWARLU, Security Guard O/o.CE/O&M/KTPP

Sri K. Venkateshwarlu, Security Guard O/o. CE/O&M/KTPP was unauthorisedly absent to duty w.e.f 26.11.2018. A Show Cause Notice was issued vide Memo dt.13.05.2022 proposing to impose the punishment of **"Removal from service"** for the misconduct of unauthorised absence to duty for more than one year from 26.11.2018 onwards. No communication received to this office till date. Therefore, the delinquent is directed to approach the competent authority with an explanation within 15 days from the date of publication of this notice, failing which disciplinary action will be initiated based on the material available on records.

Sd/- CHIEF OF VIGILANCE & SECURITY

For further Details: www.tsgenco.co.in

ప్రకటన

వినూత్న ఫెర్టిలైజర్స్, కార్యాలయం: 7-1-621/34, యాక్సిస్ బ్యాంక్ ఎదురుగా, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్ - 500038. వారిచే ఇవ్వబడిన నోటీసు. ఫర్మ్ పేరును "వినూత్న ఫెర్టిలైజర్స్" నుండి "వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి" గా పేరు మార్పునకు సంస్థ భాగస్వాములు అంగీకారముతో రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీలు హైదరాబాద్ వారి నుండి తేది: 02.01.2023 న ఆమోదం పొందడమైనది. తదుపరి సెంట్రల్ ఇన్ సెక్టిసైడ్ బోర్డు చే జారీచేయబడిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లలో పేరు మార్పునకు దరఖాస్తు చేయబోతున్నాము. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నోటీసు ప్రచరించబడిన 7 రోజుల లోపు ఫోన్ నెం. 9992668391కి తెలియజేయవలెను.

స్థలం: హైదరాబాద్
తేది: 13.01.2023
సం/-
వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి

రిజిస్ట్రార్, లిమిటెడ్ లయబిలిటి పార్ట్‌నర్‌షిప్, తెలంగాణ, హైదరాబాద్ వారి సమక్షంలో
లిమిటెడ్ లయబిలిటి పార్ట్‌నర్‌షిప్ చట్టం 2008 యొక్క సెక్షన్ 13 మరియు లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ రూల్స్, 2009 యొక్క రూల్ 17 విషయంలో
మరియు
ఎల్ఎల్‌పిఐఎన్ : ఎఎహెచ్-7496 ప్రకారం ఇన్‌ఫ్రామ్యాన్ వెంచర్స్ లిమిటెడ్ ఎల్ఎల్‌పి (ఇంతకుముందు మంతెనా ఇన్‌ఫ్రా ఎల్ఎల్‌పిగా పిలువబడేది) ("ది ఎల్ఎల్‌పి") దాని నమోదిత కార్యాలయం: మంతెనా హౌస్, ఇం.నెం.2-56-33/12ఎ, సర్వే నెం. 12, ఎంవి కంట్రీయార్డ్ ఎదురుగా, ఖానామెట్, మాదాపూర్, హైదరాబాద్-500081, తెలంగాణ, ఇండియా వద్ద కలిగి ఉన్న విషయంలో

....దరఖాస్తుదారు

సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఎల్ఎల్‌పి యొక్క నమోదిత కార్యాలయం "తెలంగాణ రాష్ట్రం" నుండి కర్ణాటక రాష్ట్రం"నకు మార్పు యొక్క నిర్ధారణను కోరుతూ శుక్రవారం, 06వ రోజు జనవరి, 2003న జరిగిన భాగస్వామ్యుల సమావేశం వద్ద ఆమోదించబడిన తీర్మానం యొక్క షరతులలో లిమిటెడ్ లయబిలిటి పార్ట్‌నర్‌షిప్ చట్టం 2008 యొక్క సెక్షన్ 13(3) మరియు లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ రూల్స్, 2009 యొక్క రూల్ 17 క్రింద రిజిస్ట్రార్ లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ తెలంగాణ, హైదరాబాద్ వారికి దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించుచున్నది.

ఎల్ఎల్‌పి యొక్క నమోదిత కార్యాలయం మార్పుటకు ప్రతిపాదిత మార్పు ద్వారా ప్రభావితం అయ్యే ఆసక్తి అయిన ఏ వ్యక్తి అయినా ఇన్‌వెస్టర్ కంప్లైంట్ ఫారం సమర్పించుట ద్వారా **ఎంసిఎ-21 పోర్టల్** (www.mca.gov.in) వద్ద అందజేయవలెను లేదా అతని / ఆమె ఆసక్తి యొక్క ప్రభావమును తెలుపుతూ అఫిడవిట్ ద్వారా మద్దతుగా అతని / ఆమె అభ్యంతరాలను రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపించవలెను లేదా అందజేయవలెను మరియు వ్యతిరేకించుటకు గల ఆధారాలను రిజిస్ట్రార్, లిమిటెడ్ లయబిలిటి పార్ట్‌నర్‌షిప్, చిరునామా 2 వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్ఐ పోస్టు, నాగోలు, బండ్లగూడ, హైదరాబాద్-500 068 వారికి మరియు ఈ దిగువ సూచించిన చిరునామా వద్ద నమోదిత కార్యాలయం వద్ద దరఖాస్తుదారు ఎల్ఎల్‌పినకు ఈ నోటీస్ ప్రచురించిన తేదీ నుండి **ఇరవై ఒక రోజుల లోపల** అందజేయవలెను.

ఇన్‌ఫ్రామ్యాన్ వెంచర్స్ ఎల్ఎల్‌పి
చిరునామా: మంతనా హౌస్, ఇం.నెం. 2-56-33/12ఎ, సర్వే నెం.12, ఎంవి కంట్రీయార్డ్ ఎదురుగా, ఖానామెట్, మాదాపూర్, హైదరాబాద్-500081, తెలంగాణ, ఇండియా.

ఇన్‌ఫ్రామ్యాన్ వెంచర్స్ ఎల్ఎల్‌పి తరఫున మరియు కొరకు
మంతెనా వెంచర్స్ ఎల్ఎల్‌పి
(ఇంతకుముందు మంతెనా ఇన్‌ఫ్రా ఎల్ఎల్‌పిగా పిలువబడేది)
శ్రీనివాస్ రాజు మంతెనా
నియమించబడిన భాగస్వామి
DIN: 03131698

తేది : 12-01-2023
ప్రదేశం: హైదరాబాద్

SIGACHI INDUSTRIES LIMITED
229/1 & 90, Kalyan's Tulsiram Chambers, Madinaguda, Hyderabad, Telangana, 500049
CIN:L24110TG1989PLC009497

అసాధారణ సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన సమాచార ప్రకటన

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 3వ అసాధారణ సర్వసభ్య సమావేశం (ఇజిఎం) **శనివారం, 4,ఫిబ్రవరి,2023** తేదీన ఉదయం **గం.11-00**నిమిషాలకు వీడియో కాన్ఫరెన్స్ (విసి)/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఎవిఎం) ఇజిఎంలో పేర్కొన్న నియమాలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించబడును.
2) కంపెనీల చట్టం, 2013 ద్వారా వర్తింపదగు నియమాలకు అనుగుణంగా విసి/ఓఎవిఎం ద్వారా ఇజిఎం నిర్వహించబడును. దీనితో పాటు వర్తింపదగిన ఎంసిఎ సర్క్యులర్ నెం.02/21,తేది : 13, జనవరి 2021తో పాటు చదవదగిన సర్క్యులర్ నెం.11/2022, తేది:28,డిసెంబర్,2022, 20/2020 తేది.05 మే, 2020,జనరల్ సర్క్యులర్ నెంబర్లు 14/2020 మరియు తేది.08 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020, తేది.13 ఏప్రిల్, 2020, సర్క్యులర్ నెం.22/2020 తేది. 15, జూన్, 2020, సర్క్యులర్ నెం.33/2020 తేది. సెప్టెంబర్, 28, 2020, సర్క్యులర్ నెం.39/2020 తేది.31, డిసెంబర్, 2020, సర్క్యులర్ నెం.10/2021 తేది. 23, జూన్, 2021 మరియు సర్క్యులర్ నెం. 20/2021 తేది:08, డిసెంబర్, 2021 (వీటన్నింటిని కలిపి "ఎంసిఎ సర్క్యులర్స్‌గా రిఫర్ చేసుకోవాలి) మరియు సెబీ జారీ చేసిన సర్క్యులర్ నెంబర్ SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79, తేది 12,మే, 2020, సర్క్యులర్ నెంబర్ SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11,తేది:జనవరి15, 2021 అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా ఇజిఎం నిర్వహించబడును. ఇజిఎంలో సభ్యుల యొక్క హాజరు అవసరం లేదు. సభ్యులు ఎవరైతే విసి/ఓఎవిఎం ద్వారా ఇజిఎంకు హాజరుకావాలని భావిస్తున్నారో వారంతా ఇజిఎం నోటీసులో పేర్కొన్న దిగువ విధానాన్ని అనుసరించాలని కోరడమైనది.
3) పైన పేర్కొన్న సర్క్యులర్స్‌కు అనుగుణంగా, కంపెనీ వద్ద అందుబాటులో ఉన్న అందరు వాటాదారుల యొక్క రిజిస్టర్డ్ ఇ-మెయిల్ అడ్రస్‌లకు ఇజిఎం నోటీసుకు సంబంధించిన ఎలక్ట్రానిక్ కాపీలను పంపడం జరిగింది. రిజిస్ట్రార్ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ /డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద అందుబాటులో ఉన్న వాటాదారుల ఇ-మెయిల్ అడ్రస్‌లకు ఇజిఎం నోటీసు పంపించే ప్రక్రియ 12, జనవరి,2023 తేదీన పూర్తయింది. ఇజిఎం నోటీసుకు సంబంధించిన భౌతిక కాపీలు ఇకపై పంపించబడవు. దీనికి సంబంధించిన పత్రాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.sigachi.com లో మరియు స్టాక్ ఎక్స్ఛేంజెస్ వెబ్‌సైట్ www.bseindia.com లో మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ www.nseindia.comలో కూడా అందుబాటులో ఉన్నది.
4) ఇజిఎంకు హాజరయ్యే వాటాదారులంతా విసి/ఓఎవిఎం ద్వారా సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా హాజరుకావొచ్చును. వాటాదారులంతా http://www.evotingindia.comవద్ద షేర్ హోల్డర్స్/సభ్యుల యొక్క లాగిన్ వివరాలను రిమోట్ ఇ-ఓటింగ్ క్రెడెన్షియల్స్ ద్వారా పొందవచ్చును. విసి/ఓఎవిఎం ద్వారా వాటాదారులు సభ్యుల యొక్క లాగిన్‌ను కంపెనీ యొక్క ఐఎస్ఎన్ ద్వారా డిస్‌ప్లే చేయబడును.
5) కంపెనీల చట్టం ,2013లోని సెక్షన్108తో పాటు చదవదగిన కంపెనీల(మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 రూల్20, ఎప్పటికప్పుడు సవరించబడిన నిబంధనల ప్రకారం, కంపెనీ యొక్క వాటాదారులకు ఇ-ఓటింగ్ విధానం ద్వారా నిర్వహించేందుకు వీలుగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) సేవలు అందుబాటులో ఉన్నాయి. డీమెటీరియలైజ్డ్ రూపంలో కంపెనీలో కటాఫ్ తేదీ 28, జనవరి,2023 నాటికి వాటాలు కల్గివున్న సభ్యులంతా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఇజిఎం నోటీసులో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా సిడిఎస్ఎల్ (రిమోట్ ఇ-ఓటింగ్) విధానం ద్వారా ఓటింగ్ నిర్వహించబడును.

ఎ) ఇజిఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించబడును.
బి) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం 01-02-2023 తేదీన ఉదయం 9గం.కు (ఐఎస్‌టి) ప్రారంభమై 03-02-2023 తేదీన సాయంత్రం 5 గంటలకు (ఐఎస్‌టి) ముగిస్తుంది. సభ్యులంతా గమనించాల్సిన విషయం ఏమిటంటే ఏదైనా ప్రతిపాదనపై ఒక్కసారి ఓటు నమోదు చేసినట్టయితే దాన్ని మార్చేందుకు అవకాశం ఉండదు.
సి) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నమోదు కోసం అర్హత నిర్ధారణ కోసం కటాఫ్ తేదీగా 28-01-2023 నిర్ణయించబడింది.
డి) రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ 03-02-2023 తేదీన సాయంత్రం 5 గంటల తర్వాత నిలిపివేయబడుతుంది.
ఇ) కంపెనీలో వాటాలున్న సభ్యులు మరియు ఇజిఎం నోటీసు పొందిన సభ్యులు మరియు కటాఫ్ తేదీ నాటికి సభ్యత్వ ఉన్నవారు కంపెనీలో వాటాదారులుగా ఉన్నవారు కంపెనీ ఆర్టీఏ అనగా బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ వారికి అభ్యర్థనను పంపించి యూజర్ ఐడీ మరియు లాగిన్ పాస్‌వర్డ్‌లను పొందవచ్చును. ఒకవేళ అతడు/ఆమె సిడిఎస్ఎల్ వద్ద రిజిస్టర్ అయి ఉన్నట్టయితే ప్రస్తుతమున్న యూజర్ ఐడీ మరియు లాగిన్ పాస్‌వర్డ్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ విధానాన్ని ఉపయోగించుకొని ఓటింగ్ నమోదు చేయవచ్చును.
ఎఫ్) ఇజిఎం కొనసాగుతున్న సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా విసి సౌకర్యం ద్వారా ఓటింగ్ నమోదు చేయవచ్చును మరియు ఎవరైతే రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ప్రతిపాదనపై ఓటింగ్ నమోదు చేయలేకపోయినట్టయితే వారిని ఓటింగ్ నమోదు నుంచి పంపివేయడం జరగదు, వారికి ఇజిఎం కొనసాగుతున్న సమయంలో ఓటింగ్ నమోదు చేసే అవకాశం కల్పించబడుతుంది. ఇజిఎం కంటే ముందుగా సభ్యులు ఎవరైతే ఓటింగ్ నమోదు చేయలేదో వారంతా ఇజిఎంకు హాజరుకావొచ్చును కానీ మరోసారి ఓటింగ్ నమోదుకు అవకాశం కల్పించబడదు.
జి) కంపెనీలో డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలు కల్గివున్న సభ్యులంతా ఓటింగ్ నమోదు చేసేందుకు అనుసరించాల్సిన విధానం మరియు ఎవరైతే తమ యొక్క రిజిస్టర్డ్ ఇ-మెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకోలేదో వారంతా అనుసరించాల్సిన విధానం ఇజిఎం నోటీసులో పేర్కొనబడింది.
హెచ్)సభ్యులు ఎవరైతే సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద నమోదు చేసుకోలేదో వారంతా మరియు భౌతిక రూపంలో వాటాలు కల్గివున్న సభ్యులంతా కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ bsshyd@bigshareonline.com/ prabhakar@bigshareonline.com వద్ద సంప్రదించి ఇ-మెయిల్ అడ్రస్‌ను అప్డేట్ చేసుకోవచ్చును.అదే విధంగా ఇజిఎం నోటీసు కాపీలను పొందవచ్చును, విసి ద్వారా ఇజిఎంలో పాల్గొనేందుకు అనుసరించాల్సిన పద్ధతులు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ఇజిఎంలో పేర్కొనబడింది.
ఐ) ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏమైనా సందేహాలున్నట్టయితే లేదా ఫిర్యాదులు ఉన్నట్టయితే తరుచుగా అడిగిన ప్రశ్నలను "ఎఫ్ఏక్యూస్" మరియు ఇ-ఓటింగ్‌మాన్యుయేల్‌ను హెల్ప్ సెక్షన్ వద్ద www.evotingindia.com వెబ్‌సైట్‌లో సంప్రదించాలి. అదేవిధంగా evoting@cdslindia.com వెబ్‌సైట్‌ను సందర్శించాలి లేదా 1800225533 టోల్‌ఫ్రీ నెంబర్‌లో సంప్రదించాలి లేదా శ్రీ ప్రభాకర్ గారిని, డిజిఎం, రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ వారిని 022-6263 8200 నెంబర్‌లో మరియు prabhakar@bigshareonline.com మెయిల్ వద్ద సంప్రదించాలి.
జె) కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆకాంక్ష గారిని, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీని ఇ-ఓటింగ్ నిర్వహణను స్క్రుటినీ చేయడంతో పాటుగా అత్యంత పారదర్శకంగా ఇ-ఓటింగ్ నిర్వహించేందుకు పర్యవేక్షకులుగా నియమించడం జరిగింది. స్క్రుటినీ రిపోర్టుతో పాటుగా ఫలితాలను స్టాక్ ఎక్స్ఛేంజెస్‌తో పాటుగా కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.sigachi.com వద్ద ఇజిఎం ముగిసిన 48 గంటల్లోపు ప్రదర్శించడం జరుగుతుంది.

For **Sigachi Industries Limited**
సం/-
అమిత్ రాజ్ సిన్హా
మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఒ.
(DIN: 01263292)
ప్రదేశం: హైదరాబాద్
తేది:12-01-2023

ఒక పొలం దున్నినా, ఓ కవిత రాసినా, ఆ పనులలో శ్రమజీవన సౌందర్యం ఒక్కలాంటిదేనని గుర్తించే వరకూ ఏ జాతీ అభివృద్ధి చెందలేదు - బుకర్ టి.

సంపాదకీయం

అమెరికా పావుగా జపాన్

ఈ నెల తొమ్మిది నుంచి జర్మనీ మినహా జీ7లోని ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, కెనడా, అమెరికాలను చుట్టివచ్చే పనిలో జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా మునిగి తేలుతున్నాడు. మే నెలలో తన స్వస్థలమైన హిరోషిమా పట్టణంలో జీ7 శిఖరాగ్ర సమావేశాలకు ఆతిథ్యం ఇస్తున్నాడు. ఆ లోగా కొన్ని ఒప్పందాలను ఖరారు చేసుకొనేందుకు పూనుకున్నాడు. స్థానిక

> వేలకిలో మీటర్ల దూరం నుంచి అమెరికా సేనలు వచ్చి చైనా మీద దాడికి దిగితే పరాభవం తప్పదు. వియత్నాం, ఆఫ్ఘనిస్తాన్ దురాక్రమణలు దానికి తగిన పాఠాలు నేర్పాయి. అమెరికా అండ చూసుకొని జపాన్ లేదా మరొక దేశమేదైనా దుస్సాహసానికి దిగితే వాటికీ అదే గతి పడుతుంది. దుస్సాహసాలకు దిగిన దేశాలకు తగిన పాఠం చెప్పే స్థితిలో చైనా ఉందన్నది మరిచిపోరాదు!

రాజకీయాలలో తన స్థానాన్ని పటిష్ట పరుచుకోవటంతో పాటు సరికొత్త జపాన్ ఎలా ఉంటుందో ప్రపంచానికి చూపేందుకు తాపత్రయపడుతున్నాడు. ఐరోపాలోని ఉక్రెయిన్లో చిచ్చు పెట్టిన అమెరికా, దాని మిత్రదేశాలు దాని నుంచి బయటపడే మార్గం కనిపించక ఆసియాలో మరో వివాదం కోసం ప్రపంచ దృష్టిని మళ్లించేందుకు చూస్తున్నాయి. దానిలో భాగంగానే తైవాన్ విలీనం, దక్షిణ చైనా సముద్రంలో స్వేచ్ఛగా తిరిగే హక్కు, అవకాశాల పేరుతో రెచ్చగొట్టేందుకు పూనుకున్నాయి.

అనేక దేశాలపై దురాక్రమణయిఱ, దాడులకు పాల్పడిన అమెరికాకు... తగిలిన ఎదురు దెబ్బలతో తలబొప్పి కట్టింది. దాంతో తన చేతికి మట్టి అంటకుండా ఇతరులను ముందుకు తోసి ఆయుధాలు అమ్ముకొంటూ ఒక వైపు ఆర్థిక లబ్ధి, మరోవైపు ప్రపంచ పెత్తనాన్ని కాపాడుకొనేందుకు చూస్తున్నది. ఐరోపాలో రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్‌ను పావుగా మార్చింది. ఆసియాలో అందుకు విశ్వాసపాత్రురాలిగా జపాన్ కనిపించింది. దాన్ని ముందుకు నెట్టే క్రమంలో ఇప్పుడు అమెరికా, ఇతర నాటో కూటమి దేశాలు ఉన్నాయి. దీనిని అవకాశంగా తీసుకొని తన మిలిటరీ సత్తా ఏమిటో చూపేందుకు జపాన్ పూనుకుంది. ఇంతకాలం మిలిటరీ ఖర్చు లేకుండా పరిశోధన-అభివృద్ధికి తన వనరులను మళ్లించి ఎగుమతులతో మూడు లక్షల కోట్ల డాలర్ల మేరకు విదేశీమారక ద్రవ్య నిల్వలను కూడబెట్టుకుంది. అలా జపాన్ ఒక బలమైన దేశంగా ఉన్నా ఆర్థిక వృద్ధిలో ఒక దీర్ఘకాలిక పక్షపాత రోగిలా మారింది. ఆ స్థితి నుంచి బయట పడేందుకు రెండవ ప్రపంచ యుద్ధం నాటి నుంచి ఆత్మరక్షణ విధానానికి పరిమితమై ఇప్పుడు ఎదురుదాడులకు సిద్ధం అవుతోంది. మిగతా దేశాల మద్దతుతో పాటు, చైనాను ఎదుర్కొనేందుకు అవసరమైన సత్తా తనకు ఉండాలని చెబుతున్నది. దానిలో భాగంగానే వివిధ దేశాలతో మిలిటరీ ఒప్పందాలు, మిలిటరీ బడ్జెట్‌ను జీడీపీలో రెండుశాతానికి పెంచేందుకు పూనుకుంది.



ఇప్పటికే అమెరికాతో రక్షణ ఒప్పందంలో ఉన్న జపాన్ తాజాగా బుధవారంనాడు బ్రిటన్‌తో కూడా మిలిటరీ ఒప్పందాలు చేసుకుంది. దాని ప్రకారం బ్రిటన్ మిలిటరీ జపాన్ గడ్డమీద అడుగుపెట్టేందుకు అవకావశం ఇచ్చింది. అదే మాదిరి జపాన్ దళాలు బ్రిటన్‌కు రావచ్చు. 1903 తరువాత రెండు దేశాల మధ్య కుదిరిన ఒక కీలక ఒప్పందమిది. చైనా తమకు ఒక వ్యవస్థాపరమైన సవాలు విసురుతున్నదని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాంటి ఒప్పందాన్నే ఆస్ట్రేలియాతో కూడా జపాన్ కుదుర్చుకుంది. జపాన్ లక్ష్యం ఒక్క చైనా మాత్రమే కాదు. రష్యాతో సహా ఆసియా పసిఫిక్ దేశాలన్నింటిలో ఒక ప్రాంతీయ శక్తిగా మారటం అన్నది స్పష్టం.

జపాన్‌కు చెందిన ఒకినావా దీవులు తైవాన్‌కు కూతవేటు దూరంలో ఉన్నాయి. అక్కడి అమెరికా సైనిక కేంద్రాలలో పాతబడిన వాటిని తొలగించి ఆధునిక అస్త్రాలు, శస్త్రాలను సంధించే శక్తిగల మిలిటరీ పరికరాలను శరవేగంతో ఏర్పాటు చేస్తున్నారు. అదనపు నౌకా దళాలను మోహరిస్తున్నారు. అవసరమైతే వెంటనే దాడులకు తెగబడే విధంగా సన్నాహాలు చేస్తున్నారు. ఈ దీవుల్లో పాతిక వేల మంది అమెరికా సైనికులున్నారు. పాతికకుపైగా మిలిటరీ కేంద్రాలున్నాయి. జపాన్‌లోని మొత్తం అమెరికా సైనిక స్థావరాలు, కేంద్రాలలో 70శాతం ఒకినావా దీవుల్లోనే ఏర్పాటు చేశారు. 1951లో జపాన్‌తో అమెరికా కుదుర్చుకున్న రక్షణ ఒప్పందం ప్రకారం ఏ దేశమైనా జపాన్ భూ భాగంపై దాడికి దిగితే దానికి రక్షణగా అమెరికా సైనికులు రావచ్చు. ఇప్పుడు మారిన పరిస్థితుల్లో సైబర్ దాడులు జరపవచ్చు. అందువలన నాటి ఒప్పందాన్ని నవీకరించి వాటికి కూడా వర్తింప చేసే విధంగా మార్పులు తలపెట్టారు. అమెరికా కూటమి తలపెట్టిన ముప్పు గురించి చైనా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంది. అంతే కాదు దాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన ఎత్తుగడలు, రక్షణ ఏర్పాట్లు చేసుకుంటున్నది. వేలకిలో మీటర్ల దూరం నుంచి అమెరికా సేనలు వచ్చి చైనా మీద దాడికి దిగితే పరాభవం తప్పదు. వియత్నాం, ఆఫ్ఘనిస్తాన్ దురాక్రమణలు దానికి తగిన పాఠాలు నేర్పాయి. అమెరికా అండ చూసుకొని జపాన్ లేదా మరొక దేశమేదైనా దుస్సాహసానికి దిగితే వాటికీ అదే గతి పడుతుంది. అమెరికా-జపాన్ మిలిటరీ సహకారం- ఒప్పందాలు ప్రాంతీయ శాంతి, స్థిరత్వాలకు, మరో దేశానికి హాని కలిగించకూడదని చైనా మృదువుగా హితవు చెప్పింది. ఉక్రెయిన్ సంక్షోభాన్ని, ఉత్తర కొరియా క్షిపణి పరీక్షలను, తైవాన్ను చైనా బలవంతంగా ఆక్రమించుకోనుందంటూ బూతద్దంలో చూపి దుస్సాహసాలకు దిగిన దేశాలకు తగిన పాఠం చెప్పే స్థితిలో చైనా ఉందన్నది మరిచిపోరాదు!

గుర్తిస్తే... మానవవాదులు మన'లోనే' ఉన్నారు!

ఈ భూగ్రహానికి గల పెద్ద ప్రమాదం ఏమిటంటే దీన్ని ఎవరో వచ్చి రక్షిస్తారన్న విశ్వాసంతో ఉండటం - ఈమాట అన్నది రాబర్ట్ ఛార్లెస్ స్వాన్. తొలిసారి ఉత్తర ధృవం (1989) దక్షిణ ధృవం (1986) వెళ్ళి, అక్కడ గడిపి, పరిశీలించి వచ్చిన బ్రిటిష్ పౌరుడు. ఈ భూమిని, ఇక్కడి వాతావరణాన్ని, ప్రకృతిని, జీవరాసుల్ని, మానవాళిని మొత్తానికి మొత్తంగా అన్నింటినీ పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని బలంగా చెప్పినవాడు. అలాంటి వారి అనుభవాల్ని తెలుసుకుని, అందులోంచి మనం గ్రహించాల్సిన విషయం గ్రహించి, మనల్ని మనం మన సమాజాన్ని మనం పునరుద్ధరించుకుంటూ ఉండాలి. ప్రపంచ ప్రసిద్ధ రష్యన్ రచయిత లియోటాల్‌స్టాయ్ అంటాడు "ప్రపంచం మారాలని మనం కోరుకోవడం కాదు, మార్పు మనతోనే మొదలయితే - ప్రపంచం అదే మారుతుంది!" అని!



డాక్టర్ దేవరాజు మహారాజు

వృద్ధాప్యంలో కన్న బిడ్డలు వదిలేసినా, పూర్వ విద్యార్థులు పూనుకుని, తమ ఉపాధ్యాయురాలిని చేరదీసిన సంఘటన కేరళలోని మలప్పురంలో జరిగింది. అక్కడ ఒక ప్రయివేటు పాఠశాలలో ఒకప్పుడు ఎంతో తెలివైన ఉపాధ్యాయురాలిగా పేరున్న ఒక టీచర్ కాలక్రమంలో వీధిపాలైంది. స్వంత కొడుకులు, కూతుళ్ళు ఆమెను వదిలేశారు. జీవిత చరమాంకంలో ఆమె చాలా కష్టాలపాలైంది. కూడూ, గూడూ లేక వీధుల్లో తిరగాల్సి వచ్చింది. తన వాళ్ళంతా ఎక్కడికి వెళ్ళారో ఎక్కడ ఉన్నారో కూడా ఆమెకు తెలియదు. చివరకు బతకడానికి రైల్వే స్టేషన్ ముందు బిచ్చమెత్తుకోవలసి

> మన భారతదేశంలో ఆరెస్సెస్, బీజేపీలు అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ దేశం హిందువులదేనని అంటున్నారు. మిగతా మతస్థులపై దాడులు చేస్తున్నారు. ఇక్కడ మరొక విచిత్రం జరుగుతూ ఉంది. ఆవుపాలు నేల పాలు చేస్తారు. ఆవు నెయ్యి నిప్పులో తగలేస్తారు. ఆవు మూత్రం మాత్రం తాగుతారు. ఇలాంటి పరిస్థితి ప్రపంచంలోని ఏ దేశంలోనూ లేదు. కొందరికి - ముస్లింలు ప్రమాదంలో ఉన్నారని అనిపిస్తుంది. మరి కొందరికి - హిందువులు ప్రమాదంలో ఉన్నారని తోస్తుంది. అసలు విషయమేమంటే... దేశమే ప్రమాదంలో ఉందన్నది అందరూ గ్రహించాల్సి ఉంది.

వచ్చింది. ఎందరి ఛీత్కారాలకో గురవుతూ, మొండిగా అక్కడక్కడే కాలం గడుపుకోసాగింది. అలాంటి పరిస్థితుల్లో ఒకసారి ఒక పూర్వ విద్యార్థిని ఆమెను గమనించింది. అతి కష్టం మీద గుర్తుపట్టింది. దగ్గరికి వచ్చి వివరాలు అడిగింది. అంతే! ఆమె తనకు పాఠాలు చెప్పిన విద్యా టీచర్ అని పూర్తిగా నమ్మింది. తనను దివ్యగా పరిచయం చేసుకుంది. తనది ఏ బ్యాచో, తన బ్యాచిలో ఎవరెవరు ఉండేవారో చెప్పుకుంది. సంభాషణలు సంబంధాన్ని మరింత బలపరిచాయి. ఒకప్పుడు ఎంతో గౌరవంగా బతికిన విద్యా టీచర్ జీవితం అలా కావడం ఆ పూర్వ విద్యార్థినికి నచ్చలేదు. ఎంతగానో బాధపడింది. ఊరికే బాధపడితే లాభమేమిటి? ఏదో చేయాలని అనుకుంది. ఒకప్పటి ఆ విద్యార్థిని దివ్య - ఇప్పుడు ఐఎయస్ అధికారి. వెంటనే ఆమెను తన ఇంటికి తీసుకువెళ్ళి స్నానం చేయించి, వేరే శుభ్రమైన బట్టలిచ్చి, భోజనం పెట్టి పడుకోబెట్టింది. అధికారంలో ఉన్న అధికారి గనుక, దగ్గరలో అన్ని వసతులు ఉన్న చిన్న ఇల్లు వెతకండని మనుషుల్ని పంపింది.

తనతో చదువుకున్న పూర్వ విద్యార్థినీ విద్యార్థుల్ని సంప్రదించింది. విషయం వారందరికీ తెలియ జేసింది. అంతే కాదు, తన సర్కిల్‌లో ఉన్న పెద్ద పెద్ద వాళ్ళకు చెప్పి, అందరినీ కదిలించింది. తన విద్యాటీచర్ భవిష్యత్ కోసం కొంత నిధి ఏర్పాటు చేసింది. అలా తమ స్కూలు టీచర్‌కు మంచి జీవితం అందించాలన్న పూర్వ విద్యార్థుల సంకల్పం నెరవేరింది. తను చొరవ తీసుకుని, అందరినీ కలుపుకుని సమిష్టిగా ఒక ప్రయత్నం చేసి విజయురాలైంది ఐఏయస్ దివ్య. కన్నవాళ్ళు నిర్దాక్షిణ్యంగా ఆమె ఆస్తి కాజేసి, నిస్సహాయురాలిని చేసి రోడ్డున పడేసినా, ఒక టీచర్, తన విద్యార్థుల సహకారంతో మళ్ళీ గౌరవప్రదమైన జీవితంలోకి రావడం ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం. విద్యాటీచర్ తను ఉద్యోగంలో ఉన్నప్పుడు బోధించిన పాఠాల సారాంశం, అందించిన సంస్కారం ఆ పూర్వ విద్యార్థుల్లో పనిచేసింది. ఆమె ఎంత నిజాయితీగా నిబద్ధతతో పాఠాలు చెప్పకపోతే, ఆమె తన విద్యార్థినీ విద్యార్థులకు అంత ప్రీతిపాత్రురాలు కాగలదూ? అలా పదేండ్ల తర్వాత కూడా వాళ్ళు ఎందుకు తరలివచ్చారూ? ప్రతివారిలో మానవీయ విలువలు నిక్షిప్తమై ఉంటాయి. వాటిని మనం జాగృతం చేసుకుంటూ ఉండాలి. మానవవాదులు మనలోనే ఉన్నారు. అంటే... మన మధ్యే ఉన్నారని అర్థం. అంతేకాదు, మనలో అంటే ప్రతి ఒక్కరి మనసుల్లో ఉంటారు. స్వార్థం, కుత్సిత బుద్ధి పక్కన పెడితే, మనుషులంతా మానవవాదులే.. కదా? డబ్బు, అధికారం చాలా మంది దగ్గర ఉంటాయి. అయితే వాటిని మానవత్వ కోణంలోకి మార్చి, తమ చుట్టూ ఉన్నవారి జీవితాల్ని బాగుచేయాలనుకోవడం గొప్ప సామాజిక సేవ!

మన సమాజంలో ఇలాంటి పనులు ఎంతమంది చేస్తున్నారూ? అని నిట్టూర్పులు విడిచి, నిరాశపడకుండా "మనమేమైనా చేయగలమా?" అని ఎవరికి వారు కార్యాచరణకు పూనుకోవాలి. వారి పరిధిలో వారు చేయగలిగింది చేయడానికి సిద్ధపడాలి. మానవవాదులంటే ఎవరో ప్రత్యేకంగా ఉండరు. మన"లోనే" ఉంటారు. మన ఆలోచనల్లోనే ఉంటారు. చేయవల్సిందల్లా 'వారిని' బయటికి తీయడమే. అంటే ఆ ఆలోచనలతోనే మరో పదిమందికి స్ఫూర్తినందించడం. జిలుగు వెలుగుల సినిమా రంగంలో ఉండి కూడా ప్రజల పక్షాన నిలిచిన నటులు కొందరు మనకు ఉన్నారు. అందులో ముఖ్యంగా చెప్పుకోదగ్గవాడు నానాపాటేకర్. తన ఆదాయంలో తొంభయి శాతం ఛారిటీలకు ఇచ్చారు. గతంలో కార్గిల్ యుద్ధ సమయంలో సైన్యానికి వెన్నుదన్నుగా నిలబడ్డారు. తన ఆదాయంలో ఎక్కువ మొత్తం రైతుల అభ్యున్నతికి ఖర్చుపెట్టారు. కరువుకు గురైన నాలుగు గ్రామాల్ని దత్తతకు తీసుకున్నారు. పేద ప్రజల కొరకే తన జీవితం అన్నట్లుగా అన్ని వేళలా వారికి అండగా ఉంటున్నారు. ఉదాహరణకు ఇక్కడ ఒక్క నానాపాటేకర్ గురించి చెప్పుకున్నాం. కానీ, సమాజంలో అక్కడక్కడా ఇలాంటి వారు ఉన్నారు. ఇలాంటి వారి సంఖ్య గణనీయంగా పెరగాల్సిన అవసరం ఉంది. ఆ ప్రయత్నం మనలోంచే ప్రారంభం కావాలి! అలాగే ఇటీవల కరోనా లాక్‌డౌన్ సమయంలో వలసకార్మికులకు రవాణా సౌకర్యం కల్పించి, స్వంత ఖర్చుతో వారిని వారి వారి గమ్యాలకు చేర్చిన ఘనత నటుడు సోనూసూద్‌కు చెందుతుంది. వెండితెర మీద విలన్లుగా నటించినా, నిజ జీవితంలో గొప్ప హీరోలుగా నిలిచారు.

"ప్రయత్నిస్తూ ఉండే వారికి సాధ్యం కానిది ఏదీ ఉండదు" అని అన్నాడు అలెగ్జాండర్ ద గ్రేట్.

"జీత్ తొ పతా నహీఁ లేకిన్ యె చరాగ్

కంసెకం రాత్‌క నుక్సాన్ బహుత్ కర్‌తాహై" ఉరుదూ కవి ఇర్ఫాన్ సిద్దీఖీ. విజయం సంగతి తెలియదు కానీ, ఈ దీపం రాత్రికి చాలా నష్టం కలిగిస్తుంది - అని అర్థం. ఇందులో రాత్ అంటే రాత్రి. అమానవీయత - రాత్రిగాక మరేమిటీ? ఆశ అనే దీపం - ప్రయత్నమనే దీపం పట్టుకుని పోతూ ఉంటే చీకట్లు వాటికవే తొలగిపోతుంటాయన్న ఆశావాద దృక్పథం ఈ చరణాలలో ఉంది. సమకాలీనంలో జరుగుతున్న ఘోరాల్ని చూసి బెంబేలెత్తిపోవడం కాదు, ప్రయత్నించి ఎదుర్కొంటూ పోతేనే విజయం వరిస్తుంది.

కేరళ కొజికోడ్ జిల్లాకు చెందిన శశి తల్లితో కలిసి ఒక చిన్న ఇంట్లో ఉంటున్నాడు. కొన్నేండ్ల క్రితం బ్యాగుల పరిశ్రమ పెట్టేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి యాభైవేలు లోన్ (అప్పు) తీసుకున్నాడు. అసలూ, వడ్డీ ఏదీ చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు ఇంటిని జప్తు చేసేందుకు వెళ్ళారు. శశి నిస్సహాయత, కూలిపోయే అతని పాత ఇంటిని చూసి చలించిపోయారు. తొమ్మిది మంది ఉద్యోగులు కలిసికట్టుగా తమ స్వంత డబ్బుతో ఆతడి ఇల్లు బాగు చేయించి ఇచ్చారు. అంతే కాదు, ఆ బ్యాంకు ఉద్యోగులే తమ స్వంత డబ్బుతో అతడి బ్యాంకులోన్ చెల్లించారు. దేశంలో ఇలాంటి వారు కూడా ఉన్నారు. ప్రతి దేశస్థుడి అకౌంట్‌లో పదిహేను లక్షలు వేస్తానన్నవాడు రెండుసార్లు ప్రధానిగా వెలిగిపోయాడు గానీ, ఇలాంటి ఏ చిన్న పాటి సహాయమూ దేశంలో ఎవరికీ చెయ్యలేదు. ఇలాంటి సంఘటనే మరొకటి జరిగింది. రైతు తీసుకున్న అప్పు సకాలంలో బ్యాంకుకు తిరిగి చెల్లించలేదని ఒక బ్యాంకర్ కోర్టులో పిటిషన్ వేశాడు. ఆ పిటిషన్‌ను జస్టిస్ చంద్ర చూడ్ కొట్టేశారు. 'రైతు అప్పు చెల్లించలేదని అతన్ని కోర్టుకు లాగుతారా? ముందు అప్పు ఎగ్గొట్టి పారిపోయిన "పెద్ద దొంగలను"... పట్టుకోండి!" అంటూ ఆయన తన తీర్పులో సూచించారు. ప్రకృతి పరిరక్షణ కార్యకర్త డాక్టర్ వందనా శివ అంటారు - "భూమి హక్కులను



రక్షించుకోవడమన్నది అత్యంత ముఖ్యమైన విషయం. ఇదే మన కాలంలో మనం జరిపే అతిపెద్ద శాంతి ఉద్యమం. సామాజిక న్యాయాన్ని, మానవ హక్కులను రక్షించడం అందులో భాగమే!" ఒక స్థాయికి ఎదిగి ఆలోచించే వారికి మాత్రమే ఆమె మాటలు అర్థమవుతాయి. భూమితో రైతుకు మాత్రమే కాదు, మనుషులందరికీ ఉన్న సంబంధం గూర్చి అవలోకించగలగాలి. అది మానవవాదు లయితే గాని చేయలేరు!

ఇండోనేషియాలో ముస్లింలు తొంభైయి శాతం. హిందువులు రెండుశాతం. మిగతా ఎనిమిదిశాతం ఇతర మతస్థులు. అలాగే అమెరికాలో డెబ్బయిశాతం క్రైస్తవులు, ముప్పయి శాతం ఇతర మతస్థులు. అయినా, ఆయా దేశాల్లో అల్లర్లు లేవు. అక్కడ మతాన్ని అడ్డుపెట్టుకుని ఎవరూ రాజకీయాలు చేయడంలేదు. మెజారిటీలదే రాజ్యం అని కూడా అనడం లేదు. మన భారతదేశంలో ఆరెస్సెస్, బీజేపీలు అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ దేశం హిందువులదేనని అంటున్నారు. మిగతా మతస్థులపై దాడులు చేస్తున్నారు. ఇక్కడ మరొక విచిత్రం జరుగుతూ ఉంది. ఆవుపాలు నేల పాలు చేస్తారు. ఆవు నెయ్యి నిప్పులో తగలేస్తారు. ఆవు మూత్రం మాత్రం తాగుతారు.

> మానవ వాదులన్న వారు కుల మతాల్ని తప్పని సరిగా త్యజించాలి. ఆర్థిక స్థోమతల్ని పట్టించుకో గూడదు. మానవాభ్యుదయమే ధ్యేయంగా ఆధునిక స్త్రీ పురుషులందరూ కలసికట్టుగా ఒక మానవవాద ప్రపంచాన్ని సృష్టించుకోవాలి! పోయిన తరాల వారికి ఈ అవకాశం లేదు. వాళ్ళంతా ఏదో ఓ మతంలో ఏదో ఓ కులంలో పుట్టారు. ఆ చట్రంలోనే పెరిగారు. వాటికి అతీతంగా ఆలోచించడం ప్రారంభించే సరికి, వారు మధ్య వయస్సులో, వృద్ధులో అయిపోయి ఉంటారు. అప్పటి పరిస్థితులు కూడా వేరుగా ఉండేవి. కానీ, ఇప్పటి ఈ తరం నవ యువతీ యువకులకు అన్ని బంధాల్ని తెంచుకుని స్వేచ్ఛాలోచనతో ఆ చట్రం లోంచి బయటపడే అవకాశాలు ఎక్కువ!

ఇలాంటి పరిస్థితి ప్రపంచంలోని ఏ దేశంలోనూ లేదు. కొందరికి - ముస్లింలు ప్రమాదంలో ఉన్నారని అనిపిస్తుంది. మరి కొందరికి - హిందువులు ప్రమాదంలో ఉన్నారని తోస్తుంది. అసలు విషయమే మంటే... దేశమే ప్రమాదంలో ఉందన్నది అందరూ గ్రహించాల్సి ఉంది. దీనికి ఒక్కటే పరిష్కారం - జాతి, మత, కుల, ప్రాంతీయ భేదాల్ని పక్కకునెట్టి కలిసి మెలసి జీవించడమే!

మానవ వాదులన్న వారు కుల మతాల్ని తప్పని సరిగా త్యజించాలి. ఆర్థిక స్థోమతల్ని పట్టించుకో గూడదు. మానవాభ్యుదయమే ధ్యేయంగా ఆధునిక స్త్రీ పురుష లందరూ కలసికట్టుగా ఒక మానవవాద ప్రపంచాన్ని సృష్టించుకోవాలి! పోయిన తరాల వారికి ఈ అవకాశం లేదు. వాళ్ళంతా ఏదో ఓ మతంలో ఏదో ఓ కులంలో పుట్టారు. ఆ చట్రంలోనే పెరిగారు. వాటికి అతీతంగా ఆలోచించడం ప్రారంభించే సరికి, వారు మధ్య వయస్సులో, వృద్ధులో అయిపోయి ఉంటారు. అప్పటి పరిస్థితులు కూడా వేరుగా ఉండేవి. కానీ, ఇప్పటి ఈ తరం నవ యువతీ యువకులకు అన్ని బంధాల్ని తెంచుకుని స్వేచ్ఛాలోచనతో ఆ చట్రం లోంచి బయటపడే అవకాశాలు ఎక్కువ!

డెన్మార్క్ వంటి దేశాల్లో విచిత్రమైన గ్రంథాలయాలున్నాయి. అక్కడ మీరు పుస్తకానికి బదులు ఒక వ్యక్తిని తీసుకోవచ్చు. అతను మీ ఎదురుగా కూర్చుని, మీ బాధలు, వ్యధలు ఓపిగా వింటాడు. మిమ్మల్ని పూర్తిగా చదివేస్తాడు. అంటే ఓపికగా వింటూ, మీ మానసిక ఒత్తిడిని, వేదనను అతను స్వీకరిస్తూ ఉంటాడన్న మాట! అంతే కాదు, దీనివల్ల మీ అహం, కోపం కూడా తగ్గుముఖం పడతాయి. వీటిని "మానవ గ్రంథాలయాలు" అని అంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి మానవ గ్రంథాలయాలు ఎనభై అయిదు దేశాలలో ఉన్నాయి. చురుకుగా పనిచేస్తున్నాయి. ఎదుటివాడి బాధలు విని, అర్థం చేసుకుని, గాయపడ్డ అతని / ఆమె మనసు తేలికపడటంలో సహాయ పడటమంటే అది మానవత్వమే కదా? మానవీయ విలువల్ని నిలబెట్టడమే కదా? అలాంటి గ్రంథాలయాల్లో మీకు ఎదురుగా వచ్చి కూర్చునే వ్యక్తులు మానవవాదులు కాకపోతే మీ వేదనను పోగొట్టలేరు కదా?

వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త.



పాదయాత్ర

సైకిలు మీదొస్తున్న గోపన్నని ఆపి రామన్న ఇలా పలకరించాడు. యేంటి బావా! ఈ మధ్యన ఎప్పుడు చూసినా నువ్వు సైకిలు మీదే అవుపడుతున్నావు? కొంపదీసి సైకిలు యాత్ర గిట్ల చేస్తున్నావా ఏంది? అని అడిగేసరికి, నీతోని అదేరా ఇబ్బంది. ప్రతోడినీ అదోరకంగా చూస్తావు. పుట్టుకతో వొచ్చిన బుద్దులు పుడగలతో తప్పితే, అంత తొందరగా పోతాయేంటి? ఇగటానికైనా సగటానికైనా ఒక లెక్కుండాల్రా అని కోప్పడ్డాడు గోపన్న. ఇంకా, నీలాగా నేను జెమీందార్ని కాద్రా బాబూ! ఈ బతుక్కి సైకిలు యాత్రొకటా! ఎవరిని ఉద్ధరించడానికి? నేనేదో నామట్టుకు నా వ్యాపకాల్లో బిజీగా తిరుగు తున్నాను. నా యింటి కష్టాలు నీకేం తెల్సురా! అని నిష్ఠూరంగా అన్నాడు.

ఓరినీ... ఎందుకట్లా అయిపోతావ్. ఇక మాట్లాడన్లే బావా! ఈ మధ్యన టీవీల్లో వార్తలు చూస్తున్నాను. ఎలక్షన్లు వత్తన్నాయట కదా! నాయికులంతా ఏవోవో యాత్రలు చేసి అలిసిపోతున్నారు. ఒకలు పాదయాత్ర, మరొకలు బస్సుయాత్ర, ఇంకొకలు ఇంకేదో యాత్ర అని ఎడాపెడా తిరెగుస్తున్నారు కదా! అది గుర్తుకొచ్చి జర మజాక్ చేసిన.

ఇలా వారిద్దరూ మాట్లాడుకుంటుంటే, డేవిడ్ మాస్టారు వచ్చారు. మాస్టారు ఇద్దర్నీ పలకరించారు. ఒకేసారి ఇద్దరూ మాస్టార్ని ఇలా అడిగారు. ఈ యేడాదే ఎలచ్చన్లట నిజమేనాండీ? అని. నిజమే! రానున్న సంవత్సరాంతానికి ఐదేళ్లు నిండుతాయి. అందుకే నాయకుల హడావుడి మొదలయ్యింది అన్నాడాయన. దాంతో రామన్న అందుకొని, అసలీ యాత్రలకు అంత పవరుందా? అని సందేహం వెలిబుచ్చాడు.

రామన్నా! పవరులేకపోతే వారెందుకు అలా ఊరనక వాడనక తిరుగుతారు. అంతంత సొమ్ము ఖర్చుబెట్టుకొని, ఒళ్ళు హూనం చేసుకొంటారు. అవన్నీ భరిస్తున్నారంటే, పవరు కోసమే. పవరుందా! అని అమాయకంగా అడుగుతావేంటి? అని ఎదురు ప్రశ్నవేసారు మాస్టారు. పాదయాత్రకున్న పవరు సంగతి తెలీదు మీకు. ఇంతకుముందు పాదయాత్ర చేసినోళ్ళంతా పదవులు పొందారు. అధికారం వెలగబెట్టారు. అందుకే నాయకులకు పాదయాత్రలపై మోజని సెలవిచ్చారు. ఇంకా దేశమంతా ఎలావుందో! కానీ మన తెలుగోళ్ళకి మాత్రం పాదయాత్రలలో పాల్గొనడం మరీ పిచ్చి.

స్వార్థంతో తాము చేపట్టే యాత్రల ద్వారా తమ ఆధిపత్యాలను, వారసత్వ రాజకీయాలను కలకాలం నిలబెట్టుకోవాలని కలలుకంటూరు. అదంతా జనాన్ని తొక్కిపెట్టడానికే. అంతేతప్ప మరొకటి కాదు. అయినా వీరు చేపట్టిన యాత్రలు చూసేందుకు జనం పోగులు పడిపోతున్నారు. ఈ క్రమంలో ఒక్కోసారి వాళ్ళ ప్రాణాలు మీదకి కూడా తెచ్చుకుంటున్నారు. ఈ జనానికి ఏనాడు బుద్దొస్తుందో! యేంటో! మరి. అంటూ... ఇంకా గొర్రె కసాయోడ్ని నమ్మినట్టు మాయగాళ్ళనే నేటి ప్రజలు నమ్ముతున్నారని వివరిస్తూ ఆవేదన చెందారు మాస్టారు. దాన్కి ఇద్దరూ అవును సారూ, మీరన్నది ముమ్మాటికీ నిజం. ఇప్పుడంతా సుక్కకి, సొమ్ముకి ఓటు అమ్ముకుంటున్నారు. ఇలాకాపోతే మరి ఎలా తగలబడతది లోకం... అంటూ ముక్తాయింపుగా పలికారు.

- పిల్లా తిరుపతిరావు 7095184846

మతవిద్వేషాలు తప్ప మరేమీ పట్టవా?

"ధనిక రాష్ట్రం-అధ్వాన్న సూచికలు: కర్నాటక నివేదిక" అంటూ డెక్కన్ హెరాల్డ్ దినపత్రిక 2022 డిసెంబరు ఏడవ తేదీన ఒక విశ్లేషణను ప్రచురించింది. దానిలో కొన్ని అంశాల సారం ఇలా ఉంది. వర్తమాన సంవత్సర బడ్జెట్‌లో కర్నాటక ప్రభుత్వం ఆరోగ్య శాఖకు 5.8, విద్యకు 12.9శాతం కేటాయించింది. ఇది జాతీయ సగటు 6, 15.2శాతాల కంటే తక్కువ. దేశ తలసరి సగటు రాబడి రూ.1.51లక్షలు కాగా కర్నాటకలో రూ.2.49 లక్షలుగా ఉంది. కేంద్ర ప్రభుత్వ నిటి ఆయోగ్ ప్రకటించిన 2021 ఆకలి సూచిక దేశ సగటు 47 కాగా, కర్నాటకలో 53 ఉంది. తమిళనాడు 66, కేరళ 80పాయింట్లతో ఎగువున ఉన్నాయి. ఐదు దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే తలసరి రాబడిలో తెలంగాణ తరువాత కర్నాటక రెండవ స్థానంలో ఉంది. కానీ ఆకలి సూచికలో మాత్రం రాజస్థాన్‌కు దగ్గరగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి స్థితిలో దీన్ని, ఇతర మానవాభివృద్ధి సూచికల గురించి ఆలోచించాల్సిన బీజేపీ పెద్దలు వాటిని విస్మరించి రాష్ట్ర ప్రజలకు తక్షణం కావాల్సింది లవ్ జీహాద్ నిరోధం అని, అందుకు గాను తమను ఎన్నుకోవాలని చెబుతున్నారు. ఏ విత్తనం వేస్తే ఆ చెట్టుకు అవే ఫలాలు వస్తాయి. ధనిక రాష్ట్రాలలో ఒకటైన కర్నాటక దానికి అనుగుణంగా వివిధ సూచికల్లో లేదు.

కేరళతో పోలిస్తే తల్లీ, పిల్లల మరణాలను తగ్గించేందుకు కర్నాటక ప్రభుత్వం చేయాల్సిన పనులు ఎన్నో ఉండగా దాని ఊసు లేకుండా మీ పిల్లలను లవ్ జీహాద్ నుంచి రక్షిస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు. అంటే వారికి సున్నితమైన అంశాలను రెచ్చగొట్టి ఓట్లు పొందటం మీద ఉన్న శ్రద్ధ తల్లీ, పిల్లల సంక్షేమం మీద లేదన్నది వేరే చెప్పనవసరం లేదు. కర్నాటకకు ఇతర సూచికల్లో కూడా అంత ఘనమైన రికార్డేమీ లేదు. 2019 సూచిక ప్రకారం మానవాభివృద్ధి సూచికలో 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను మూడు తరగతులుగా వర్గీకరించారు. వాటిలో కర్నాటక మధ్యతరహా జాబితాలో 0.683తో ఐదవ స్థానంలో, మొత్తంలో 19వ స్థానంలో ఉంది. దేశ సగటు 0.646కు దగ్గరగా ఉంది. కేరళ 0.782తో ప్రథమ స్థానంలో ఉంది. కర్నాటక స్థానాన్ని మెరుగు పరచటం అనే ఎజెండా బీజేపీకి లేదు.

దేశంలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలలో కర్నాటక ఒకటి. ఇక ఐ.టి రంగంలో దేశానికి రాజధానిగా, మేథో కేంద్రంగా ఉంది. అలాంటి చోట 60శాతం మంది పిల్లలు పదకొండవ తరగతిలో చేరకుండానే చదువు మానేస్తున్నారు. 2021-22 వివరాల ప్రకారం తమిళనాడులో 81, కేరళలో 85శాతం మంది పన్నెండేండ్ల పాటు విద్య నేర్చుకున్న వారు ఉండగా, కర్నాటకలో 40శాతానికి మించి లేరు. వారి చదువు సంధ్యల గురించిగాక లవ్‌జీహాద్ గురించి బీజేపీ తల్లిదండ్రులకు చెబుతున్నది.

> కర్నాటకలో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న బీజేపీ అక్కడ రెండు ఇంజన్ల గురించి చెప్పటం లేదు. ఎందుకంటే రెండు ఇంజన్లు పని చేస్తున్నా అక్కడ స్థితి ఎలా ఉందో చూశాం. అందువలన దాని కేంద్రీకరణ అంతా హిజాబ్, హలాల్, లవ్ జీహాద్ మీదనే ఉంది. మెజారిటీ హిందువులను మనోభావాలతో సంతుష్టీకరించి ఓటు బ్యాంకును ఏర్పాటు చేసుకోవాలని చూస్తున్నది. ఇటీవల కర్నాటక వచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా మాండ్యలో జరిగిన సభలో మాట్లాడుతూ అయోధ్యలో రామాలయాన్ని నిర్మించిన, కాశీ, కేదారనాథ్, బదరీనాథ్‌లను అభివృద్ధి చేసిన నరేంద్రమోడీ కావాలా? టిప్పు సుల్తాన్ను గొప్పగా చూపిన వారు కావాలో తేల్చుకోవాలని ఓటర్లను కోరారు.



కర్నాటకలో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న బీజేపీ అక్కడ రెండు ఇంజన్ల గురించి చెప్పటం లేదు. ఎందుకంటే రెండు ఇంజన్లు పని చేస్తున్నా అక్కడ స్థితి ఎలా ఉందో చూశాం. అందువలన దాని కేంద్రీకరణ అంతా హిజాబ్, హలాల్, లవ్ జీహాద్ మీదనే ఉంది. మెజారిటీ హిందువులను మనోభావాలతో సంతుష్టీకరించి ఓటు బ్యాంకును ఏర్పాటు చేసుకోవాలని చూస్తున్నది. ఇటీవల కర్నాటక వచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా మాండ్యలో జరిగిన సభలో మాట్లాడుతూ అయోధ్యలో రామాలయాన్ని నిర్మించిన, కాశీ, కేదారనాథ్, బదరీనాథ్‌లను అభివృద్ధి చేసిన నరేంద్రమోడీ కావాలా? టిప్పు సుల్తాన్ను గొప్పగా చూపిన వారు కావాలో తేల్చుకోవాలని ఓటర్లను కోరారు. ఆ తరువాతే కొనసాగింపుగా రాష్ట్ర నేత నళిన్ లవ్‌జీహాద్ నివారణకు బీజేపీని ఎంచుకోవాలన్నారు.

కర్నాటకలో హిజాబ్ వివాదాన్ని ముందుకు తెచ్చిన తీరుతెన్నులను చూశాం. దాని వలన రాష్ట్ర జీఎస్‌డీపీ పెరగలేదు, ఉపాధి అవకాశాలు రాలేదు, ధరలు తగ్గలేదు గానీ జనాల బుర్రలు ఖరాబు చేశారు. వచ్చే ఎన్నికల్లో దానిపని అది చేస్తుంది. ప్రభుత్వ హిజాబ్ నిషేధాన్ని హైకోర్టు సమర్థించింది. దాని మీద సుప్రీం కోర్టులో అప్పీల్‌కు వెళ్లగా గతేడాది అక్టోబరులో ఇద్దరు సభ్యుల బెంచ్‌లో ఒకరు సమర్థించగా మరొకరు తిరస్కరించటంతో అది పెద్ద డివిజన్ బెంచ్‌కు వెళ్లింది. దాని మీద తీర్పు వచ్చే వరకు నిషేధం కొనసాగుతుంది. ఈలోగా అసెంబ్లీ ఎన్నికలు ముగుస్తాయి. హిజాబ్ వివాదం కొనసాగింపుగా హలాల్‌ను ముందుకు తెచ్చారు. ప్రతిపక్షంలో ఉన్న వారు అధికార పక్షం అంగీకరించకపోతే కొన్ని అంశాలపై ప్రయివేటు బిల్లులు పెట్టటం, వాటి మీద జనంలో చర్చ రేపటం తెలిసిందే. కానీ అధికారంలో ఉన్న పార్టీకి చెందిన వారు ప్రయివేటు బిల్లులు పెట్టటం ఏమిటి? అదీ అలాంటిదే. ఒక పెద్ద నాటకం, దానిలో భాగంగానే బీజేపీ ఎంఎల్‌సి రవి కుమార్ హలాల్ ధృవీకరణ పత్రాల జారీ మీద ఒక బిల్లును పెడతానని ప్రకటించారు. ముస్లిం సంస్థలు హలాల్ పత్రాల జారీకి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఒక నిర్ణీత అధికార వ్యవస్థను ఏర్పాటు చేసేంత వరకు ముస్లిం సంస్థలు ధృవీకరణ పత్రాల జారీ నిలిపివేయాలని కోరనున్నట్లు వార్తలు. దీని గురించి ఇంతకు ముందు రవికుమార్ గవర్నర్‌కు లేఖ రాశారు. ప్రభుత్వమే హలాల్ పత్రాలను జారీ చేస్తే ఖజానాకు ఐదువేల కోట్ల మేరకు రాబడి వస్తుందని దానిలో పేర్కొన్నట్లు వార్తలు. మరొకవైపు హలాల్ మాంస ఉత్పత్తులను బహిష్కరించాలని అనేక హిందూత్వ సంస్థలు పిలుపునిచ్చాయి. సర్టిఫికెట్ల జారీ మీద నిషేధం వేరు, హలాల్ మాంసం మీద నిషేధం వేరు అన్న సంగతి తెలిసిందే. బీజేపీ ప్రజాప్రతినిధి సర్టిఫికెట్ల మీద నిషేధం పెట్టాలని కోరుతుండగా, సంఘ్ పరివార్ తెరవెనుక ఉండి నడిపిస్తున్న సంస్థలు అసలు మాంసాన్నే నిషేధించాలని రోడ్లకు ఎక్కుతున్నాయి. దీంతో కొన్ని పత్రికల్లో హలాల్ మాంసం మీద నిషేధం విధించే దిశగా కర్నాటక బీజేపీ సర్కార్ ఉన్నట్లు వార్తలు ఇచ్చాయి. అవన్నీ బీజేపీకి కొమ్ముకాసేవే కనుక అంతరంగం ఎరగకుండా అలా రాసినట్లు భావించలేం. పోనీ వాటిని ప్రభుత్వం స్పష్టంగా ఖండించిందా అంటే అదీ లేదు, అందుకనే అనేక అనుమానాలు తలెత్తాయి.

నిజానికి ఇది మనోభావాలతో ఆడుకొనే దుష్ట ఎత్తుగడ తప్ప మరొకటి కాదు. ప్రతి మతానికి కొన్ని క్రతువులు ఉన్నాయి. ఇస్లాం ఆచారాలు, నిబంధనల ప్రకారం తయారు చేసిన ఆహారం మాత్రమే తినాలని, అలా లేనిదాన్ని తినకూడదని ఆ మతంలో నిషేధించారు. అందుకే ఇది తినవచ్చు అని చెప్పేందుకు గాను హలాల్ ధృవీకరణ పత్రం ఉందని ఉత్పత్తుల మీద ముద్రిస్తున్నారు. అరబ్బు దేశాలలో హలాల్ పత్రాల జారీకి చట్టబద్ధమైన సంస్థలు ఉంటాయి. మన దేశంలో అలాంటివి లేవు. హలాల్ సర్టిఫికెట్, మతం పేరుతో వసూలు చేస్తున్న పెద్ద మొత్తాలను విద్రోహ కార్యకలాపాలకు వినియోగిస్తున్నారంటూ హిందూ జనజాగృతి సమితి (హెచ్‌జెఎస్) పేరుతో ఉన్న సంస్థ ప్రతినిధులు ఆరోపణలు చేస్తున్నారు. ఇస్లాం మత ఆచారం ప్రకారం తయారైన ఉత్పత్తులను తినాలా లేదా అన్నది ఇతర మతస్థులు ఎవరికి వారు నిర్ణయించుకోవచ్చు. దాని మీద బలవంతం ఏమీ లేదు. కానీ దీన్ని కూడా వివాదం చేశారు. గతంలో మాంసం మీద మాత్రమే అలాంటి సర్టిఫికెట్ ఉండేదని, ఇప్పుడు అనేక ఉత్పత్తులకు వాటిని జారీ చేస్తున్నారన్నది బీజేపీ, హిందూత్వ శక్తుల దుగ్ధ. హలాల్ చేసినట్లు తాము చెప్పిందే తినాలి. లేనిది తినకూడదని ఇస్లామిక్ మతం చెబుతున్నది. దాన్ని అనుకరిస్తున్న లేదా అనుసరిస్తున్న కాషాయ దళాలు హలాల్ మాంసం తినకూడదని, అమ్మకూడదని చెబుతున్నాయి. ఒకే నాణానికి బొమ్మ బొరుసూ అంటే ఇదే కదా!

-ఎం. శారద



ప్రస్తుతం ఎన్నో రంగాల్లో మహిళలు తమ సత్తా చాటుకుంటున్నారు. తాము లేని రంగమంటూ లేదని నిరూపించుకుంటున్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేస్తున్నారు. అయితే రజనీ పండిట్ సమస్యల పరిష్కారమే తన కెరీర్‌గా ఎంచుకున్నారు. సాధారణంగా డిటెక్టివ్ రంగంలో మహిళల సంఖ్య చాలా తక్కువ. కాలేజీలో ఉన్నప్పుడు అనుకోకుండా ఈ వృత్తిలోకి ప్రవేశించారు. 1980ల ప్రారంభంలో డిటెక్టివ్‌గా మారారు. మొట్టమొదటి మహిళా డిటెక్టివ్‌గా చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం ఈ రంగంలో ఈమెకు 30 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. సుమారు 80,000 కేసులను పరిష్కరించిన ఆమె ఈ రంగంలోనూ ఎక్కువ మంది మహిళలు అవసరమంటూ ఎన్నో విషయాలను మనతో పంచుకుంటున్నారు.

మొట్టమొదటి మహిళా డిటెక్టివ్

రజనీ పండిట్ అనుకోకుండా డిటెక్టివ్‌గా మారారు. సహాయకారిగా ఉండటం, సరిహద్దులను అధిగమించడం మధ్య రేఖలు అస్పష్టంగా ఉన్న సమయంలో ఆమె ఈ రంగంలోకి అడుగుపెట్టారు. భారతదేశపు మొట్టమొదటి మహిళా డిటెక్టివ్‌గా కీర్తి ఘడించిన రజనీ 80,000 కంటే ఎక్కువ కేసులతో తన కెరీర్‌లో 30 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసారు.

ఏజెన్సీకి పునాది వేశారు

ప్రారంభంలో 'ఈ అమ్మాయి తన సొంత వ్యాపారాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదు' అనే విషయాన్ని ఎక్కువమంది చర్చించేవారు. కానీ 80ల ప్రారంభంలో అది ఆమెకు మంచి మలుపుగా తిరిగింది. విజయవంతమైన ప్రైవేట్ డిటెక్టివ్ ఏజెన్సీకి పునాది వేసింది. "కాలేజీలో నాతో చదువుతున్న ఒక అమ్మాయి ప్రవర్తనను నేను నిశితంగా గమనించాను. ఆమె ధూమపానం, మద్యపానం చేస్తూ తరగతులకు రాకుండా చెడు సహవాసంలో ఉండేది. నేను కాలేజీ ఆఫీసు క్లర్క్ నుండి ఆమె అడ్రెస్ తీసుకున్నాను. వాళ్ళ ఇంటికి వెళ్లి ఆమె గురించి ఆమె తల్లిదండ్రులకు చెప్పాను" అని రజనీ అప్పటి రోజులు గుర్తు చేసుకున్నారు.

కాలేజీలోనే మొదలయింది

ఆ అమ్మాయి జీవితం పట్ల ఆందోళనతో అలా చేశానని, తన రహస్యాలను మీకు చెప్పడం కాస్త ఇబ్బందిగా ఉందని అంటే ఆమె తల్లిదండ్రులు సమాచారం ఇచ్చినందుకు రజనీకి కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో ఆమె బుర్ఖా ధరించి ఒక వ్యక్తిని అనుసరించిన మరొక సంఘటనను ఆమె గుర్తుచేసుకుంది. అతని భార్య నిరంతరం డబ్బు పోగొట్టుకుంటున్నట్లు ఫిర్యాదు చేసింది. "అతను ఎక్కువగా మద్యం తాగడం, జూదం ఆడటాన్ని నేను గమనించాను. కానీ ఇంటికి వచ్చి తన వ్యాపారంలో నష్టాలు వస్తున్నాయని భార్యకు చెప్పేవాడు. నేను ఆమెకు అసలు నిజం చెప్పిన తర్వాత వ్యాపారాన్ని ఆమె చూసుకోవడం మొదలుపెట్టింది. అంతేకాదు వ్యాపారాన్ని బాగు చేయడం ప్రారంభించింది. ఆ కుటుంబం పేదరికం నుండి రక్షించబడింది" ఆమె చెప్పారు.

ఎన్నో కేసులు పరిష్కరించారు

వివాహమైన వెంటనే తన భర్త గురించి ఒక అనామక లేఖను అందుకున్న ఒక మహిళకు సంబంధించిన ఒక



కేసును పరిష్కరించిన తర్వాత కీర్తి కాల్ వచ్చింది. వెంటనే రజనీ ఆమె గ్రామాన్ని సందర్శించి, అతనికి మరో కుటుంబం ఉన్నట్టు గుర్తించారు. అలాగే ఎవ్వరూ ఇంట్లో లేనపుడు కొడుకే డూప్లికేట్ కీతో లోపలికి ప్రవేశించి, ఇంట్లో ఖరీదైన వస్తువులను తన స్నేహితుల సహాయంతో దొంగలించిన కుటుంబ దొంగతనం కేసును కూడా ఆమె పరిష్కరించారు.

మేమేం తక్కువ కాదు

ఆమె గురించి వార్తాపత్రికలలో విపరీతంగా రాయడం మొదలయింది. దాంతో ఆమె గురించిన వార్తలు విస్తృతంగా వ్యాపించాయి. ఆమెను 'లేడీ షెర్లాక్", "లేడీ జేమ్స్ బాండ్" అని పిలిచేవారు. అయితే ఆ వ్యక్తులు ఎవరో ఆమెకు తెలియలేదు. "వారు ప్రసిద్ధ కల్పిత డిటెక్టివ్‌లు అని అర్థం చేసుకోవడానికి నేను వారి గురించి చదవవలసి వచ్చింది" అంటూ ఆమె నవ్వుతూ చెప్పారు. 1989 నాటికి ఆమె అందరికీ తెలిసిన వ్యక్తి. 'హమ్ కిసీ సే కమ్ నహీన్' షోలో దూరదర్శన్‌కి రజనీ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇది ఆమెకు దేశం నలుమూలల నుండి కీర్తిని తెచ్చిపెట్టింది. అంతేకాదు కేసులు వెల్లువెత్తాయి.

కష్టతరమైన కేసులు

ముంబైలోని శివాజీ పార్క్‌లో రజనీ డిటెక్టివ్ ఏజెన్సీ కార్యాలయాన్ని స్థాపించారు. ప్రారంభంలో ఆమెకు ఎలాంటి కేసులు తీసుకోవాలో, ఎంత వసూలు చేయాలో తెలియదు. అయితే డిటెక్టివ్‌గా ఉండటం వల్లే తనకు కోత విధించారని ఆమెకు తెలుసు. "అనుభవ హీ మేరా భగవాన్ హై (అనుభవమే నా దేవుడు)" అని ఆమె చెప్పారు. ఆమె తన సొంత ఆలోచనలతో ప్రతి కేసును సంప్రదిస్తూ తన కెరీర్‌ను నిర్వహించడం నేర్చుకున్నట్టు చెప్పారు. తన కష్టతరమైన కేసులలో ఒకదాన్ని గురించి చెబుతూ తన భర్త, కొడుకును హత్య చేసినట్టు అనుమానించబడిన ఒక మహిళ ఇంటికి సహాయంగా రహస్యంగా వెళ్ళవలసి వచ్చింది. ఆమె విభిన్న పాత్రలు పోషించ వలసి వచ్చింది. రెండు సంవత్సరాల పాటు ఒంటరి పోరాటమే చేసింది. ప్రస్తుతం ఆమెతో 20 మంది ఉన్నారు. రజనీ పనిలో బ్యాక్‌గ్రౌండ్ చెక్‌లు, ఆర్థిక



మోసం, ఉద్యోగానికి ముందు, తర్వాత తనిఖీలు, వ్యక్తిగత విచారణ (తప్పిపోయిన వ్యక్తులను గుర్తించడం, విడాకుల కేసులు) ఇలాంటివి ఎన్నో ఉన్నాయి. మీ ఆత్మరక్షణ విషయంలో ఏమైనా శిక్షణ తీసుకున్నారా అని అడిగితే ఆమె నవ్వుకున్నారు.



ఆమెను అరెస్టు చేశారు

"మనుషులు తుపాకులతో తిరుగుతుంటే ఆత్మరక్షణ వల్ల ఉపయోగం ఏమిటి. నాకు మన్ కి హిమత్ (మనసుపై అత్యంత విశ్వాసం) ఉంది" అని ఆమె చెప్పింది. ప్రైవేట్ డిటెక్టింగ్ అనేది భారతదేశంలో చాలా వరకు అసంఘటిత రంగం. దానిని కవర్ చేసే ప్రత్యేకత లేదు. 2018లో రజనీ అరెస్టయ్యారు. కాల్ డేటా రికార్డులను (CDR) అక్రమంగా పొందారని ఆరోపించారు. "నేను చాలా బాగా పని చేస్తున్నందున గుర్తించబడ్డాను" అని ఆమె ఆ వివాదం గురించి చెప్పారు. "డిటెక్టివ్ అసోసియేషన్ ఉన్నప్పటికీ రక్షణ లేదు. సహాయం చేయడానికి ఎవరూ లేరని బాధపడను" అంటారు ఆమె.

మహిళలు చాలా అవసరం

పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి జాబ్ ఆఫర్స్‌తో పాటు తనకు చాలా సంవత్సరాలుగా గౌరవం లభించిందని రజనీ చెప్పారు. కానీ ఆమె తనంతట తానుగా పని చేయడంలోని థ్రిల్‌ని ఇష్టపడుతున్నారు. ఓర్పు, ఆత్మవిశ్వాసం, విచక్షణ, తెలివితేటలు, త్వరగా ఆలోచించడం అనేవి మంచి డిటెక్టివ్‌కి ఉండే ఐదు లక్షణాలు. "ఈ వృత్తిలో మాకు ఎక్కువ మంది మహిళలు అవసరం. మహిళలు వివేకం, ఏకాగ్రతతో మంచి డిటెక్టివ్‌లను తయారు చేస్తారు" అంటూ ఆమె తన మాటలు ముగించారు.

హడావుడి పడుతున్నారా..?



పండగ సమీపిస్తోంది. శుభ్రత విషయంలో హడావుడి పడుతున్నారా? అయితే ఈ చిట్కాలు పాటించేయండి. ఇల్లు ప్రశాంతంగా శుభ్రం చేసుకోండి.

- ఒక్కరోజులోనే ఇల్లంతా పూర్తి చేసేయాలన్న తొందరొద్దు. అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి ప్లాన్ చేసుకోండి. ముందు డోర్‌మ్యాట్‌లు, కర్టెన్లు వంటివి తీసి ఉతికేయండి. తర్వాత ప్రతి గదిలోనూ వాడనివీ, పడేయాల్సిన వాటిని తీసేయండి. తేలిగ్గా పూర్తవుతుంది కాబట్టి, లివింగ్ రూమ్ నుంచి ప్రారంభించేయండి. శుభ్రత ఎప్పుడూ పైనుంచి కింది వైపునకు సాగేలా చూడండి.
- ఆ తర్వాత బాత్‌రూమ్‌ల అరలు సర్దేయండి. ఇక గచ్చు కడగడానికి ఉపయోగించే సహజ లేదా మార్కెట్‌లో దొరికే ఉత్పత్తులను వేసి అలా కొద్దిసేపు ఉంచండి. తర్వాత పడకగదిలోకి వెళ్లండి. అన్నీ ఒకేసారి తీసి తుడిచి ఆపై సర్దేద్దామన్న ధోరణి వద్దు. ఒక్కో అరనీ శుభ్రం చేసుకుంటూ వెళ్లండి. మొత్తం అయ్యాక మార్చాలనుకున్నవి ఏమైనా ఉన్నాయేమో చూసుకొని మార్చేస్తే సరి. ఇదంతా అయ్యాక బాత్రూమ్‌లని కడిగేస్తే త్వరగా మరకలు వదులుతాయి.
- అనవసరంగా ఉన్నవీ, పెద్దగా వాడని వాటిని ఓ సంచి లేదా అట్టపెట్టెలో పెట్టేయండి. ఎవరికైనా ఇచ్చేయొచ్చు. అలా కాకుండా పక్కన పెట్టేసుకుంటూ వెళితే వాటిని తీయడం మరో పనవుతుంది.
- ఇక చివరగా వంటగది. ముందు శుభ్రం చేసినా పండగ ముందు రోజు రాత్రి ఎలాగూ శుభ్రం చేయాలి. దీంతో ఒకే పని రెండు సార్లు చేసినట్టు. కాబట్టి, దీనికి చివర్లో ప్రాధాన్యమివ్వాలి. ఎలక్ట్రానిక్ పరికరాలను ముందు శుభ్రం చేసి, ఆపై అరల్లోకి వెళ్లండి. పెద్ద వంటలకు అవసరమయ్యే పాత్రలను కడిగి పెట్టుకోవాలి. మిగతా వాటిని పాత వస్త్రంతో తుడిస్తే సరిపోతుంది. అలమరాలన్నీ పూర్తయ్యాక స్టవ్, బండపై దృష్టిపెడితే శుభ్రత పూర్తయినట్టే.
- మైక్రోఫైబర్ వస్త్రాలను ఎంచుకుంటే దులిపేటప్పుడు దుమ్ము ఒళ్లంతా పడటం, అలర్జీల బాధ ఉండదు. పదే పదే నేలను తుడవాల్సిన పనీ ఉండదు.

ఇట్ల చేద్దాం



కొన్ని గులాబీ రేకులు తీసుకొని పచ్చిపాలలో కొన్ని గంటలపాటు నానబెట్టాలి. తర్వాత వాటిని మెత్తని ముద్దలా చేసుకోవాలి. లిప్ బామ్‌కి బదులుగా ఈ మిశ్రమాన్ని ఉపయోగించుకోవచ్చు. రోజులో మూడు నుంచి నాలుగుసార్లు ఈ గులాబీ పేస్ట్‌ని అప్లై చేసుకోవడం ద్వారా పెదవుల మృదుత్వాన్ని కాపాడుకోవచ్చు. అంతేకాకుండా పెదవులు గులాబీ రంగుని సైతం సంతరించుకుంటాయి.

రవాణా రంగ కార్మికుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమం

మతంలేదు, కులంలేదు కార్మికులందరిదీ ఒకే సమస్య

- రవాణా కార్మికుల ఇండ్లల్లోనే బస, భోజనం, టిఫిన్
- రోడ్డు మీదే కాదు.. వారి ఇండ్లల్లోనూ దుర్భర పరిస్థితులే
- 24 జిల్లాలు..49 పట్టణాలు.. 2,780 కిలో మీటర్ల సంఘర్ష యాత్ర
- నవతెలంగాణకు సంఘర్ష యాత్ర అనుభవాలను వెల్లడించిన.. ఆల్‌ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య

ముఖాముఖి

రవాణా రంగ కార్మికులకు కులంలేదు. మతంలేదు. ప్రాంతమూలేదు. కార్మికులందరిదీ ఒకే సమస్య. ప్రభుత్వ, ప్రయివేట్ రవాణా రంగంలో ఆటో, జీపు, కారు, ట్రాలీ, టాక్సీ, బస్సు, లారీ, డీసీఎం ఇలా వస్తువులు, మనుషుల్ని చేరవేసే వాహన డ్రైవర్లు దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారు. రోడ్డు మీది కష్టాలే కాదు ఇంట్లోకెళ్లి పరిశీలిస్తే కడు పేదరికం, ఉన్నంతలో సర్దుపోయే కుటుంబాల పరిస్థితి కడుదయనీయం. రోజంతా పనిచేస్తే వచ్చే ఆదాయం పిల్లల ఫీజులు, వైద్య ఖర్చులు, ఇంటి అద్దెలు, పెనాల్టీలు, చలాన్స్, టోల్ ఫీజులకే సరిపోతుంది. పైగా మోటార్ వాహన చట్టం-2019 వచ్చాక జీవనోపాధి ప్రశ్నార్థకమైంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 20 లక్షల మంది రవాణా రంగ కార్మికుల్ని ఐక్యం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర అనుభవాలను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధితో పంచుకున్నారు.



రవాణా రంగ కార్మికుల్ని సంఘటితం చేయడంతో పాటు మూడు ప్రధాన అంశాలపై సంఘర్ష యాత్ర చేపట్టాం. రవాణా రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని బలోపేతం చేయడం, మోటార్ వాహన చట్టం 2019ని సవరించడమనే మూడు కీలకాంశాలున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల రవాణా రంగ కార్మికులు వీధిన పడుతున్నారు. వీరందరినీ ఐక్యం చేసి సమస్యలపై దేశవ్యాప్తంగా ఉద్యమం నిర్మించే క్రమంలోనే రాష్ట్రంలో సంఘర్ష యాత్ర చేపట్టాం.

సంఘర్ష యాత్ర ఎక్కడెక్కడ జరిగింది?

రవాణా కార్మికుల సంఘర్ష యాత్రలో నాతో పాటు ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్‌రావు, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్‌తో పాటు ఆయా జిల్లాల్లో స్థానిక నాయకత్వం పాల్గొంది.

ఈ నెల 3న ఖమ్మం జిల్లాలో ప్రారంభమైన యాత్ర 11న సంగారెడ్డి పట్టణంలో ముగిసింది. 9 రోజుల పాటు 24 జిల్లాల్లో యాత్ర సాగింది. ఈ సందర్భంగా 49 పట్టణాల్లో వందలాది కార్మికుల అడ్డాల్లో పర్యటిస్తూ 2780 కిలో మీటర్లు యాత్ర సాగింది.

యాత్రలో ఏయే కార్మికుల్ని కలిశారు. వారి సమస్యలేమిటీ?

యాత్ర సందర్భంగా రవాణా రంగంలో ఉన్న ఆటో, ట్రాలీ, డీసీఎం, కారు, జీపు, టాక్సీ, ప్రయివేట్ బస్సులు, ఆర్టీసీ అద్దె బస్సులు, స్కూల్, కళాశాల బస్సుల వంటి వివిధ రకాల వాహన కార్మికుల్ని కలిశాం. యాత్ర ద్వారా వారిని స్వయంగా కలిసి సమస్యల్ని అడిగి తెలుసుకున్నాం. వారిని అడ్డాల్లో కలుసుకోవడమే కాకుండా వారింట్లో బస చేశాం. మొత్తం రవాణా రంగం కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందనేది యాత్ర ద్వారా అర్థమైంది. పిల్లల చదువుల కోసం ఫీజులు కట్టడం, వైద్యం ఖర్చులు, ఇంటి అద్దెలు, పెరిగిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరల భారాలు, రోడ్లపై పెనాల్టీలు, చలాన్స్, టోల్ ఫీజుల వంటి ఖర్చులతో రవాణా కార్మికుల జీవన పరిస్థితులు అధ్వాన్నంగా మారాయి. వీరి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించడంలేదు. అందుకే కార్మికులు సంక్షేమ బోర్డు, పెనాల్టీలు, చలాన్లు, అడ్డాల సమస్యలపై పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

యాత్ర బృందానికి ఎలాంటి అనుభవాలు వచ్చాయి

సంఘర్ష యాత్ర సాగిన పలు ప్రాంతాల్లో వివిధ రకాల రవాణా కార్మికుల ఇండ్లకు వెళ్లే అవకాశం వచ్చింది. యాత్ర బృందం వెళ్లిన సందర్భంలో రవాణా కార్మికుల కుటుంబాలు చూపిన ఆప్యాయత ఎంతో తృప్తినిచ్చింది. వారిండ్లల్లోనే భోజనం, టిఫిన్ తిన్నాం. ఈ తమకు ఉన్నా లేకున్నా ఇంటికి వచ్చే అతిథులకు పెట్టాలనే తాపత్రయం కనిపించింది. ఎక్కువ మందికి సొంత ఇండ్లు లేవనేది గుర్తించాం. మేం కలిసిన వాళ్లల్లో హిందువులు, క్రిష్టియన్లు, ముస్లీంలున్నారు. వాళ్లల్లో కులం, మతం అనే భావన ఎక్కడా కనిపించలేదు. భద్రాచలంలో ఓ కిరాయి ఇంట్లో ఉంటున్న కారు డ్రైవర్ గోపి కిరాణం షాప్ పెట్టి నష్టపోయి కారు నడుపుతున్నాడు. వైశ్యుడైన గోపి శవపేటికల్ని కూడా నడుపుతూ పేదలకు ఉచితంగా, డబ్బున్న వాళ్లకు కిరాయికిస్తున్నాడు. రాంరెడ్డి అనే ఆటో డ్రైవర్ ఇంట్లో టిఫిన్ చేశాం. మెదక్‌లో సౌకత్ అలీది పెద్ద కుటుంబం. వాళ్లుండే ఇల్లు పేదదే కానీ.. వారి మనసు ఎంతో గొప్పది. ఆర్టీసీ డ్రైవర్ బాబు క్రిష్టియన్ అతని ఇంటికీ వెళ్లాం. మిధాని వద్ద ఫుట్‌పాత్ మీద గుడిసెలో ఉండే గిరిజన కార్మికుడి ఇంటికెళ్లాం. అంబేద్కర్‌నగర్ చెత్త బండితోలే కార్మికుడి ఇంట్లోనూ తిన్నాం. ఇలా యాత్రలో అనేక ప్రాంతాలు, కులాలు, మతాలకు చెందిన రవాణా కార్మికుల ఇండ్లల్లో తినడం, బస చేయడం ద్వారా వారి కుటుంబ స్థితిగతులు అర్థం చేసుకోగలిగాం. వారందరిలోనూ మతం, కులం అనే భావన కనిపించలేదు. తామంతా కార్మికులమనే చాటారు.

యాత్రకు కలిసొచ్చిన యూనియన్లు ఏవీ

అన్ని జిల్లాల్లోనూ యాత్రకు ఇతర యూనియన్లు ఘనంగా స్వాగతం పలికాయి. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ వంటి పెద్ద సంఘాలు మాకు స్వాగతం పలికాయి. ఆర్టీసీలో మజ్దూర్ యూనియన్ నాయకులు సైతం యాత్ర బృందాన్ని కలిశారు. వేతన ఒప్పందాలు అమలు గురించి మేం ఏమీ చేయలేకపోతున్నామనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఐక్య పోరాటాల్లో కలిసొస్తామన్నారు. చాలా చోట్ల జైశ్రీరాం ఆటో యూనియన్, జాంబవ ఆటో యూనియన్, లక్ష్మీనరసింహ ఆటో యూనియన్ పేర్లతో ఉన్న కార్మికులు మాకు ఘనంగా స్వాగతం పలికారు. ఆ యూనియన్లలో ముస్లీంలు, హిందువులు, క్రిష్టియన్లు కూడా నాయకులుగా ఉన్నారు. వారెవరిలోనూ మత, కుల బేధాలు కలిపించలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో కందూరు గ్రామంలో 400 మంది లారీ డ్రైవర్లున్నారు. అంతా ఒకే ఊరిలో ఉన్నా సమస్యలపై ఒక్కటిగా లేరు. వారిండ్లల్లోనూ టిఫిన్ చేశాం. సీఐటీయూ ఆధ్వర్యంలో సమస్యలపై ఐక్యంగా పోరాడుదామని చెప్పాం.

మోటార్ వాహన చట్టం 2019 రద్దు కోసం ఏం చేయబోతున్నారు

మోడీ తెచ్చిన మోటార్ వాహన చట్టం 2019 పక్కా కార్పొరేట్లకు లాభం చేకూర్చేది. ఆ చట్టం వల్ల రవాణా రంగంలోని కార్మికులందరికీ ఉపాధి లేకుండా పోతుంది. ఆ చట్టాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టబోతున్నాం. అందుకే రాష్ట్రంలో సంఘర్ష యాత్ర చేశాం. ఇలాంటి యాత్రలో దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ జరుగుతున్నాయి. రాబోయే కాలంలో రవాణా రంగంలోని కార్మికులు సంఘటితంగా కదిలి దేశవ్యాప్తంగా సమరశీలంగా ఉద్యమించనున్నారు.

సక్సెస్ కాదనే...?

(మొదటిపేజీ తరువాయి)

పెట్టడం, హ్యాష్‌ట్యాగ్‌లు చేయడం చర్చనీయాంశమైంది. ఇప్పుడూ అలాగే జరిగే అవకాశం ఉందని బీజేపీ భావించింది. వాస్తవానికి 19న జరిగే బహిరంగ సభలో మాజీ ఎంపీ పొంగులేటి బీజేపీలో చేరుతారనే ప్రచారం జోరుగా సాగింది. అలర్ట్ అయిన బీఆర్ఎస్..ఆయన పోవడం వల్ల జరిగే నష్టాన్ని వీలైనంతమేరకు తక్కువ చేసే చర్యలకు పూనుకున్నది. అందులో భాగంగానే హరీశ్‌రావు, ఇతర ముఖ్యనేతలను రంగంలోకి దింపింది. 18న ఖమ్మంలో ఏకంగా బీఆర్ఎస్ ఆవిర్భావ సభనే పెట్టింది. లక్షలాది మందిని తరలించే ఏర్పాట్లలోనూ మునిగిపోయింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సభ సక్సెస్ అయ్యి మోడీ సభకు జనం అంతగా రాకపోతే పార్టీకి నష్టమని బీజేపీ భావించింది. సభ వాయిదాకు ఆర్ఎస్ఎస్ ఆదేశాలు కూడా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. క్షేత్రస్థాయిలో బలపడ కుండా బహిరంగ సభలు పెట్టడం వల్ల ఉపయోగముం డదని హెచ్చరించినట్టు తెలిసింది. ముందు బూత్‌స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. అందులో భాగంగానే ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునిల్ బన్సల్ హైదరాబాద్‌లోనే పాగా లోక్‌సభ నియోజకవర్గ ప్రభారీలు, కన్వీనర్లు, జాయింట్ కన్వీనర్లు, జిల్లా అధ్యక్షులతో భేటీ అయ్యారు. రాబోయే రెండు నెలల్లో గ్రామాల్లోకి వ్యూహాత్మకంగా ఎలా వెళ్లాలనే విషయంపై దిశానిర్దేశం చేశారు. ఇంకోవైపు బిజీ షెడ్యూల్ వల్లనే ప్రధాని పర్యటన రద్దయిందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం మీద లోగుట్టు పెరుమాండ్లకే ఎరుక.

నేటినుంచి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

(మొదటిపేజీ తరువాయి)

బాధితుల న్యాయం చేయడం కోసం భవిష్యత్తులో టీఎస్‌యూటీఎఫ్ స్వతంత్రంగా, యూఎస్‌పీసీ నేతృత్వంలో ఐక్య ఉద్యమాలు శ్రీకారం చుట్టనుంది. ప్రభుత్వ స్కూళ్ల పరిరక్షణ, మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఈ మహాసభల్లో చర్చించనున్నారు. విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలపై రెండురోజులపాటు చర్చించిన వివిధ అంశాలపై నిర్దిష్ట ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తారు.

ఉపాధి కూలీలకు సంక్షేమ బోర్డు

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం అమలుజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలన్నీ వీరికి వర్తిస్తాయి. పెన్షన్లు, ప్రభుత్వం నుంచి విద్యా సాయం, వైద్య సహాయం, కుటుంబ పెన్షన్లు...మొదలైనవి అర్హులైన కార్మికులందరికీ అందుతాయి. సంక్షేమబోర్డు ఛైర్మెన్‌గా నరేగా కార్మికుల యూనియన్ (సీఐటీయూ అనుబంధం) నాయకుడు ఎస్.రాజేంద్రన్‌ను నియమించింది. "ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సంక్షేమ బోర్డును ప్రభుత్వం ఏర్పాటుచేసింది. సంక్షేమ కార్యక్రమాల్ని కార్మికులకు మరింత చేరువచేసేందుకే బోర్డును ఏర్పాటుచేశా"మని చెప్పారు. 60ఏండ్లు పూర్తిచేసుకున్న కార్మికులకు పెన్షన్లు పొందుతారు. ప్రమాదవశాత్తు కార్మికుడు మరణిస్తే, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి నగదు సాయం అందుతుంది. మహిళా కార్మికులకు మరిన్ని అదనపు ప్రయోజనాలు అందజేయబోతున్నామని ప్రభుత్వం ప్రకటించింది. ఉపాధి హామీ చట్టం కింద అమలవుతున్న నరేగా పథకం, అయ్యాన్‌కలి అర్బన్ ఎంప్లాయ్‌మేంట్ గ్యారెంటీ పథకంలో రిజిష్టర్ అయిన కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ప్రయోజనాలు అందుతాయని ఎల్‌డీఎఫ్-1 ప్రభుత్వం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. సంక్షేమ బోర్డు ఏర్పాటుచేస్తున్నామని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం గతంలో అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టింది. కోవిడ్-19 సంక్షోభంతో బోర్డు ఏర్పాటు ఆలస్యమైందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

22న హైదరాబాద్‌కు చేగువేరా కుమార్తె

- ఘనస్వాగతం పలకాలి : నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

క్యూబా పోరాట యోధుడు చేగువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా, ఆయన మనవరాలు ప్రొఫెసర్ ఎస్తిఫోనియా గువేరాలు భారత్‌లో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా ఈనెల 22న హైదరాబాద్‌కు విచ్చేయనున్న వారికి ఘనంగా స్వాగతం పలకాలని నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా నిర్ణయించింది. అదేరోజు రవీంద్ర భారతిలో నిర్వహించే సభలో వారు పాల్గొంటారని తెలిపింది. హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో గురువారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్ అధ్యక్షతన నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా సమావేశాన్ని నిర్వహించారు. డిజి నరసింహారావు (సీపీఐ(ఎం), మల్లు రవి (టీపీసీసీ), శ్రీపతి సతీష్, అనంతరెడ్డి (టీడీపీ), కె గోవర్ధన్ (సీపీఐ(ఎంఎల్)



న్యూడెమోక్రసీ, ఎం హన్మేష్ (సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, జెవి చలపతిరావు (సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, వనం సుధాకర్ (ఎంసీపీఐ(యూ)), ప్రసాద్ (సీపీఐ(ఎంఎల్), రాజేష్ (సీపీఐ (ఎంఎల్) లిబరేషన్), మురహరి (ఎస్‌యూసీఐ(సీ), డాక్టర్ డి సుధాకర్ (ఆప్), కెవిఎల్ (ఐప్సో), కె శివాజీ, ఆర్ గోవింద్ (ఆరెస్పీ), ఎం శ్రీనివాస్ (ఐఎఫ్‌టీయూ) పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబాకు సంఘీభావం తెలపాలని నిర్ణయించామన్నారు. అలైదా గువేరా, ఎస్తిఫోనియా గువేరా ఈనెల 22న ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారని తెలిపారు. అదేరోజు సాయంత్రం నాలుగు గంటలకు రవీంద్రభారతిలో నిర్వహించే సభలో వారు పాల్గొంటారని వివరించారు. అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, క్యూబా విముక్తి కోసం చేగువేరా పోరాటం చేశారని గుర్తు చేశారు. కరోనాతో ప్రపంచ దేశాలు తల్లడిల్లుతున్న తరుణంలో 69 దేశాలకు క్యూబా వైద్య సహాయం అందించిందని చెప్పారు. వైద్యులు, ఔషధాలను పంపిందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్యూబాపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. మతోన్మాద శక్తులు, కార్పొరేట్లు ఏకమై ఒక ఫాసిస్టు తరహా పాలన సాగుతున్న తరుణంలో క్యూబా దేశం ఆచరణ, ఆలోచణ భారత ప్రజలందరికీ అనుసరణీయమన్నారు. చేగువేరా వారసత్వం నుంచి వచ్చిన అలైదా గువేరా, ఎస్తిఫోనియా గువేరా పోరాట పటిమకు, ప్రజాస్వామిక చైతన్యానికి మరింత ప్రేరణ ఇవ్వాల్సిన అవసరముందని చెప్పారు. వారికి సాదరంగా ఆహ్వానం పలుకుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఐప్సో రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్యనాయక్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి పాండురంగాచారి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి వామపక్ష విద్యార్థి,యువజన సంఘాలు



హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈనెల 22న నిర్వహించే విప్లవ యోధుడు చేగువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా, ఆయన మనవరాలు ప్రొఫెసర్ ఎస్తిఫోనియా గువేరాల సభను విజయవంతం చేయాలంటూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు పిలుపునిచ్చాయి. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ ప్రదీప్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి నాగరాజు, టి రవి, ప్రవీణ్ (ఎస్ఎఫ్ఐ), ఆనగంటి వెంకటేష్ (డీవైఎఫ్ఐ), పి లక్ష్మణ్, కె మణికంఠ, రెహమాన్ (ఏఐఎస్ఎఫ్), ధర్మేంద్ర (ఏఐవైఎఫ్), మహేష్, తిరుపతి, శ్రీను (పీడీఎస్‌యూ), జ్వాలా (ఏబీపీఎస్‌యూ), ఆజాద్, రామకృష్ణ (పీడీఎస్‌యూ), వెంకటేష్ (ఏఐడీఎస్ఓ), పరుశురాం (పీడీఎస్‌యూ) పాల్గొన్నారు. అనంతరం వారు ఒక ప్రకటన విడుదల చేశారు.

నవతెలంగాణ

బిజినెస్

కంప్యూటర్ అమ్మకాలు డీలా..!

- క్యూ4లో 28% పతనం
- తయారీ పరిశ్రమపై సంక్షోభం దెబ్బ
- 2023 గడ్డుకాలమే



న్యూఢిల్లీ : ప్రపంచ ఆర్థిక వ్యవస్థల తీరుకు ఇప్పుడు ప్రమాణికంగా భావిస్తున్న పర్సనల్ కంప్యూటర్ల (పీసీ) అమ్మకాలు భారీగా పడిపోతున్నాయి. గతేడాది నాలుగు త్రైమాసికాల్లోనూ వరుసగా విక్రయాలు తగ్గాయని ఐడీసీ, గార్టినర్, కానలిస్ గణంకాలు వెల్లడించాయి. ముఖ్యంగా 2022 డిసెంబర్‌తో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో పీసీ అమ్మకాలు ఏకంగా 28 శాతం తగ్గాయని ఐడీసీ పేర్కొనగా.. 28.5 శాతం క్షీణించాయని గార్టినర్, 29 శాతం పతనమయ్యాయని కానలిస్ వేరు వేరు రిపోర్టుల్లో తెలిపాయి. విండోస్, మాక్‌ఓఎస్, క్రోమె ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా పని చేసే ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్ కంప్యూటర్లను ఇందులో పరిగణలోకి తీసుకున్నట్లు పేర్కొన్నాయి. క్యూ4లో దాదాపు 6.5 కోట్ల యూనిట్ల అమ్మకాలు జరిగాయని ఆయా సంస్థలు అంచనా వేశాయి. ఏడాదికేడాదితో పోల్చితే 2022లో పీసీ అమ్మకాలు 16శాతం క్షీణించి.. 28.62 కోట్ల యూనిట్లుగా నమోదయ్యాయని ఐడీసీ అనలిస్ట్ రియన్ రెయిత్ వెల్లడించారు. 2021లో చరిత్రలో ఎప్పుడూ లేని స్థాయిలో పీసీ అమ్మకాలు జరిగాయన్నారు. కంప్యూటర్ల తయారీలో టాప్ 3 కంపెనీలుగా ఉన్న డెల్ అమ్మకాలు క్యూ4లో 37 శాతం. హెచ్‌పీ విక్రయాల్లో 29 శాతం, లెనోవో అమ్మకాలు 28 శాతం చొప్పున క్షీణించాయి. ఇంత భారీగా తగ్గిపోవడం తాము ఎప్పుడూ చూడలేదని గార్టినర్ పేర్కొంది. 1990 తర్వాత అమ్మకాల్లో ఇంత భారీ పతనం చోటు చేసుకోవడం ఇదే తొలిసారి అని అభిప్రాయపడింది. ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకుంటున్న సంక్షోభ చాయలకు తోడు ఉద్యోగాల తొలగింపు, కొత్త నియామాల్లో పతనం, అధిక ద్రవ్యోల్బణంతో ఖర్చులు పెరగడం తదితర పరిణామాలు పీసీ అమ్మకాలను దెబ్బతీశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ఇన్ఫోసిస్‌కు రూ.6,586 కోట్ల లాభాలు

బెంగళూరు : దేశంలోనే రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ 2022-23 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో నిపుణుల అంచనాలు మించి మెరుగైన ఆర్థిక ఫలితాలు సాధించింది. గడిచిన క్యూ3లో కంపెనీ రెవెన్యూ రికార్డ్ స్థాయిలో 20.2 శాతం పెరిగి రూ.38,318 కోట్లకు చేరింది. ఇంతక్రితం ఏడాది త్రైమాసికంలో 31,867 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. క్రితం క్యూ3లో కంపెనీ నికర లాభాలు 13.4 శాతం వృద్ధితో రూ.6,586 కోట్లకు చేరాయి. ఇదే సమయంలో కొత్తగా 3.3 బిలియన్ డాలర్ల కాంట్రాక్టులను పొందినట్లు తెలిపింది. 2022 డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది మాసాల్లో రూ.9.4 శాతం వృద్ధితో రూ.17,967 కోట్ల నికర లాభాలు సాధించినట్లు వెల్లడించింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో రూ.16,425 కోట్ల లాభాలు ఆర్జించింది. గురువారం బీఎస్ఇలో ఇన్ఫోసిస్ షేర్ విలువ 0.62 శాతం పెరిగి రూ.1,480 వద్ద ముగిసింది.

ఈ-కామర్స్ సంస్థలపై సీసీపీఏ ఆగ్రహం

- నాణ్యత ప్రమాణాలపై హెచ్చరిక

న్యూఢిల్లీ : ఈ-కామర్స్ సంస్థలు విక్రయిస్తున్న బొమ్మల నాణ్యతపై కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నాణ్యత మార్క్ లేని బొమ్మలను విక్రయించినందుకు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్‌లకు నోటీసులు జారీ చేశామని సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) చీఫ్ నిధి ఖరే వెల్లడించారు. బీఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా లేని బొమ్మల విక్రయాలపై ఫిర్యాదులు అందాయని తెలిపారు. వీటిపై దేశంలో పలు దుకాణాల్లో దాడులు నిర్వహించామని బీఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ తివారీ తెలిపారు. గత నెలలో 44 చోట్ల నిర్వహించిన దాడుల్లో ప్రధాన రిటైల్ దుకాణాల నుండి 18,600 నాణ్యత లేని బొమ్మలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

మూడో రోజూ మార్కెట్ల నేల చూపులు

ముంబయి : వరుసగా మూడో రోజూ దేశీయ స్టాక్ మార్కెట్లు నేల చూపులు చూశాయి. అంతర్జాతీయంగా పలు సానుకూల పరిణామాలు చోటు చేసుకున్నప్పటికీ గురువారం సెన్సెక్స్, నిఫ్టీలు నష్టాలు చవి చూశాయి. అమ్మకాల ఒత్తిడితో బీఎస్ఈ సెన్సెక్స్ 147 పాయింట్లు లేదా 0.25 శాతం తగ్గి 59,958కి పడిపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 37 పాయింట్లు కోల్పోయి 17,858 వద్ద ముగిసింది. ఎఫ్ఎంసిజి, బ్యాంకింగ్ సూచీలు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలను కొనసాగిస్తున్నారని నిపుణులు అంచనా వేస్తున్నారు. పేటియంలోని 2 కోట్ల షేర్లను యాంట్ ఫైనాన్సియల్ గ్రూపు విక్రయించిదన్న రిపోర్టులతో పేటియం షేర్లు ఓ దశలో ఏకంగా 9 శాతం మేర నష్టపోయి.. తుదకు 6.21 శాతం పతనంతో 543 వద్ద ముగిసింది.

జడ్చర్లలో హెచ్‌పీఎల్ ప్లాంట్

- రూ.210 కోట్లతో వాటర్ హీటర్ల ఉత్పత్తి

హైదరాబాద్ : జడ్చర్లలో వాటర్ హీటర్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్టు హింటాస్టిక్ ప్రయివేటు లిమిటెడ్ (హెచ్‌పీఎల్) తెలిపింది. హింద్‌వేర్ గ్రూపు, అట్లాంటిక్ కంపెనీలు సంయుక్తంగా హెచ్‌పీఎల్‌ను ఏర్పాటుచేశాయి. దాదాపు 5.7 ఎకరాల విస్తీర్ణంలో రూ.210 కోట్ల తొలి పెట్టుబడితో ఏర్పాటుచేసిన ఈ కేంద్రంలో ఆరు లక్షల యూనిట్ల వాటర్ హీటర్లు, హీటింగ్ అప్లయెన్సస్‌ను తయారుచేసే సామర్థ్యం ఉందని హింద్‌వేర్ హోమ్ ఇన్నోవేషన్ లిమిటెడ్ ఛైర్మెన్ సందీప్ సోమానీ తెలిపారు. అట్లాంటిక్ గ్రూపు సీఈఓ పియర్రీ లూయిస్ ఫ్రాన్కోయిస్, భారత్‌లో ఫ్రాన్స్ రాయబార కార్యాలయం ట్రేడ్ కమిషనర్ ఎరిక్ ఫాజోల్‌తో కలిసి సందీప్ సోమానీ మీడియాతో మాట్లాడుతూ.. ఈ తయారీ కేంద్రం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 500 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయన్నారు. ఇది అత్యాధునిక ఇంధన పొదుపు తయారీ యంత్రసామాగ్రి, పునరుత్పాదక విద్యుత్ వనరులను వినియోగించుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హింద్‌వేర్‌కు ఇది 9వ ఫ్యాక్టరీ అని తెలిపారు. కొత్త ప్లాంట్‌లోని ఉత్పత్తుల్లో 30 శాతం ఎగుమతులు ఉండొచ్చన్నారు.

టిఎస్ఎస్‌పిడిసిఎల్‌తో అమెజాన్ పే ఒప్పందం

amazon pay

హైదరాబాద్ :తెలంగాణా సదరన్ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీఎస్ఎస్‌పీడీసీఎల్) వినియోగదారులు తమ విద్యుత్ బిల్లుల చెల్లింపులను ఇకపై అమెజాన్ పేలో చేయవచ్చు. ఇందుకోసం టీఎస్ఎస్‌పీడీసీఎల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు అమెజాన్ పే వెల్లడించింది. ఈ అనుసంధానం ద్వారా ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చని పేర్కొంది. తొలి బిల్లు చెల్లింపునపై క్యాష్‌బ్యాక్, రివార్డ్స్‌ను పొందవచ్చని తెలిపింది.

ఆర్తి జోషికి ఎఫ్ఎల్ఓ హైదరాబాద్ బిజినెస్ అవార్డు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సాంకేతిక రంగంలో మహిళలు, పురుషులతో పోటీ పడుతున్నారు. తామూ పురుషులకు ఏ మాత్రం తీసిపోమని నిరూపిస్తున్నారు. అలాంటి కోవలోకి చెందినదే 450 మందికి పైగా నిపుణులతో బలంగా ఎదిగిన అనలిటిక్స్ డేటా ఇంజనీరింగ్ కంపెనీ మోదక్. మోదక్ సహ వ్యవస్థాపకురాలు ఆర్తి జోషి ఎఫ్ఎల్ఓ హైదరాబాద్ బిజినెస్ అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్ నార్సింగిలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు ఆమెకు అవార్డును అందజేశారు. ఈ అవార్డుకు ఎంపికైన 20 మంది వ్యాపార మహిళల్లో ఆమె ఒకరు. ఈ కార్యక్రమంలో నిటిఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

ముంబయి పర్యటనలో పారిశ్రామికప్రముఖులతో మంత్రి కేటీఆర్ భేటీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పరిశ్రమల శాఖ మంత్రి కే తారక రామారావు శుక్రవారం ముంబయిలో పలువురు పారిశ్రామిక ప్రముఖులతో భేటీ అయ్యారు. టాటా గ్రూప్ ఛైర్మెన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో టాటా కార్పోరేట్ కేంద్ర కార్యాలయం బాంబే హౌస్‌లో సమావేశమై వివిధ వ్యాపార వాణిజ్య అవకాశాలపైన చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి, తమ ప్రభుత్వం అమలు చేస్తున్న అత్యుత్తమ పారిశ్రామిక విధానాలపై మాట్లాడిన మంత్రి కేటీఆర్, టాటా గ్రూపు కార్యకలాపాలను మరింతగా విస్తరించేందుకు ఉన్న అవకాశాలను ఆయా రంగాల వారీగా వివరించారు. వ్యాపార అనుకూల పరిస్థితులు, అవకాశాలను దృష్టిలో ఉంచుకొని టాటా గ్రూపు వివిధ రంగాల్లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కోరారు. టాటా గ్రూపు వివిధ రంగాల్లో చేపట్టనున్న విస్తరణ ప్రణాళికలో రాష్ట్రానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా చంద్రశేఖరన్‌ను కేటీఆర్ కోరారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలో హైదరాబాద్ కేంద్రంగా టాటా గ్రూప్ అద్భుతమైన ప్రగతి సాధిస్తుందని తెలిపిన కేటీఆర్, టీసీఎస్ కార్యకలాపాలను వరంగల్‌కు విస్తరించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో భారీ ప్రణాళికలతో టాటా గ్రూప్ ముందుకెళ్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్స్ పెట్టుబడుల అనుకూల వాతావరణాన్ని వివరించిన కేటీఆర్, ఈ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. విమానయాన రంగంలో టాటా సంస్థ మంచి పురోగతి సాగిస్తున్న నేపథ్యంలో... హైదరాబాదులో ఒక మెయింటనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేటీఆర్ కోరారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో తమ సంస్థ పెద్ద ఎత్తున కార్యకలాపాలను నిర్వహిస్తున్నదని తెలిపిన టాటా ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, కార్యకలాపాలు కొనసాగుతున్న తీరుపట్ల అత్యంత సంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వ్యాపార నిర్వహణ అత్యంత సులువుగా ఉంటుందని తమ సంస్థ అనుభవం నిరూపించిందన్న చంద్రశేఖరన్, భవిష్యత్తులో టాటా కార్యకలాపాల విస్తరణలో కచ్చితంగా తెలంగాణకు కీలకమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. దేశ ఆర్థిక పురోగతి, అంతర్జాతీయ వ్యాపార వాణిజ్య పరిస్థితులు, వివిధ రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాల వంటి అనేక ఇతర అంశాలు ఇరువురి మధ్య చర్చకు వచ్చాయి.

జేయస్ డబ్ల్యు మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ జిందాల్‌తో ఆ సంస్థ కేంద్ర కార్యాలయంలో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఆ సంస్థకు స్టీల్, సిమెంట్ వంటి రంగాల్లో ఉన్న అపార విజయవంతమైన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కేటీఆర్ కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందనీ, అక్కడ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సేయిల్ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. బయ్యారంతో పాటు పక్కనే ఉన్న చత్తీస్ ఘడ్‌లో ఉన్న ఇనుప ఖనిజం నిల్వలను దృష్టిలో ఉంచుకొని అక్కడ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని కేటీఆర్ వివరించారు. జేయస్ డబ్ల్యు వంటి ప్రతిష్టాత్మక సంస్థ బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొస్తే, అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. జిందాల్ గ్రూప్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న విద్య, క్రీడారంగం వంటి ఇతర రంగాల్లోనూ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని జిందాల్‌ని కేటీఆర్ కోరారు. తెలంగాణ ప్రభుత్వం పాలసీల గురించి తమకు అవగాహన ఉన్నదన్న సజ్జన్ జిందాల్, కొన్నేండ్లుగా తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్న ప్రగతి, పెట్టుబడుల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.

అనంతరం హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ మెహతాతో సమావేశమైన కేటీఆర్, తెలంగాణ రాష్ట్రంలో ఎఫ్ఎంసీజీ రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించారు. రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయంతో పాటు అనేక ఇతర ఆర్థిక సూచీలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయనీ, ఆయా రంగాల్లో ప్రజల కొనుగోలు శక్తి పెరిగిన నేపథ్యంలో తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకునేందుకు ఇదే సరైన అవకాశమని కేటీఆర్ తెలిపారు. ఈ రంగంలో ఇతర సంస్థలు పెద్ద ఎత్తున కార్యకలాపాలు నిర్వహిస్తున్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. పామాయిల్ ఉత్పత్తి కోసం ఒక బృహత్తర లక్ష్యాన్ని ఎంచుకున్న తెలంగాణ ప్రభుత్వం, ఆ దిశగా రైతులను చైతన్యపరిచి ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. వంట నూనెల ఉత్పత్తి కోసం హిందుస్థాన్ యూనిలీవర్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని కేటీఆర్ సూచించారు.ఆర్పీజీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అనంత్ గోయంకా తోనూ మంత్రి కేటీఆర్ సమావేశమై, పెట్టుబడులు, రాష్ట్ర ప్రగతిపై చర్చించారు.

యువతకు దిక్సూచి అలిశెట్టి కవిత్వం

- తెలంగాణ సాహితి ఉపాధ్యక్షులు తంగిరాల



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అలిశెట్టి ప్రభాకర్ తెలుగు కవిత్వంలో పరిచయం అక్కరలేని కవి అనీ, ఆయన కవిత్వం యువతకు దిక్సూచి అని తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తంగిరాల చక్రవర్తి అన్నారు. గురువారం తెలంగాణ సాహితి హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నగర ఉపాధ్యక్షులు అనుమూల ప్రభాకరాచారి అధ్యక్షతన సభ నిర్వహించారు. అలిశెట్టి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తంగిరాల చక్రవర్తి మాట్లాడుతూ... కలంతో కవాతు చేసి.. రాశి కన్నా వాసి గొప్పదని నిరూపించిన సాహితీ సూరీడు అలిశెట్టి ప్రభాకర్ అని అన్నారు. తెలంగాణ సాహితి రాష్ట్ర సహాయకార్యదర్శి సలీమ మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధంగా మలిచి తన కవిత్వాన్ని ప్రాణవాయువుగా ప్రపంచంలో నింపేందుకు అలిశెట్టి తపించారని కొనియాడారు. అలాంటి వ్యక్తి సమగ్ర సాహిత్యాన్ని నవతెలంగాణ బుక్ హౌస్ ప్రచురించిందని గుర్తుచేశారు. అనంతరం నగర సహాయ కార్యదర్శి రామకృష్ణ చంద్రమౌళి నిర్వహణలో సంక్రాంతి కవిసమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర నాయకులు శరత్ సుదర్శి, ఎం.రేఖ, ముజాహిద్, పేర్ల రాము, కవులు ఇందిరావెల్ది, రవీంద్ర, శివచరణ్, సుధా, కోదాటి అరుణ, రవీంద్ర, నాగేశ్వరరావు, దేవాదీనం తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీసీలకే పెద్దపీట

- అన్నిస్థానాల్లోనూ పోటీచేస్తాం
- టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సాధారణ ఎన్నికల్లో బీసీలకే తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ చెప్పారు. అదే విధానంతో పార్టీ పున:నిర్మాణం చేయనున్నట్టు ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్‌భవన్‌లో మీడియాతో మాట్లాడారు. తొలుత నాటూ బ్రహ్మణ తరగతికే టికెట్లు ఇస్తామని అన్నారు. ఆయా కుల సంఘాలు ఏకగ్రీవంగా ప్రతిపాదించిన వారికి సైతం పార్టీ టికెట్లు ఇవ్వనున్నట్టు తెలియజేశారు. రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో పోటీచేస్తామని ప్రకటించారు. త్వరలో పార్టీకి చెందిన అన్ని కమిటీలు రద్దు చేస్తామని, పూర్తిస్థాయిలో మళ్లీ పున:నిర్మాణ దిశగా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఫిబ్రవరి రెండోవారంలో నిజామాబాద్‌లో భారీ బహిరంగ జరుగుతుందని అన్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్త బస్సుయాత్ర చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ యాత్ర ఇంటింటికి చేపడతామన్నారు. టీడీపీ బలాన్ని చూసి సీఎం కేసీఆర్‌కు వణుకు పుట్టి ఢిల్లీ సభను ఖమ్మంకు మార్చుకున్నారని వ్యాఖ్యానించారు. ఈనెల 18న ఎన్టీఆర్ వర్ధంతి రాష్ట్ర వ్యాప్తంగా భారీస్థాయిలో నిర్వహించాలని చెప్పారు. పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వివేకానంద బోధనలే టీడీపీ సిద్ధాంతాలని చెప్పారు. స్వామీజీ మార్గంలోనే ఎన్టీఆర్, చంద్రబాబు పరిపాలన సాగిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి టి.జ్యోత్స్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అట్లూరి రామారావు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులకు ఎస్ఎఫ్ఐ ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం అర్ధరాత్రి నుంచే విద్యార్థి సంఘాల నాయకుల ఇండ్లకు వెళ్లి అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీసులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. బుధవారం అర్ధరాత్రి నుంచే వారి ఇండ్లకు వెళ్లి అరెస్ట్ చేసి ఎక్కడో దూరంగా ఉన్న పోలీసు స్టేషన్లకు తరలించారని పేర్కొన్నారు. నిరంతరం విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం వరకే పరిమితం కాకుండా ఆయా జిల్లాల్లో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ స్కాలర్ షిప్‌లు, గురుకులాలు, సంక్షేమ హస్టళ్ల విద్యార్థులకు పెరిగిన ధరలకనుగుణంగా మెస్ ఛార్జీలను పెంచాలని కోరారు. ఆయా డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్నా పట్టించుకోని ప్రభుత్వం సీఎం కేసీఆర్‌ను నిలదీస్తామనే కారణంతో అక్రమంగా అరెస్టులు చేయించిందని తెలిపారు. విద్యార్థి నాయకులను వెంటనే విడుదల చేయాలనీ, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఆగ్రో యూత్ సమ్మిట్ షురూ...

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హార్ట్ ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ (హెచ్ఇటి), ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) ఆధ్వర్యంలో మూడు రోజుల ఆగ్రో యూత్ సమ్మిట్ గురువారం ప్రారంభమైంది. హైదరాబాద్ శివారుల్లోని హార్ట్ ఫుల్ నెస్ ప్రధాన కేంద్రంలో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్.సీ.అగర్వాల్, హార్ట్ ఫుల్ నెస్ వరల్డ్ వైడ్ గైడ్ కమలేష్ పటేల్ దాజీ పాల్గొన్నారు. హార్ట్ ఫుల్ క్యాంపస్ డైరెక్టర్ రమేశ్ క్రిష్ణన్, సమ్మిట్ కన్వీనర్ డాక్టర్ నివేదిత శ్రేయాన్స్, వివిధ యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు, విద్యావేత్తలు, బోధనా సిబ్బంది సమ్మిట్‌లో భాగస్వాములయ్యారు. దేశంలో రెండు లక్షల మంది విద్యార్థులు వ్యవసాయ విద్యను అభ్యసిస్తుండగా, వారికి సహాయ పడేందుకు వీలుగా హెచ్ఇటి, ఐసీఏఆర్ మధ్య గతేడాది ఆగస్టులో ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా మూడు రోజుల సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారు.

కీలకమైన సమయం...కష్టపడండి

- పార్టీ నేతలకు ఠాక్రే హితవు
- 21న మళ్లీ వస్తానని వెల్లడి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల సంవత్సరమైన 2023 పార్టీకి ఎంతో కీలకమనీ, అందువల్ల అందరూ సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే హితవు పలికారు. రెండు రోజులపాటు నిర్వహించిన సమావేశాల అనంతరం గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, పార్టీ నేతలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మధుయాష్కీగౌడ్, బోసురాజుతో కలిసి ఠాక్రే విలేకర్లతో మాట్లాడారు. రెండురోజులపాటు రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ పరిణామాలపై చర్చించినట్టు తెలిపారు. సీనియర్లతోసహా అందరూ కలిసికట్టుగా పని చేయాలని హితవు పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. భారత్ జోడో యాత్ర పూర్తయ్యాక కొనసాగింపుగా దేశంలో హాత్ సే హాత్ జోడో యాత్ర జనవరి 26 నుంచి ప్రారంభం అవుతుందన్నారు. ఆ యాత్ర జయప్రదం కోసం రెండునెలలపాటు కష్టపడాలని సూచించారు. యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఇంటికి చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు పాల్గొనాలని కోరారు.

ఎన్నికలకు సమాయత్తం చేసేందుకే : రేవంత్ రెడ్డి

కాంగ్రెస్‌ను ఎన్నికలకు సమాయత్తం చేసేందుకే ఠాక్రే రెండు రోజులపాటు సమావేశాలు నిర్వహించారని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇది ఎన్నికల సంవత్సరమనీ, అందుకే కొత్త ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన ఆయన...పార్టీ నేతలతో వరుసగా రెండు రోజులపాటు సమావేశమయ్యారని తెలిపారు. ముంబయి బాంబు బ్లాస్ట్ ఘటన, ఆ సమయంలో నెలకొన్న మత కల్లోలాలను ఆనాటి హోంమంత్రిగా ఠాక్రే సమర్థవంతంగా నిలువరించారని గుర్తు చేశారు. సమస్యలను పరిష్కరించడంలో ఠాక్రే తనదైన శైలిని ప్రదర్శిస్తారనే గుర్తింపు ఉందన్నారు.

ఉద్యోగాల దరఖాస్తు గడువు పొడిగించండి టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మెన్‌కు కాంగ్రెస్ వినతి

జూనియర్ లెక్చరర్ ఉద్యోగాల దరఖాస్తులకు గడువును పొడిగించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు కోటూరి మానవతరాయ్, చారుకొండ వెంకటేష్ కోరారు. ఈమేరకు గురువారం హైదరాబాద్‌లో టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మెన్ జనార్ధన్‌రెడ్డికి వారు వినతిపత్రం సమర్పించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల్లో తలెత్తుతున్న సాంకేతిక సమస్య కారణంగాఅభ్యర్థులు ఈనెల 10లోగా దరఖాస్తులు సమర్పించలేక పోయారని వివరించారు.

సుప్రీం కోర్టు నోటీసు పట్ల పొన్నం హర్షం

ఓబీసీ కుల గణనను చేపట్టాలంటూ సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీస్ ఇవ్వడం పట్ల మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగా స్పందించి కుల గణనను వెంటనే చేపట్టాలని ఒక ప్రకటనలో కోరారు.

సంక్రాంతి సెలవుల్లో దొంగల పట్ల అప్రమత్తంగా ఉండండి

- కాలనీలు.. బస్తీలలో గస్తీని పెంచండి
- అన్ని జిల్లాల ఎస్పీలు, నగర సీపీ లకు డీజీపీ ఆదేశం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : సంక్రాంతి సెలవులు పురస్కరించుకొని భారీ సంఖ్యలో ప్రజలు తమ ఊర్లకు వెళ్తున్న నేపథ్యంలో దొంగతనాలు జరిగే ప్రమాదమున్నదనీ, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని డీజీపీ అంజనీ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లకు డీజీపీ కార్యాలయం నుంచి అంతర్గత ఆదేశాలు అందాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్లు మొదలుకొని వివిధ పట్టణ ప్రాంతాల నుంచి సంక్రాంతి సెలవుల్లో గడపడానికి అనేక మంది ప్రజలు వారి సొంత గ్రామాలకు తరలుతున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా, దాదాపు వారం రోజుల పాటు ప్రజలు ఊర్లకు తరలుతున్న నేపథ్యంలో వారి ఇండ్లకు తాళాలు వేసి ఉంటాయనీ, దీనిని దొంగలు ఆసరాగా చేసుకొనే అవకాశం ఉన్నదని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా, దూరంగా విసిరేసినట్టుండే కాలనీలు బస్తీలలో చోరీలు జరిగే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ కారణంతో కాలనీలు, బస్తీలలో రాత్రి వేళే కాకుండా పగటి పూట కూడా పోలీసు గస్తీని పెంచాలనీ, సోదాలను ముమ్మరం చేయాలనీ, రాత్రివేళ అనుమానితులపై కన్నేసి ఉంచాలని ఆయన సూచించారు. ఈ విషయంలో జిల్లాల ఎస్పీలు, నగర కమిషనర్లు కింది స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేయాలని ఆయన కోరారు.

ఓడిపోయిన వాళ్లున్న పీఏసీలో కూర్చోవాలా?

- తనకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు ఎప్పుడో చెత్తబుట్టలో పడ్డాయి : ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆరేడుసార్లు ఓడిపోయిన వాళ్లున్న రాజకీయ సలహా కమిటీ (పీఏసీ)లో నేను కూర్చోవాలా? అని ఎంపీ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐసీసీ తనకు ఇచ్చిన షాకాజ్ నోటీసులు ఎప్పుడో చెత్తబుట్టలో పడ్డాయని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో మాణిక్‌రావు ఠాక్రేతో భేటీ అయిన ఆ తర్వాత ఆయన విలేకర్లతో మాట్లాడారు. పీసీసీ కొత్త కమిటీలను తాను పట్టించుకోవడం లేదని స్పష్టం చేశారు. బుధవారం నియోజకవర్గ పర్యటనల వల్ల ఠాక్రేను కలవలేకపోయానన్నారు. ఎమ్మెల్యేలు సీతక్క, వీరయ్య, జగ్గారెడ్డి తదితరులు ఆయన్ను ఎందుకు కలవలేదో అడగాలంటూ సూచించారు. కొన్నిసార్లు నియోజకవర్గం పనులతో కలవలేమన్నారు. తమ ఫోటోలను మార్ఫింగ్ చేసిన విషయాన్ని ఏఐసీసీనే పట్టించుకోవడంలేదనీ, తన ఫోటో మార్ఫింగ్ అయిందని స్వయానా పోలీస్ కమిషనరే తనకు చెప్పారని గుర్తు చేశారు. కొత్త ఇంచార్జి తనకు కొత్త కాదనీ, పాత పరిచయమేనని వ్యాఖ్యానించారు.

ఆదివాసులపై దాడులు అమానుషం

- మావోయిస్టు భద్రాద్రి కొత్తగూడెం కార్యదర్శి ఆజాద్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఆర్‌పీఎఫ్, గ్రేహౌండ్స్ దళాలు ఆదివాసులపై దాడులకు దిగుతున్నాయని భద్రాద్రి కొత్తగూడెం డివిజన్ మావోయిస్టు కార్యదర్శి ఆజాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సరిహద్దుల్లో జరిగిన సర్జికల్ స్ట్రైక్‌లో మావోయిస్టు నేత హిడ్మా మరణించినట్టు ఇరు రాష్ట్రాల పోలీసులు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇది వాస్తవం కాదని తెలిపారు. దేశాల సరిహద్దుల్లో భద్రత కోసం పనిచేయాల్సిన సైన్యం..ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో ప్రతి నాలుగు ఊళ్లకు ఒక క్యాంపును నిర్వహిస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీని ప్రజల నుంచి వేరు చేసేందుకు మోడీ ప్రభుత్వం తాపత్రయ పడుతుందని తెలిపారు. దండకారణ్యంలో ఏర్పాటు చేసిన సైన్యాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

కెమికల్ ఫ్యాక్టరీలలో ఐటీ సోదాలు


నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : నగర శివార్లలోని బాలనగర్ ప్రాంతంలో గల కొన్ని రసాయనిక ఫ్యాక్టరీలలో ఆదాయపు పన్ను (ఐటీ) అధికారులు గురువారం ఆకస్మిక సోదాలను నిర్వహించారు. ముఖ్యంగా, బాలనగర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో గల నాలుగు నుంచి ఐదు ఫ్యాక్టరీలలో సోదాలను సాగించినట్టు సమాచారం. పెద్ద ఎత్తున ఆదాయపు పన్నును ఎగవేశారనే ఆరోపణలపై కొందరు ఫ్యాక్టరీ యజమానుల కార్యాలయాలు, నివాసాలను ఐటీ అధికారులు సోదాలు నిర్వహించి వారి బ్యాంకు అకౌంట్లను, ఆదాయపు పన్ను వివరాలను సేకరించినట్టు తెలిసింది.

పెత్తనం కేంద్రానిది.. నిధులు రాష్ట్రానివా..!?

ఎక్కడ వేసిన గొంగడి అక్కడే • దీర్ఘకాలికంగా పెండింగ్‌లో సమస్యలు
అపెక్స్ బోర్డూ ఉత్తదే • రాష్ట్రానికి పెరిగిన అప్పులు

బి. బసవపున్నయ్య

రాష్ట్రంలో సాగునీటి వివాదాలు ఏండ్ల తరబడి కొనసాగుతున్నాయి. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉంటు న్నాయి. తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత లేకపోవడం, కేంద్రం చోద్యం చూస్తుండటంతో ఎక్కవ వేసిన గొంగడి అక్కడేలా పరిస్థితి తయారైంది. చివరకూ రెండు రాష్ట్రాల సీఎంలు, సీఈలతో అపెక్స్ బోర్డు ఏర్పాటు చేసినా సమస్యలు కొలిక్కి కాలేదు. కాగా రాష్ట్రానికి అప్పులు మాత్రం భారీగానే పెరిగాయి. ట్రిబ్యునల్‌తో లాభం లేదంటూ ఏపీ, తెలంగాణ ప్రాజెక్టులను కేంద్రం తన ఆధీనంలోకి తీసుకుంటూ జులై 15, 2021న గెజిట్ విడుదల చేసిన విషయం విదితమే. ఈ చట్టం జులై 2, 2014 నుంచి అమల్లోకి వస్తుందని ఆ గెజిట్‌లోనే పేర్కొంది. దీని ప్రకారం ప్రాజెక్టులకు కేంద్రం మూడు భాగాలు చేసింది. నిర్మాణం జరుగుతున్న ప్రాజెక్టులకు కేంద్రం ఆధీనంలో ఉంటాయి. నిర్మాణం జరిగిన అనుమతులు లేకుండా ఉన్నవాటికి ఏడాదిలో అనుమతులు తీసుకోవాలి. అలాగే రాష్ట్రాల ఆధీనంలో పాత ప్రాజెక్టులు ఉన్నాయి. అయినా కేంద్రం పెత్తనమే ఉంటుందని గెజిట్‌లో చెప్పారు. దీంతో భారీ, మధ్యతరహా ప్రాజెక్టులు కేంద్రం పరిధిలోకి వెళ్లాయి. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోని ఆయా ప్రాజెక్టుల పనులు కేంద్రం ఆపేసింది. దీనికితోడు ఇప్పటికే అమల్లో ఉన్న బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ కూడా తన విచారణను నిలిపేసింది. ఆ విధంగా ప్రాజెక్టుల పనులు, ట్రిబ్యునల్ విచారణ అన్ని స్థంబించిపోయాయి. తెలంగాణకు సంబంధించి నాగార్జునసాగర్‌తోపాటు 36 ప్రాజెక్టులు కేఆర్ఎంబీ పరిధిలో ఉండగా, జీఆర్ఎంబీ బోర్డులో తెలంగాణకు సంబంధించి 16 ప్రాజెక్టులు ఉన్నాయి. కీలకమైన ప్రాజెక్టులన్నీ కేంద్రం పరిధిలోకి వెళ్లాయి. నిర్వహణ కోసం రెండు రాష్ట్రాలు ప్రతియేటా రూ.200 కోట్ల చొప్పున పరిపాలనా ఖర్చుల కింద కేటాయించాలని ఆదేశించింది. ఇతర రాష్ట్రాల ఇంజినీర్లను సైతం నియమించి నిర్వహణ చేపడుతున్నది. గెజిట్ ప్రకారం కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పరిధిలోని ప్రాజెక్టులను 2022, అక్టోబర్ నాటికి అప్పగించాలని కోరినా ఏ రాష్ట్రమూ స్పందించలేదు. 70 నుంచి 80 శాతం పూర్తయిన ప్రాజెక్టులైన శ్రీరామసాగర్ రెండో దశ, శ్రీరామసాగర్ వరదకాలువ, నాగార్జున సాగర్ వరదకాలువ, నాగార్జున్‌సాగర్ ఎస్ఎల్‌బీసీ, ఎఎంఆర్ ప్రాజెక్టులతోపాటు ఆదిలాబాద్ జిల్లాలో మరో 15 మధ్యతరహా ప్రాజెక్టుల పనులు ఆగిపోయాయి. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కన్నేపల్లి దగ్గరి బాహుబలి మోటార్ల పంపులు మునిగిపోయిన విషయం విదితమే. ఇప్పటివరకు కొన్ని మరమ్మత్తులు చేశారు. ఈ ఖర్చులు


పార్ట్-2

ఎవరు భరిస్తున్నారనేది ప్రభుత్వం ఇప్పటికీ చెప్పడం లేదు. గత రెండేండ్లుగా పడుతున్న వర్షాలతో 42 లక్షల నుంచి 64 లక్షల ఎకరాల వరకు 'వరి' పంట సాగవుతున్నదని అధికారిక సమాచారం.

అప్పులు..వడ్డీలు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎప్పటికప్పుడు సర్కారులో సమాలోచనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రం అప్పు 2023 , మార్చినాటికి రూ.3.30 లక్షల కోట్లకు చేరుతుందని బడ్జెట్‌లో చూపించారు. వాస్తవంగా బడ్జేతర అప్పులతో కలిసి మొత్తం అప్పు రూ. 4 లక్షల కోట్లకు చేరుకున్నాయి. దీనికి వడ్డీ రూ. 27 వేల కోట్లు చెల్లిస్తున్నట్టు బడ్జెట్ నివేదికలు చెబుతున్నాయి. ఇందులో 50 శాతం మేర సాగునీటి ప్రాజెక్టుల వడ్డీలే కావడం గమనార్హం.

ఇప్పుడెలా ..?

బడ్జెట్‌లో కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రావాల్సిన నిధులు తగ్గించడమేగాక కేటాయించిన నిధులను సైతం సకాలంలో ఇవ్వడం లేదు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నది. దీంతో కేసీఆర్ సర్కారు మల్లగుల్లాలు పడుతున్నది.

1.50 లక్షల కోట్లు అవసరం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయదానికి భారీగా నిధులు అవసరమని ఇటు సాగునీటి శాఖ ఉన్నతాధికారులు, అటు సాగునీటిరంగ నిపుణులు చెబుతున్నారు. వాటికి దాదాపు రూ. 1.50 లక్షల కోట్లు కావాల్సి ఉంటుందనీ, అప్పుడే చేపట్టిన ప్రాజెక్టులు పూర్తయి సత్ఫలితాలు వస్తాయని అంటున్నారు.

వచ్చే రెండేండ్లల్లో పూర్తికాకపోతే..

ఈ ప్రాజెక్టులు వచ్చే రెండేండ్లల్లో పూర్తిచేయకపోతే ప్రభుత్వంపై మరింత ఆర్థిక భారం ప్రభుత్వం పడే అవకాశాలు ఉన్నాయని సాగునీటిరంగ నిపుణులు చెబుతున్నారు. నిధులు విడుదల చేసి సకాలంలో పనులు ముగించకపోతే అంచనా వ్యయాలు మరింత పెరిగే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. ఎస్ఎస్ఆర్ రేట్లూ పెరుగుతాయి.రీడిజైన్లు చేయడం సైతం వ్యయం పెరగడానికి కారణమవుతున్నది. గతంలో ఒక్కో ప్రాజెక్టు పూర్తికావడానికి 15 నుంచి 20 ఏండ్లు పట్టేది. దాంతో నిధుల అంచనాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం పెంచాల్సి వచ్చింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టును రూ.155 కోట్లతో చేపట్టారు. నిర్మాణం ఆలస్యమై ఎస్ఎస్ఆర్ రేట్లు అంచనా వ్యయమూ అధికమైంది. దీంతో ఆ ప్రాజెక్టు పూర్తయ్యేనాటికి రూ. 3500 కోట్లు ఖర్చయ్యాయి. నాగార్జునసాగర్‌తోపాటు శ్రీరామసాగర్ 1964లో రూ.40 కోట్లతో ప్రారంభించగా, మొత్తం ప్రాజెక్టు పనులు ముగిసేనాటికి రూ.2850 కోట్లకు మొదటి దశ చేరుకుంది. రెండో దశ ఇంకా కొనసాగుతూనే ఉంది. కాళేశ్వరం, భక్తరామదాసు ప్రాజెక్టు రికార్డుస్థాయిలో మూడేండ్లల్లో పూర్తిచేయగలిగింది. పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) ప్రకారం వేగంగా పనులు పూర్తిచేస్తేనే ఆర్థిక కష్టాల నుంచి బయటపడే అవకాశం ఉన్నట్టు సమాచారం.

ఇప్పటికే నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను కొనసాగించాల్సిన అవసరం ఉంది. పలు పథకాలకు జాతీయ హోదా ఇవ్వాలని అడిగింది. అయినా మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదు. అలాగే యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రొగ్రామ్(ఏఐబీపీ) పథకం వచ్చే నిధులకూ కోత పెట్టింది. గతంలో ఈ పథకానికి రూ. నాలుగు వేల కోట్లకుపైగా వచ్చేవి. ఇప్పుడు వాటిని రూ. రెండు వేల కోట్లకు కుదించింది. 2023 బడ్జెట్‌లో మొత్తం కోతపెట్టారు. ఏఐబీపీ పథకం కూడా యూపీఏ సర్కారు చేపట్టిందే కావడం గమనార్హం. కాగా ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం సర్కారుకు సవాల్ కానుంది. మళ్లీ అప్పులు తెచ్చుకోకతప్పదని ఆర్థిక శాఖ అధికారులే అంటున్నారు.

నిధులేలా... ?

ప్రభుత్వం సాధారణంగా అప్పులు చేయాలంటే ఎఫ్ఆర్‌బీఎం చట్టం ప్రకారం వ్యవహారం నడపాల్సిందే. సాధారణంగా ఎఫ్ఆర్‌బీఎం 3.5 శాతం ఉండగా, నాలుగు శాతానికి పెంచారు. రాష్ట్ర ప్రభుత్వం 4.5 శాతానికి పెంచాలని కోరుతున్నా, కేంద్రం నిరాకరిస్తున్నది. అంతే గాక ఇతర ఆర్థిక సంస్థల నుంచి, అంతర్జాతీయ సంస్థల నుంచి అప్పులు తెచ్చుకోకుండా అడ్డంపడుతున్నది. ఆ నిబంధనలకు మించి అప్పులు చేస్తే కేంద్రం అంగీకరించదు. వాణిజ్య బ్యాంకులు, ఆర్‌బీఐ, ఆర్థిక బాండ్ల విడుదల ద్వారా ఇప్పటిదాకా సేకరిస్తున్నది. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్, సీతారామసాగర్ ప్రాజెక్టులకు ఇప్పటికే అప్పులు చేసింది.వేల కోట్లు ఖర్చుపెట్టింది. వాటికి వడ్డీలు చెల్లిస్తూనే ఉన్నది. కాగా నిధులు అవసరమైతే మళ్లీ బ్యాంకుల నుంచే అప్పులు తేవాలా ? నాబార్డు ఇతర ఆర్థిక సంస్థలను సంప్రదించాలా ? అనే విషయంలో సాగునీటిపారుదల, ఆయకట్టు శాఖలో చర్చ నడుస్తున్నది. బీజేపీ పాలితరాష్ట్రాలకు బాగా నిధులిస్తూ, ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలకు సహకరించడం లేదు.

మరణం నా చివరి చరణం కాదన్న అలిశెట్టి


- జూలూరు గౌరీశంకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

"మరణం నా చివరి చరణం కాదు - సమరమే నా అంతిమ చిరునామా" అన్న అలిశెట్టి కవిత్వ పంక్తులు ఇప్పటికీ, ఎప్పటికీ జన హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ వ్యాఖ్యానించారు. గురువారం సాహిత్య అకాడమీ కార్యాలయంలో 'అలిశెట్టి ప్రభాకర్ జయంతి/వర్ధంతి' సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ సమాజం మారాలనీ, అందరూ సుఖంగా ఉండాలనే ఉద్దేశంతో సామాజిక తాత్వికతతో అలిశెట్టి ప్రభాకర్ రాసిన కవితలు తెలుగునాట రుద్రవీణలుగా జనం గుండెల్లో మారుమో గాయని తెలిపారు. అక్షరాన్ని ఆయుధంగా చేసి దోపిడీ వ్యవస్థపై కవితా యుద్ధం చేసిన కలం యోధుడుగా ఆయన నిలిచారన్నారు. 'తెలంగాణ తేజో మూర్తుల జీవిత చరిత్రలు, వారి రచనలను నేటి తరానికి తెలియజేసినప్పుడే మన సాహిత్య, సాంస్కృతిక సౌరభాలు వర్ధిల్లుతాయని' గౌరీశంకర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు డాక్టర్ యస్. రఘు, కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, సాహిత్య విమర్శకులు కెపి.అశోక్ కుమార్, అమెరికాలో ఉన్న తెలంగాణ రచయిత వేణుగోపాల్ నక్షత్రము, తదితరులు పాల్గొన్నారు.

26, 27 తేదీల్లో బాలోత్సవం

- 24 రకాల సృజనాత్మక పోటీలు
- ఆహ్వాన సంఘం అధ్యక్షులు, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ



నవతెలంగాణ-ముషీరాబాద్

పిల్లల్లో సృజనాత్మకతను పెంచేందుకు ఈ నెల 26, 27వ తేదీల్లో తెలంగాణ బాలోత్సవం నిర్వహించబోతున్నట్టు ఆహ్వాన సంఘం అధ్యక్షులు, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ తెలిపారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం తెలంగాణ బాలోత్సవానికి సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ.. బాలోత్సవం ద్వారా పిల్లల్లో స్నేహభావం, సేవా తత్పరత, మానవత్వం, సోదరతత్వం నెలకొల్పి సృజన వేదికగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పిల్లల పట్ల ఆన్‌లైన్ గేమ్స్ మృత్యు క్రీడలుగా మారాయని, వాటిని వెంటనే నిషేధించాలన్నారు. పిల్లల్లో సహకారతత్వం, పెద్దవారికి, సాటి వారికి సేవ చేయాలన్న భావన కొరవడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాలోత్సవాల్లో ధైర్యం, శౌర్యం, సేవ, గుణం పెంచే ప్రయత్నం చేస్తామని తెలిపారు. తెలంగాణ బాలోత్సవం గౌరవాధ్యక్షులు, భారత్ కాలేజీల అధినేత సీహెచ్.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. చదువు చాలా ముఖ్యమే కానీ చదువుతోపాటు పిల్లల్లో క్రీడా నైపుణ్యం కూడా ముఖ్యమన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు సృజన వికాసానికి తోడ్పాటు అందిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తల్లిదండ్రులకు, పాఠశాలల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయకుమార్, తెలంగాణ బాలోత్సవం కార్యదర్శి భూపతి వెంకటేశ్వర్లు, నిర్వాహణ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.సోమయ్య, ఉపాధ్యక్షులు జి.బుచ్చిరెడ్డి, బాలోత్సవ ఉపాధ్యక్షులు సుజావతి, కమిటీ సభ్యులు ఈ.మమత, ఎం.మారన్న, హరి, బండి ప్రసాద్, జెకె శ్రీనివాస్, అనుముల ప్రభాకర్, దూది సుశీల తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమానికి అదనపు పారితోషికం ఇవ్వాలి

- వైద్యారోగ్యశాఖ కమిషనర్‌కు ఆశా యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కంటి వెలుగు కార్యక్రమానికి ఆశాలకు అదనంగా పారితోషికాలు చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) కోరింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయలక్ష్మి, ఆర్.నీలాదేవి, రాష్ట్ర కోశాధికారి పి.గంగమణి వైద్యారోగ్యశాఖ కమిషనర్ శ్వేతామహంతికి వినతిపత్రం సమర్పించారు. వంద రోజుల పాటు కొనసాగే కంటి వెలుగు కార్యక్రమం జనవరి 18న ప్రారంభం కానుండగా, ఇప్పటి వరకు ఆశాలకు అదనపు పారితోషికం నిర్ణయించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం లేదనీ, పనిని బట్టి పారితోషికాలు ఇస్తున్నారనీ, ఆశాలు చేసే కార్యక్రమాల జాబితాలో కంటి వెలుగు లేదని గుర్తు చేశారు. కంటి వెలుగు అదనపు కార్యక్రమమనీ, ఆ మేరకు అదనపు పారితోషికం వెంటనే నిర్ణయించాలని కోరారు. అదనపు పనులను ఉచితంగా చేయించుకోవాలని ప్రభుత్వం యోచించడం సరి కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఫిక్స్‌డ్ వేతనం లేక, అదనపు పారితోషికాలు చెల్లించక ఆశాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆశాలు నష్టపోకుండా చూడాలని కోరారు.

రాష్ట్ర కబడ్డీ జట్టులోకి హైదరాబాద్ యువకుడికి చోటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కర్నాటక రాష్ట్రం హుబ్బిలిలో జరగనున్న 26వ జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా రాష్ట్ర స్థాయి తెలంగాణ కబడ్డీ జట్టు హైదరాబాద్‌కు చెందిన డి.అఖిల్ కుమార్ ఎంపికయ్యాడు. ఈనెల 10వ తేదీన జింఖానా గ్రౌండ్స్‌లో రాష్ట్ర కబడ్డీ జట్టు ఎంపికలు జిల్లా యువజన, క్రీడా అధికారి ఎన్.సుధాకర్‌రావు పర్యవేక్షణలో జరిగాయి. ఈ సందర్భంగా అఖిల్ కుమార్ మాట్లాడుతూ.. తన కోచ్ సుధాకర్‌రావు పర్యవేక్షణలో శిక్షణ పొంది ఎన్నో మెళకువలు నేర్చుకున్నానని.. కోచ్ సహకారంతో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి ఎంతో పేరు ప్రఖ్యాతిని తీసుకువస్తానని చెప్పారు. జాతీయ స్థాయి యువజనోత్సవాలలో భాగంగా రాష్ట్ర స్థాయిలో తనకు చోటు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తన ప్రదర్శనతో తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ జిల్లాకు మంచి పేరు తెస్తానని చెప్పారు.

విద్య దేశ ప్రగతికి తొలి మెట్టు

జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ నాయకులు మాణిక్‌రెడ్డి
- సీపీఎస్ రద్దు చేసి దేశానికి ఆదర్శంగా నిలవాలి : సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవాని
- నేటి నుంచి యూటీఎఫ్ రాష్ట్ర 5వ మహాసభ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

"విద్య దేశ ప్రగతికి తొలి మెట్టు.. జాతీయ నూతన విద్యావిధానంతో పేద విద్యార్థులకు విద్య దూరమయ్యే ప్రమాదం ఉంది.. కుల, మత, భాషల వైషమ్యాలతో విద్యారంగం భ్రష్టు పడుతోంది.. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసి శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి" అని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు మాణిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్‌లో ఈ నెల 13, 14వ తేదీల్లో జరగనున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 5వ మహాసభ సందర్భంగా గురువారం ఆహ్వాన సంఘం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది.

ఈ సందర్భంగా మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహిస్తుంటే.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విద్యారంగంలో మూఢత్వ భావజాలాన్ని, మతతత్వాన్ని పెంపొందించే దిశగా అడుగులు వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్లను బలహీనపరుస్తూ విద్యారంగాన్ని వ్యాపార రంగంగా మార్చేందుకు సాహసోపేతమైన ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. చైనా, అమెరికా విధానాలు విభిన్నమైనప్పటికీ.. విద్యారంగంలో అవలంబిస్తున్న విధానాలు ఒకే విధంగా ఉన్నాయని చెప్పారు. విద్యారంగంతోనే దేశ ప్రగతి ముడిపడి ఉంటుందని.. అందువల్ల ఈ రంగాన్ని ఎంత పటిష్టం చేసుకుంటే దేశ ప్రగతి అంత ముందుకు దూసుకుపోతుందని చెప్పారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలతో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించలేని పరిస్థితి నెలకొందన్నారు. 28 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రాష్ట్ర మహాసభలో ప్రధానంగా ఉపాధ్యాయ సమస్యలపై, విద్యారంగంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న మార్పులపై, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తామన్నారు. భవిష్యత్ కార్యాచరణకు దిశా నిర్దేశం చేసే విధంగా మహాసభ ఉపయోగపడనుందని తెలిపారు.

రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవాని మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. కాంట్రాక్టు పద్ధతిని రద్దు చేసి శాశ్వత ప్రాతిపదిక ఉద్యోగాల నియామకాలు చేపట్టాలన్నారు. గురుకులాల్లో 56 శాతం గెస్ట్ ఫ్యాకల్టీలతో నడుస్తున్నాయని తెలిపారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు దిశా నిర్దేశాన్ని చూపే విధంగా మహాసభ ఉండబోతుందని స్పష్టం చేశారు. 650 మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ నాయ కులు నరసింహా రావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపాల్‌నాయక్, వెంకటప్ప, రాష్ట్ర కార్యదర్శులు వెంకటి, గాలయ్య, శాంతికుమారి, శ్రీధర్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాములయ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

క్వింటాల్ పత్తికి రూ.10వేలు చెల్లించాల్సిందే..

- ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట అఖిలపక్షం ధర్నా
- భారీగా తరలివచ్చిన రైతులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ అర్బన్

క్వింటాల్ పత్తికి రూ.10వేలు చెల్లించాలని అఖిలపక్ష పార్టీల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ప్రయివేటు కంటే అధికంగా ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పంటలకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర చెల్లించాలని, పత్తి క్వింటాల్‌కు రూ.10వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం తెలంగాణ రాష్ట్ర రైతు ఐక్య కార్యాచరణ కమిటి(జేఏసీ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. స్థానిక రోడ్లు భవనాల శాఖ విశ్రాంతి భవనం నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీగా వచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, బీఎస్పీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఈ నిరసనలో పాల్గొన్నారు. అఖిలపక్షం పిలుపు మేరకు రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షుడు దారట్ల కిష్టు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో సాగు పెట్టుబడి పెరిగినా ఇందుకనుగుణంగా పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని తెలిపారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు కేంద్రం శాస్త్రీయ పద్ధతిలో మద్దతు ధరలు నిర్ణయించకుండా అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో రైతులకు గిట్టుబాటు ధర లభించకపోగా.. ఉన్న ధర కూడా దిగిపోవడం ఆందోళనకరమన్నారు. సీసీఐ ప్రయివేటు వ్యాపారులతో పోటీపడి పత్తిని కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రెండో ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి

ఆన్‌లైన్ పనులను తప్పించకపోతే 18 నుంచి సమ్మె

- ఎన్‌హెచ్ఎం రెండో ఏఎన్ఎంల యూనియన్ ధర్నాలో వక్తలు



నవతెలంగాణ - అడిక్‌మెట్

రెండో ఏఎన్ఎంలు అనేక రాష్ట్రాల్లో పర్మినెంట్ అయినప్పటికీ.. మిగులు బడ్జెట్ గల తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పర్మినెంట్ కాకపోవడం అన్యాయమని, వెంటనే క్రమబద్ధీకరించాలని వక్తలు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర ఎన్‌హెచ్ఎం రెండో ఏఎన్ఎంల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఇందిరాపార్కు వద్ద జరిగిన ధర్నాకు ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు, సెకండ్ ఏఎన్ఎంల యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్, ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. సంవత్సరాల తరబడి ఎన్‌హెచ్ఎం స్కీంలో రెండో ఏఎన్ఎంలుగా సేవలందిస్తున్న సిబ్బందిని బేషరతుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం డేటా ఎంట్రీ ఆపరేటర్‌లను నియమించకుండా ఆ పనులను రెండో ఏఎన్ ఎంలతో చేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నదని.. ఇది అన్యాయమన్నారు.

కరోనాలాంటి వ్యాధులు ప్రబలినప్పుడు సైతం ఏఎన్ఎంలు మారుమూల ప్రాంతాల్లో ప్రజానీకానికి సేవలు అందించారని గుర్తు చేశారు. ఏఎన్ఎంల సేవలను మాటల్లో పొగుడుతున్న రాష్ట్ర ప్రభుత్వం.. చేతల్లో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కంటి వెలుగు ప్రోగ్రాం ఆన్‌లైన్ పనుల నుంచి ఏఎన్ ఎంలను తప్పించకపోతే తప్పనిసరి పరిస్థితుల్లో 18వ తేదీ నుంచి నిరవధిక సమ్మె, ఆందోళన కార్యక్రమాలకు వెళ్లనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెండో ఏఎన్ ఎంల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మధురిమ, రాష్ట్ర కార్యదర్శి పడాల మమత, రేణుక, మంజుల, నీలిమ, సజన, విజయ వాణి, విజయలక్ష్మి, స్వర్ణలత, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, దీపిక బిల్లా తదితరులు పాల్గొన్నారు.

ఒకరిద్దరి కోసం ఉద్యోగుల పదోన్నతులకు బ్రేక్

- రూల్ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని సంఘాల తీర్మానం
- ఐదేండ్లుగా విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వ్యవసాయ శాఖలో ఉద్యోగులకు 'పదోన్నతులు లేవు, బదిలీలు లేవు, కొత్త నియామకాలు లేవు' అని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, కొత్త మండలాలకు రెవెన్యూ శాఖ ఉద్యోగులను నియమించింది. వాటికి ఇప్పటికీ వ్యవసాయ శాఖ సంబంధిత అధికారులను నియమించలేదు. ఉన్న ఉద్యోగులతోనే పని చేస్తున్నది. వ్యవసాయ శాఖలో దాదాపు 1200 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వారిలో 70శాతం మంది ఉద్యోగులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక తరగతులకు చెందిన వారే ఉన్నట్టు ఉద్యోగ సంఘాల నేతలు చెప్పారు. టైమ్ టు టైమ్ పదోన్నతులు ఇవ్వకపోవడంతో ఆ తరగతులకు చెందిన ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది. రెండు అదనపు డైరెక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడం లేదు. అంతేకాకుండా డైరెక్టు రిక్రూట్‌మెంట్ అయిన వారికి ప్రమోషన్లు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఎంతో సీనియార్టీ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యోగులకు నష్టం జరుగుతున్నది. తనకు కేటాయించిన శాఖకు సంబంధించిన ఉద్యోగులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన వ్యవసాయ శాఖ మంత్రి... వారికి నిద్రలేకుండా చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. మంత్రి అండదండలతోనే తమకు ప్రమోషన్లు ఆగిపోతున్నా యంటూ పలువురు అధికారులు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రికి సంబంధికులైన ఒకరిద్దరికి (డైరెక్టు రిక్రూట్‌మెంట్ అయిన) ప్రమోషన్లు ఇచ్చేం దుకు, మిగతా ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వకుండా బ్రేకులు వేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. గత ఐదేండ్లుగా వ్యవసాయ శాఖలో ఇదే జరుగుతున్నది. వారికి ప్రమోషన్లు, బదిలీలు ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నారనే ఆవేదన వ్యక్తమవుతున్నది. ప్రభుత్వం ఆలస్యం ఈ విధంగా చేయడంమేగాక ఉద్యోగ సంఘాల మధ్య కిరికిరితోనే ప్రమోషన్లు ఆగిపోతున్నాయంటూ ప్రచారం చేస్తున్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించిన రెండు ఉద్యోగ సంఘాలు రూల్ ప్రకారం ప్రమోషన్లు, బదిలీ చేయాలంటూ కామన్ తీర్మానం చేశాయి. ఆ తీర్మానాన్ని మంత్రికి, వ్యవసాయ కమిషనర్ విన్నవించినప్పటికీ వాటిని పెడచెవిన పెట్టినట్టు ఉద్యోగ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులను బదిలీ చేసేందుకు జీవోలు ఉన్నప్పటికీ ఆ జీవోను తుంగలో తొక్కుతున్నారనే ఆవేదన వ్యక్తమవుతున్నది. దీంతో వ్యవసాయ అప్‌గ్రేడేషన్ ప్రక్రియ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. డైరెక్ట్ రిక్రూట్ మెంట్ పద్ధతిలో నియమితులైన ఉద్యోగాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సీనియారిటీ జాబితాలో ఉన్న వారిని పట్టించుకోవడం లేదని పలువురు ఉద్యోగులు విమర్శిస్తున్నారు. ఈ విషయాన్ని మంత్రి పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. పదోన్నతుల ప్రక్రియలో అడ్డంకులు సష్టిస్తున్నారనీ, ఏడీఏ పోస్టు ఖాళీగా ఉన్నందున సీనియారిటీని లెక్కించి అమలు చేయాలని పలువురు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. రిజర్వేషన్ల నిబంధనల ప్రకారం పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని వారు కోరుతున్నారు.

యూటీఎస్ యాప్‌తో ఆన్‌లైన్‌లో టిక్కెట్లు

- జేటీబీఎస్, ఏటీవీఎంలు కూడా అందుబాటులోకి
- సిబ్బందినీ పెంచాం : దక్షిణ మధ్య రైల్వే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సంక్రాంతి పండుగ సందర్భంగా రైల్వే స్టేషన్లలో ప్రయాణీకుల రద్దీని నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామనీ, అన్‌రిజర్వ్‌డ్ కోచ్‌లలో ప్రయాణించాలనుకునేవారు తమ స్మార్ట్ ఫోన్‌లలో కూడా యూటీఎస్ యాప్ ద్వారా టికెట్లు పొందవచ్చునని దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. గురువారం ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే పీఆర్వో సీహెచ్ రాకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. జనసాధరన్ టిక్కెట్ బుకింగ్ సేవక్స్ (జేటీబీఎస్), ఆటోమేటిక్ టిక్కెట్ వెండింగ్ మెషీన్‌ల (ఏటీవీఎం) ద్వారా కూడా టిక్కెట్లు పొందవచ్చునని సూచించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో బుకింగ్ కౌంటర్ల సంఖ్యను 12 నుండి 21కి పెంచినట్టు పేర్కొన్నారు. ప్రయాణికులు సరైన రైళ్లలో ఎక్కేలా చూసేందుకు పాయింట్ టూ పాయింట్ సమాచారాన్ని అందించడంలో భాగంగా స్టేషన్ టికెట్ తనిఖీ సిబ్బంది సంఖ్యను 20 నుంచి 40కి పెంచినట్టు తెలిపారు. రెగ్యులర్ ప్రాతిపదికన 30 ఆర్‌పీఎఫ్ సిబ్బందితో పాటు స్టేషన్ ఆవరణలో మరో 30 మంది సిబ్బందిని నియమించినట్టు తెలిపారు. టీఐబీ, సీబీఐలపై తరచుగా ప్రకటనలు, సమాచారాన్ని ప్రదర్శించడం, వెయిటింగ్ హాళ్ల వద్ద శుభ్రత, చెల్లింపు, వినియోగ సౌకర్యాలు, అత్యవసర సమయాల్లో వైద్యం అందించే ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు.

మన ఉపాధ్యాయులు గ్లోబల్ గురువులు

బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారతదేశ ఉపాధ్యాయులు త్వరలో గ్లోబల్ గురువులవుతారని బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. అభ్యాస ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం ఆర్థికంగా ఐదో స్థానంలో ఉందని తెలిపారు. అలాంటి వైభవం తేవడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని తెలిపారు. భారతదేశాన్ని గొప్పగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యాస సీఈవో, వ్యవస్థాపక డైరెక్టర్ కళ్లెట్ల వినాయక తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని వివేకానంద పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి డూడు బసవన్నలు హరిదాసు కథలు భోగి మంటలు, ఇలా సంక్రాంతిని కళ్ళ ముందే కాని పించేల, వివిధ వేషధారణలతో ఉపాధ్యాయులను తల్లిదండ్రులు ఎంత గానో ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగ యొక్క గొప్పతనాన్ని వేషధారణతో విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కోడూరు సుధాకర్ చైర్మెన్ కోడూరి ఉష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వవైభవం తేవాలి

జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

నవతెలంగాణ-బోడుప్పల్

తెలుగుదేశం పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో పునర్ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా, మల్కాజిగిరి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు కందికంటి అశోక్‌గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కూతాడి నరసింహుల నేతృత్వంలో జిల్లా నేతలు కలిసి నారా లోకేష్ చేపట్టే పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో టీడీపీ తన పునర్వైభవం తీసుకువచ్చేలా ఇప్పటి నుండే కృషి చేయాలని కోరారు.



గ్రీన్ సిటీగా గ్రేటర్ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించడానికి జీహెచ్ఎంసీ కృషి

- రూ.132కోట్లతో 57 థీమ్‌పార్కులు, 406 ట్రీపార్కులు
- 176 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్ అభివృద్ధి

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ నగర వ్యాప్తంగా పచ్చదనంతో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేందుకు ఖర్చుకు వెనుకాడ కుండా జీహెచ్ఎంసీ కృషి చేస్తున్నది. ముఖ్యంగా వాహన, వాయు కాలుష్యంతో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమిం చేందుకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినూత్నంగా వివిధ పద్ధతుల ద్వారా పచ్చదనాన్ని (గ్రీనరీ) పెంపొందించడం జరుగుతున్నది.

హరితహారం ద్వారా నగరంలో విస్తృతంగా మొక్కలు నాటడం మూలంగా పచ్చదనం పెరిగిన నేపథ్యంలో ట్రీ సిటీ ఆఫ్ హైదరాబాద్ అవార్డ్‌తోపాటుగా 23 శాతం నుండి 33 శాతం అటవీ విస్తీర్ణం పెరిగినట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. దానితో పాటు గ్రీనరీలో హైదరాబాద్ నగరం ప్రపంచంలో అగ్రస్థానం నిలిచి అవార్డు కూడా పొందిన విషయం తెలిసిందే. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా నగరంలో ప్రతీ యేడు లక్ష్యాన్ని మించి మొక్కలు నాటి నగరవాసులకు చక్కటి వాతావరణం అందిస్తున్నారు. మొక్కలు నాటడం వలన సామాజిక, పర్యావరణ, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. అంతేకాకుండా గాలి నాణ్యత మెరుగుపరిచి వాయు కాలుష్యం తొలగిస్తుంది అనే అభిప్రాయం అందరిలో ఉంది.

థీమ్ పార్కులు : పచ్చదనంతో నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతోపాటు వినోద భరిత ప్రయోజనాలు కల్పించేందుకు వివిధ అంశాల స్ఫూర్తితో నగరవ్యాప్తంగా పలు థీమ్ పార్కులను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసింది. ఈ థీమ్ పార్కులు వినోదం, పచ్చదనం అందిస్తూనే నిర్దుష్ట, సబ్జెక్ట్ థీమ్‌తో దృష్టిని కేంద్రీకరి స్తాయి. తద్వారా ప్రజల ఉత్తేజకరమైన వినోదాన్ని తీర్చడానికి గ్రేటర్ హైదరాబాద్‌లో నలువైపులా అందుబాటులోకి తేవడానికి జీహెచ్ఎంసీ విశేష కృషి చేస్తున్నది.





నగర వ్యాప్తంగా రూ.132 కోట్ల వ్యయంతో 57 థీమ్ పార్కులను చేపట్టారు. అందులో 6 థీమ్ పార్కులు పూర్తయ్యాయి. వాటిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. మిగితావి తుది దశలో కలవు. అతి త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టారు. ఎల్బీనగర్ జోన్‌లో 13 థీమ్ పార్కులు కాగా ఒకే ఒక థీమ్ పార్క్ పూర్తి చేశారు. చార్మినార్ జోనల్‌లో మూడు పనులు వివిధ ప్రగతి దశలో ఉన్నాయి. ఖైరతాబాద్ జోనల్‌లో 14 థీమ్ పార్కులు చేపట్టగా ఒకే ఒక పని మాత్రమే పూర్తిచేశారు. మిగితా పనులు అభివృద్ధి దశలో వున్నాయి. శేరిలింగంపల్లి జోన్‌లో 10 పనులు చేపట్టగా రెండు పనులు పూర్తి చేశారు. కూకట్‌పల్లి జోన్‌లో 6 పనులు చేపట్టగా, అందులో ఒక పని పూర్తయ్యింది. సికింద్రాబాద్ జోన్‌లో 11 పనులు చేపట్టగా, ఒకటి అందుబాటులోకి రాగా మిగితా పనులు వివిధ ప్రగతి దశలో కలవు.

ట్రీ పార్కులు : పట్టణ ప్రాంత ప్రజలకు ప్రకృతిని అనుభవించే అవకాశాన్ని కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం. పట్టణ పౌరులకు ట్రీ పార్కులను జీహెచ్ఎంసీ పరిధిలో అందుబాటులోకి తేవడం జరిగింది. తద్వారా సహజ వాతావరణాన్ని, ప్రకృతిని అనుభవించేం దుకు అవకాశం ఏర్పడింది. దాంతో నగరవాసులకు ఆరోగ్యం, సాధారణ శ్రేయస్సు మెరుగుపడే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటి వరకు 406 ట్రీ పార్కులను ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్ జోన్‌లో 104 ట్రీ పార్కులను ఏర్పాటు చేశారు. అదేవిధంగా చార్మినార్ జోన్‌లో 23, ఖైరతాబాద్ జోన్‌లో 86, శేరిలింగంపల్లి జోన్‌లో 97, కూకట్‌పల్లి జోన్‌లో 56, సికింద్రాబాద్ జోన్‌లో ట్రీ పార్కులను ఏర్పాటు చేయడం జరిగినది.

సుందరంగా సెంట్రల్ మీడియన్ : రోడ్డు మధ్యలో పూల మొక్కలు పెంచడం వల్ల వాహన కాలుష్యాన్ని తగ్గించడంతోపాటుగా ఎదురుగా వచ్చే వాహనాలు లైటింగ్ పడకుండా నిరోధించడానికి సెంట్రల్ మీడియన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. వాహనదారులకు ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తుంది. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ ద్వారా ఇప్పటి వరకు 186 లొకేషన్‌లలో 176.32 కిలోమీటర్ల పొడవు గల సెంట్రల్ మీడియన్‌ను సుందరీకరించారు. ఎల్బీనగర్ జోన్‌లో 18 లొకేషన్‌లలో 27.64 కిలోమీటర్ల పొడవుతో ఏర్పాటు చేశారు. చార్మినార్ జోనల్‌లో 13 లొకేషన్‌లు 19.63 కిలోమీటర్లు, ఖైరతాబాద్ జోన్‌లో 26.3 కిలోమీటర్ల పొడవుతో 31 లొకేషన్‌లు, శేరిలింగంపల్లి జోన్‌లో 66 లొకేషన్‌లలో 62.17 కిలోమీటర్ల, కూకట్‌పల్లి జోన్‌లో 29.35 కిలోమీటర్ల పొడవుతో 38 లొకేషన్‌లు, సికింద్రాబాద్ జోన్‌లో 11.24 కిలోమీటర్ల పొడవు గల మీడియన్‌ను 20 లొకేషన్‌లలో సుందరీకరణ చేపట్టారు.

విలువలతో కూడిన విద్య సమాజానికి చాలా అవసరం



మెరిడియన్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో సీసీఎంబీ డైరెక్టర్ మంజుల రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

నేడు మారిన కాలమాన పరిస్థితుల్లో ర్యాంకులు, మార్కులే కాకుండా విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యా సమాజానికి చాలా అవసరమని సీసీఎంబీ డైరెక్టర్ మంజుల రెడ్డి అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల మెరిడియన్ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 'అస్తిత్వ' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ నాణ్యమైన విద్యా ప్రమాణాలతో పాటు సామాజిక విలువలు, క్రమశిక్షణ తో కూడిన విద్యను బోధించడం మనముందున్న తక్షణ కర్తవ్యమని అన్నారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియ చేసేలా నేటితరం బోధన ఉండాలని కోరారు. మెరిడియన్ పాఠశాల వ్యవస్థాపకులు మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్ట రేణుక మాట్లాడుతూ 25సంవత్సరాల క్రితం అత్యుత్తమ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన మెరిడియన్ స్కూల్ నేడు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించడం చాలా గర్వించదగిన విషయమని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా తమ విద్యా బోధన ఉంటుందని ఆమె పేర్కొన్నారు. మెరిడియన్ బోడుప్పల్ పాఠశాల చైర్మెన్ పి.మాధురిరెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అన్ని వర్గాలకు అందించే సంకల్పంతో మెరిడియన్ పాఠశాల ఏర్పాటు చేశామని అ దిశగానే తమ ప్రయాణం కో సాగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో మెరిడియన్ స్కూల్ సీఈవో డాక్టర్ ఉషారెడ్డి, డైరెక్టర్లు రాఘవేంద్రరెడ్డి, దీపకరణ్ రెడ్డి, పెసరు రాంగోపాల్ రెడ్డి, మల్కాజిగిరి ఏసీపీ నరేష్ రెడ్డి, కార్పొరేటర్ కొత్త చందర్‌గౌడ్, ప్రిన్సిపాల్ రోజాపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ-సంతోష్‌నగర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత అధికారులేదని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కేసీఆర్, కేటీఆర్ ఆదేశం మేరకు నియోజకవర్గం ఆవరణలో కార్పొరేటర్లు, అధికారులు, వైద్య అధికారులు సిబ్బందితో కలిసి సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సీఎం కేసీఆర్ పేదల సమక్షేమం కోసమే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాల న్నారు. సంపూర్ణ అంధత్వనివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి అధికార యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసింది. జీహెచ్ఎంసీ సహకారంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆయా శిబిరాలను నిర్వహించనున్నారు. ఇప్పటికే ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు కార్యాచరణ రూపొందించారు. మలక్‌పేట సర్కిల్-6లో మూసరాంబాగ్, ఓల్డ్ మలక్‌పేట, అక్బర్బాగ్, సైదాబాద్ డివిజన్లలో 10కంటి వెలుగు శిబిరాలు నిర్వహించనున్నారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరంలో పాల్గొనే వైద్యులు, సిబ్బందికి ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని ఏడు డివిజన్‌లలో 2.75 లక్షల జనాభా ఉన్నట్లు అంచనా. 18 ఏళ్ల నిండిన అందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారంలో ఐదు రోజులు ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు శిబిరాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కార్పొరేటర్లు, ఎంఐఎం అధ్యక్షులు, యాక్టివ్ సభ్యులు తదితరులు ఉన్నారు



మలక్‌పేట సర్కిల్-6లోని శిబిరాలు ఇవే...

మూసరాంబాగ్ సిరిపురం కమ్యూనిటీ హాల్, మూసరాం బాగ్ వడ్డెరబస్తీ వార్డు ఆఫీస్, ఓల్డ్ మలక్‌పేట సరేరా మిల్లియత్, ఓల్డ్ మలక్‌పేట, పద్మానగర్ కమ్యూనిటీహాల్, అక్బర్‌బాగ్, పల్టన్ కమ్యూనిటీ హాల్, అక్బర్‌బాగ్ కమ్యూనిటీహాల్, అజంపురా జట్పట్నగర్, బావునీ గుడ్డిబౌళి కమ్యూనిటీ హాల్, డబీర్పురా రోషన్లేకియా, సైదాబాద్ మహిళాభవన్.

రుణాలిప్పిస్తామంటూ మోసాలు

- నిందితుడిని అరెస్టు చేసిన సైబర్‌క్రైమ్ పోలీసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



రుణాలిప్పిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరస్తున్ని రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపిన వివరాల మేరకు తమిళ నాడుకు చెందిన రమేష్ ఏలుమలై జల్సా లకు అలవాటయ్యాడు. సులువుగా డబ్బులు సంపాదించాలని (పరారీలో ఉన్న) మరో నేరస్తు నితో చేతులు కలిపాడు. సులువుగా రుణాలిస్తామని వాట్సాప్, సోషల్‌మీడి యాలో ప్రచారం చేశారు. స్పందించిన వారితో చాట్ చేయడం, ఫోన్‌లో మాట్లాడడం చేశేవాడు. రుణాలిప్పి స్తామని అందుకు టీడీఎస్, జీఎస్‌టీ కట్టాలని వివిధ కారణాలు చెప్పి అందినకాడికి దండుకుంటున్నారు. ఇదే తరహాలో ఎల్బీనగర్‌కు చెందిన ఓ వ్యక్తిని గతేడాది నవంబర్‌లో పరిచయం చేసుకున్నారు. బాధితునికి వీడియోకాల్ చేసి తన పేరు రమేష్ అని తాము 'వర్మరాజ్' లోన్ సంస్థ నుంచి కాల్ చేస్తున్నామని పరిచయం చేసుకు న్నాడు. రూపాయి వడ్డీకే రూ.9కోట్లు ఇస్తామని రమేష్ నమ్మించాడు. ఆధార్‌కార్డు, ప్యాన్‌కార్డుతోపాటు బ్యాంక్ డిటేయిల్స్ తీసుకున్నాడు.

ఆ తర్వాత టీడీఎస్ పేరుతో రూ.9లక్షలు, జీఎస్‌టీ పేరుతో మరో రూ.8లక్షలను బాధితుని నుంచి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. చెప్పిన సమయానికి లోన్ రాకపోవడంతో మోసపోయినట్టు బాధితుడు తెలుసుకుని రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదుతో విచారణ చేపట్టిన ఇన్‌స్పెక్టర్ ఎం.శంకర్ అన్ని సాక్ష్యాలను సేకరించి నిందితుడిని చెన్నైయ్‌లో అరెస్టు చేశారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ బి.ఎమ్.ఆర్ సార్థా కన్వెన్షన్ మన్నెగూడలో జరుగుతున్న ఉపాధ్యాయుల మహాసభకు ఉపాధ్యాయులు భారీగా తరలిరావాలని వాయిస్ ఆఫ్ తెలంగాణ సంపాదకులు మానిక్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం తులిప్ గ్రాండ్‌లో ఆహ్వాన సంఘం నాయకులతో రేపు జరగబోయే మహాసభలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను విద్యకు దూరం చేసే అవకాశం ఉన్నటువంటి నూతన విద్యా విధానం 2020ను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ విద్యను కాపాడాలని అన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలి. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని గట్టిగా ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అన్నారు. రేపు జరిగేటటువంటి మహాసభలకు ఉపాధ్యాయులు కదిలి విద్యారంగ వికాసం కోసం జరుగుతున్న చర్చలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గాభవాని, రాష్ట్ర కార్యదర్శులు నరసింహారావు, వెంకట్, శారద శాంతి కుమారి, ఆహ్వాన సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు ఈ.గాలయ్య, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, కోశాధికారి బింగి రాములయ్య, జిల్లా అధ్యక్షులు గోపాల్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కల్పన, జిల్లా కోశాధికారి జగన్నాథ్ శర్మ, సుగంధ, జిల్లా కార్యదర్శులు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందకు కార్పొరేటర్ నివాళి



నవతెలంగాణ-ఎల్బీనగర్

మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ, రైతుబజార్, రిలయన్స్ పెట్రోల్ బంక్ పక్కన ఉన్న స్వామి వివేకానంద కాంస్య విగ్రహం వద్ద స్వామి వివేకానంద 160వ జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు గట్ల రవీంద్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి హాజరై ఆ మహనీయుని కాంస్య విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుల శివప్రసాద్, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, రాష్ట్ర ఎస్‌సి సెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పంతంగి రాముగౌడ్, నల్లెంకి ధనరాజ్ గౌడ్, తలటి రమేష్ నేత, సుధాకర్‌గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరోరా కాలేజీలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

నవతెలంగాణ-బోడుప్పల్

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని పర్వతాపూర్‌లోని అరోరా టెక్నాలజికల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ కాలేజీలో స్టూడెంట్ ఆక్టివిటీ కమిటీ మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యువజన ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, డిబేట్ పోటీలను నిర్వహించారు. నేటి ఆధునిక ప్రపంచంలో విద్యార్థులకు ఎదురైన సమస్యలపై పార్లమెంట్ నమూనాతో కూడిన యూత్ పార్లమెంటుని నిర్వహించారు.

ఈ సందర్భంగా హ్యుమానిటీస్ అండ్ అప్లైడ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు మరియు ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరూ అవలంబించాలని, అప్పుడే మన ధర్మం, ఆధ్యాత్మిక విలువలు భావితరాలకు అందించగలుగుతామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల జాతీయ యువజన దినోత్సవం నిర్వహించిన సాక్ మరియు ఎన్ఎస్ఎస్ టీమ్‌ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగ అధిపతులు, అధ్యాపక సిబ్బంది, సాక్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వేణుగోపాల్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ బాలకృష్ణారెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



అనుచిత వ్యాఖ్యలు చేసిన కార్పొరేటర్‌పై చర్యలు తీసుకోవాలి

- ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ



నవతెలంగాణ-సరూర్‌నగర్

ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌పై అసభ్య పదజాలంతో, వ్యక్తిగత దూషణలకు పాల్పడిన సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి అని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. గురువారం అరవింద శర్మ, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అరవింద్ శర్మ మాట్లాడుతూ బుధవారం సోషల్ మీడియా వేదికగా ఆకుల శ్రీవాణి మంత్రి కేటీఆర్‌పై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేసిందన్నారు. శ్రీవాణికి డివిజన్ సమస్యలు పట్టవని అన్నారు. మంత్రులను విమర్శిస్తే పెద్ద నాయకురాలు అవుతానని భ్రమపడుతున్నదని అన్నారు. భవిష్యత్తులో వ్యక్తిగత ఆరోపణలు మానుకోకుంటే తగిన బుద్ధి చెప్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట రెడ్డి, సాజీద్, రామాచారి, శేఖర్, వెంకటేష్ గౌడ్, కొండ్ర శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీరాములు, జగన్, రమేష్, ఊర్మిళ, అనురాధ, యాదమ్మ, రుకియ పాల్గొన్నారు.

యువత వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-నాగోల్

యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచిం చారు. స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకుని గురువారం ఉదయం నాగోల్ డివిజన్లోని బండ్లగూడ ఇందు అరణ్య నుంచి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 400 సభ్యులచే జాతీయ సమైక్యత రాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జాతీయ జెండాను చేతబూని ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఇందు అరణ్య నుంచి ముక్తిఘాట్ వరకు చేరుకొని అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్ దేశాలలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసాల ద్వారా మరియు వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి స్వామి వివేకానందదని ఆయన కొనియాడారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1984 సంవత్సరంలో ఆయన జన్మదినాన్ని భారత ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని వివరించారు. ఈ ర్యాలీలో హస్తినాపురం బీఆర్ఎస్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మెన్ ఈశ్వరమ్మ యాదవ్, హయత్‌నగర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, బీఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి, తూర్పాటి చిరంజీవి, కొప్పుల విఠల్ రెడ్డి, సాగర్ రెడ్డి, సత్యంచారితోపాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘట్కేసర్‌లో : ఘట్కేసర్ మున్సిపాలిటీ 3వ వార్డు పరిధిలోని చందుపట్లగూడ చౌరస్తాలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ ముల్లి పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మెన్ పలుగుల మాధవ రెడ్డి కమిషనర్ వేమన రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ముల్లిపావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీ 3వ వార్డు పరిధిలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, బండారు ఆంజనేయులు గౌడ్, కడుపొల్ల మల్లేష్, గట్టు మైసమ్మ ఆలయ ధర్మకర్త బొక్క జంగరెడ్డి, కీసరగుట్ట ఆయల ధర్మకర్త మెరుగు నరేష్, మున్సిపల్ మేనేజర్ అంజిరెడ్డి మాజీ సర్పంచి మోడబోయిన వెంకటేష్, నాయకులు దూసరి బాలరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోచారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వివేకానందుడు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి జాతీయ ఎస్టీ మోర్చ కార్యవర్గ సభ్యులు బిక్కు నాయక్, రాష్ట్ర ఓబీసీ నాయకులు రామోజీ పాల్గొన్నారు. అనంతరం బీజేపీ నూతన అధ్యక్షులుగా నానావత్ సురేష్ నాయక్‌ని జాతీయ ఎస్టీ మోర్చ కార్యవర్గ సభ్యులు బిక్కు నాయక్ సమక్షంలో జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, పోచారం మున్సిపల్ బీజేపీ నూతన అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాండు, కిషన్ నాయక్, జిల్లా నాయకులు కనకాచారి, శివకుమార్ నాయక్, మున్సిపల్ ఉపాధ్యక్షులు తౌర్యానాయక్, మోర్చ అధ్యక్షులు రావుల శ్రీకాంత్, విశ్వ జాదవ్ మరియు ఆకాశ్, తరుణ్, గుండె నరేష్ తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేటలో : నేటి యువతకు స్వామి వివేకానంద జీవితం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని బీజేవైఎం రాష్ట్ర నాయకులు రామిడి శూరకర్ణరెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడ గ్రామంలో రామిడి శూరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఔనత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన గొప్ప నాయకులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిడి వీరకర్ణ రెడ్డి, రవికాంత్, శ్రీనివాస్‌రెడ్డి, శివరాంరెడ్డి, శివకుమార్, శశివర్ధన్ రెడ్డి, రవితేజ, మహేందర్ రెడ్డి, శ్రీధర్‌నాయక్, వెంకటేష్, నరేందర్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ , రమేష్, భరత్ రెడ్డి పాల్గొన్నారు.

హయత్‌నగర్‌లో :

యుగపురుషుడు స్వామి వివేకానంద జయంతి వేడుకలను మన్సురాబాద్ డివిజన్ నందు కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి నేతృత్వంలో (జాతీయ యువజన దినోత్సవం) వేడుకలలో భాగంగా వివేకానందమార్గ్, సహార రోడ్ మార్గంలో ఉన్న వివేకానంద విగ్రహానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు విచ్చేసి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రధాన వక్తగా ఆలపాటి స్వామి వివేకానందుని విలువలను, స్ఫూర్తిని తెలియజేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవలు చేయడానికి మాత్రమే రాజకీయాలలోకి రావాలని, బ్రతినంత కాలం కాదు మనం మరణించిన కూడా మన గురించి తరతరాలైన మాట్లాడే చరిత్రగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు వంగా మధుసూదన్‌రెడ్డి, కళ్ళెం నవజీవన్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ కాలనీల సంక్షేమ సభ్యులు, పురప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దేశభక్తులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంతోష్‌నగర్‌లో : సైదాబాద్ డివిజన్ పరిధిలోని బీజేపీ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను పురస్కరించుకొని చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు. గురువారం ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యువత వివేకనంద స్వామి ఆశయ సాధనకు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలన్నారు. సమాజ సేవలో యువత ముందుకు రావాలని కోరారు. చెడు అలవాటులను దూరంగా అనుసరించి మంచి మార్గంలో అభ్యాత ప్రేమ అనురాగం నిజాయితీ సమాజంలో గుర్తింపు అన్నారు. యువత సమయం ప్రణాళికగా పనిచేస్తే అన్ని వర్గాల్లో అభివృద్ధి సాధ్యమన్నారు మనం ఎక్కడైతే నిజాయితీగా పనిచేస్తామో అక్కడ అన్ని రంగాల్లో మనమే ముందు ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు అభిమానులు కార్యకర్తలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని 7వ వార్డు కౌన్సిలర్ గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్ అన్నారు. గురువారం నాగారం పురపాలక సంఘం పరిధిలోని 7వ వార్డులో రూ.15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డుకు శిల్పానగర్ పార్కు దగ్గర శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణి రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కాప్రా



మీర్‌పేట హెచ్‌బీ కాలనీ పరిధిలో మంగాపురం కాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర రూ. 2కోట్లతో బాక్స్ డ్రైన్ వర్క్ నిమిత్తం శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక ముందు కూడా డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు శేఖర్ గౌడ్, బోదాసు రవి, నవీన్ గౌడ్, రామకృష్ణ, నిస్సార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీశ్
- గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన
- అధికారులకు పలు సూచనలు, సలహాలు

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



శామీర్‌పేటలోని నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలనీ, అన్ని శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా నిర్వహించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీశ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఈనెల 26వ తేదీన జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను నూతన కలెక్టరేట్‌లో మొట్టమొదటిసారిగా నిర్వహించనున్నందున ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. దీనికి సంబంధించి కలెక్టరేట్ ఆవరణను పరిశీలించారు. వేదికను రంగురంగుల పూలతో అందంగా ముస్తాబు చేయాలన్నారు. ఈ విషయంలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని సూచించారు. జిల్లాకు చెందిన ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శిస్తారనీ, అందుకు ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించే క్రమంలో వారికి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వేడుకలకు వచ్చే జిల్లా స్థాయి అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు, ప్రజల కోసం వేడుకలను తిలకించేందుకు వీలుగా ఉండేలా షామియానాలు (టెంట్లు), కుర్చీలు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులు పూర్తి బాధ్యత తీసుకుని ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. జాతి పతాకావిష్కరణ అనంతరం ప్రసంగించేందుకు, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి ఆయా పాటలను వినేందుకు అవసరమైన మైక్ సిస్టంను ఏర్పాటు చేయాలని ఐఅండ్‌పీఆర్ అధికారికి తెలిపారు. కలెక్టరేట్ ఆవరణతో పాటు ప్రాంగణం మొత్తం ఎలాంటి దుమ్ము, దూళి రాకుండా ఉండేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లు చేసి వాహనాల రాకపోకల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన పనులను చేయాలని రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసమూర్తి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాంమోహన్, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లుతో పాటు ఆయా శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

- జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అన్నారు. గురువారం నాగారం పురపాలక సంఘం పరిధిలోని నర్సరీలు , యాదాద్రి పార్కులను అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నర్సరీల్లోని మొక్కలను సంరక్షించి వచ్చే హరితహారం కార్యక్రమానికి కావాల్సిన మొక్కలను నాటుతూ నర్సరీల నుంచి సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా హరిత హరంలో నాటిన మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణిరెడ్డి, డీఈ రఘు, మేనేజర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని పునరుద్ధరించండి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నాగారం మున్సిపాలిటీలోని రాంపల్లి గ్రామంలో గ్రంథాలయాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి నాగారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. రాంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా ఉన్నందున విద్యార్థుల సౌకర్యార్థం ఉపాధ్యాయులను, సిబ్బందిని నియమించాలని మంత్రికి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో నిధులు కొరత, పలు సమస్యలు ఉన్నందున నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు గండి అంజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అరిగె రాములు, బీఆర్ఎస్ నాయకులు జమ్మల శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణారెడ్డి, సురేష్, ఐలేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



పి.జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా వెంకటాపురంలోని ఆయన విగ్రహం వద్ద అల్వాల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నంధికంటి శ్రీధర్ పాల్గొన్నారు.
నవతెలంగాణ-కాప్రా



మౌలిక సదుపాయాలు కల్పించాలని నిరాహార దీక్ష



నవతెలంగాణ-జవహర్‌నగర్

కాలనీలో మౌలిక వసతులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాం అంటూ కార్మికనగర్ వాసులు నిరసన తెలిపారు. గురువారం కార్పొరేషన్‌లోని 2వ డివిజన్ కార్మికనగర్ బస్తీవాసులు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రజా నాట్య మండలి మేడ్చల్ జిల్లా కార్యదర్శి వెంకటాచారి, సీపీఐ(ఎం) నాయకులు శ్రీనివాస్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంపింగ్ వాసనతో వ్యాధుల బారీన పడుతున్నారని ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వీధి దీపాలు, బస్తీ దవాఖానా, ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో చిన్నపిల్లలు చదువుకు దూరమవుతున్నారనీ, ఫాగింగ్ చేయకపోవడంతో దోమలతో డెంగీ బారీన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమిషనర్ వెంటనే చర్యలు తీసుకుని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు జంగిడి శ్రీనివాస్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



సాయిరామ్ నగర్‌లో హైందవ యువ సేన ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160 వ జయంతిని నిర్వహించారు. లింగారి హరీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు శ్రీకాంత్ గౌడ్, పవన్ చారి, నరేష్, యూత్ సభ్యులు సుశీల్, ఏ.హరీష్, వినయ్, వెంకట్, జగదీష్, అక్షయ్, ధీరజ్, శ్రీప్రణీత్ పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా

ఫెలోషిప్ ప్రేమ విందులో కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

బెరాక ప్రేయర్ హౌస్ చిన్న చర్లపల్లి చర్చిలో చర్లపల్లి ఫెలోషిప్ ప్రేమ విందు కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎఫ్ దైవ జనులకు క్రైస్తవ సోదర సోదరీమణులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షులుగా చర్లపల్లి పాస్టర్ ఫెలోషిప్ ఫౌండర్ అండ్ జనరల్ సెక్రెటరీ రెవ.బి.వి పాల్ వహించారు. ప్రెసిడెంట్ ఫిలిప్, ప్రభాకర్, మాణిక్యాలరావు జైపాల్ చిట్టిబాబు, సాధు సుందర్‌సింగ్ విద్యాసాగర్, సాంసంగ్, గుడిపల్లి రాజు, సామ్యూల్, అబ్రహం, నాయకులు పాల్గొన్నారు.



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చర్లపల్లి డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో కుషాయిగూడలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, మేడ్చల్-మల్కాజిగిరి (అర్బన్) జిల్లా యువ మోర్చ అధ్యక్షులు చల్లా ప్రభాకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కాప్రా

CHANGE OF NAME

I, **Vasantha Vadloori** R/O 7-88-8/1, Thangallapalle, Near Ambedkar Statue, Koheda, Siddipet, T.S. Changed My Daughter Name From **Vadloori Siri Laikya To Vadloori Siri Lekhya**.

SAWAN SABOO - 9440560256

PUBLIC NOTICE

The general public hereby informed that **SAGARIKA ACHARYA W/O.CHITTA RANJAN ACHARYA,** aged about 38 years, Occ: House Wife,Resident of Plot No. 1023, Asbestos Colony, Kukatpally, Post, Balanagar,Hyderabad., has approached the Shriram Finance Ltd., Chandanagar Branch, Hyderabad., by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **SAGARIKA ACHARYA W/O. CHITTA RANJAN ACHARYA,** and no claim or no objection of any kind thereafter will be entertained.

R. VENKATESHWAR RAO BALLB
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD. H. No. 8-3-29, Near Ramalayam Temple. Kukatpally, Hyderabad-72. Cell.: 9391093566

IN THE COURT OF THE HON'BLE XIX SENIOR CIVIL JUDGE AT: SECUNDERABAD.
O.S.No. 187 OF 2022

BETWEEN
1. Smt.Varsha Goyal w/o Late Ajay Kumar Goyal
2. Smt.Aditi Goyal d/o Late Ajay Kumar Goyal
3. Sri.Ankit Goyal s/o Late Ajay Kumar Goyal ....Plaintiffs

And

1. Tahsildhar, Secunderabad Revenue Mandal,S.D.Road,Secunderabad-500003
2. All Concerned ....Defendants

To,
All Concerned (Defendant No.2)

The above Plaintiffs have filed the above suit for Declaration to declare them as the Legal Heirs of the deceased Ajay Kumar Goyal in respect of Flat bearing No.801, 8th Floor, A Block, Necklace Pride, admeasuring 1280 sft plinth area with u/d/s of land admeasuring 44.90 sqyds in Municipal No.6-6-8 to 32 and 395, situated at Kavadiguda, Secunderabad. The case is posted to 06.02.2023. Any person or persons having any objections over the same may appear before the said court on 06.02.2023 at 10.30AM failing which the Hon'ble Court may proceed as per the law.

(BY ORDER OF THE COURT)
P.PANDU RANGANATH
P.SRIDEVI, Advocates
(Counsel for the Plaintiffs)
15-16/6, Mirzalguda, Malkajgiri, Hyderabad-47
Mobile:9849103457

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No.1698 of 2021

Between:
Union Bank of India, [A Govt. of India undertaking][formerly]Andra Bank rep.by its Manager, Credit Card Division Head Office, Koti, Sultan Bazar, Hyderabad. ...Plaintiff.

And

Ms.Ananthu Naga Sirisha, D/o Mr. A.Venkateswar Rao,Aged about 28yrs, Occ: Interior Designer,12-11-1390/1, Raghavendra Nagar, Jami Osmania, Hyderabad.
........Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 1698 of 2021 on the file of Hon'ble IX Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 1,80,964.90 pertaining to your credit card no. 4373-*******-9001. You are therefore directed to appear in person or through Advocate on 20.1.23 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18, Chikkadapalli,Hyderabad

IN THE COURT OF THE HON'BLE XXVI ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL CIVIL COURT, AT : HYDERABAD
I.A.NO. OF 2023
IN
I.A.NO. 2026 OF 2022
IN
I.A.No. 645 OF 2021
IN
O.S.No. 1095 OF 2014

Between:
M.Rama Chary ....Plaintiff

AND

Syed Abdul Saleem & Another .. Defendant

M.Rama Chary S/o Late Narsaiah, age 71 Yrs, Occ: Advocate,R/o H No 16-2-61/A/1/8/6, Alkber Bagh, Malakpet, Hyderabad ....Plaintiff.

Please take notice that the above matter is posted to23.01.2023 for your appearance either in person or through an advocate before the above Court on the above date by 10.30 AM,failing which you will be set ex parte and the Court will decide the matter in your absence.

(BY ORDER OF THE COURT)
D.JAGADISHWAR RAO
K.VEMA REDDY,P.RAJENDER REDDY
D.MANJULA,S.VENKATESHWARLU
K.SUMAN BABU,T.SRILATHA
S.V.MURALI KRISHNA
Advocates
Flat.NO. 302, 3rd Floor, H.No. 8-2-681/BA/B1, Owners Pride, Opp.Pizza Hut,Road.No. 12, Banjara 500034.Hills, Hyderabad-
Phone: 040 4708 1007, Mobile +91 9849012709, E-mail jagdish_dakappagari@yahoo.com

IN THE COURT OF THE VIT JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S.No. 2805 of 2019

Between:
Canara Bank, Afzalgunj Branch, Hyderabad ....Plaintiff

And

Sri K. Rajesh Lal and another .....Defendants

To,
1..Sri Rajesh Lal S/o Bangari Lal. aged about 47 years, Occ:Business, R/o H.No.11-6-391/6, Nampally, Darga Road, Hyderabad.PH NO: 9676720561.
2.Sri Suresh Lal S/o Bangari Lal, aged about 15 years, Occ: Business, R/o H. No.11-6-391/6, Nampally, Darga Read, Hyderabad. PH NO: 9618030387.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.**53,111/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 18th January, 2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N. Venugopala Rao
Advocate
2-234/2/1, Plot No: p Rocol No:4, SRL Colony Kothapet, Hyderabad

IN THE COURT OF HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM CHIEF JDGE CITI CIVIL COURT AT:HYDERABAD.
O.P.NO.1605 OF 2022

BETWEEN:
Jinukala Keerthana and Others ....Petitioner

AND

Akshara Logistic Rep by yeruva SrSruthi and thers ....Respondents.

To,
1. Akshara Logistic Rep by Yeruva Sruthi,Occ:Business,R/o.H.No.1-20, S.No.53,beside Rudra Filling Station, Bahadurpally,Dundigal.,(Driver of Lorry bearing No.TS 08 UD 9995)
....................................R1

Please take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case on 10-2-2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.Gurram Prabhakar,Advocate
H.No.5-3-51/P,4 & 5 ,Road No.1, Gautham Nagar,Vanasthalipuram ,Hyderabad.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT, AT: HYDERABAD.
O.S.No.2609 of 2022

Between:
Union Bank of India, [A Govt. of India undertaking][formerly]Andra Bank rep.by Manager, Credit Card Division Head Office, Koti, Sultan Bazar, Hyderabad. ...Plaintiff.

And

Mr. Raj Kumar, S/o Mr.T.Venkateswarlu, Aged 42yrs, Occ: Business,No. 104, Pattabhi Towers, RTC X Roads, Chikkadapally, Hyderabad -20
Or
Mr. Raj Kumar, S/o Mr.T.Venkateswarlu, Flat no. 3 1015 Janapriya Utopia, Hyderguda Village, Attapur, Hyderabad-48. ....Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 2609 Of 2022 on the file of Hon'ble II Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 3,76,593.99 pertaining to your credit card no ending with -6011. You are therefore directed to appear in person or through Advocate on 31.1.23 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18, Chikkadapalli, Hyderabad.Cell:98496-66587

PUBLIC NOTICE

The general public hereby informed that **VELUPULA ANJANEYULU S/O. LATE. V.SUDARSHAN,** aged about 43 years, Occ: Business, Resident of H.No. 14-36, Shakti Sai Nagar, Mallapur, Uppal, Medchal-Malkajgiri District., has approached the Shriram Finance Ltd., Miyapur Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **VELUPULA ANJANEYULU S/O. LATE. V.SUDARSHAN**, and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Part and Parcel of Open Plot bearing No. 114 North Part, admeasuring to an extent of 164 Sq.Yds., (Out of 492 sq. Yds), Plot No. 126 North Part, admeasuring 200 Sq.Yds., (Out of 400 Sq. Yds), and Plot No. 144 North Part, admeasuring 103.5 (Out of 207 Sq.Yds), thus the tota admeasuring 467.5 Sq.Yds., in Sy.Nos. 496/Part, 497/Part, 498/Part 500/Part, 585/Part, 586/Part, & 587/Part, Situated at Rampally-Dayan Village, Keesara Mandal, Medchal-Malkajgiri District, and bounded by: **BOUNDARIES OF PLOT NOS. 114 NORTH PART &PLOT NO. 126 NORTH PART**, NORTH: Plot No 115 and 125 SOUTH Plot Nos. 114 South Part and 126 South Part, EAST,100' Wide Road. WEST 40' Wide Road.

BOUNDARIES OF PLOT NOS.144 NORTH PART

NORTH Plot No.145.SOUTH :Plot No. 144 South Part.EAST: Neighbours Land WEST 30' Wide Road.

R. VENKATESHWAR RAO
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD. H. No. 8-3-29, Near Ramalayam Temple. Kukatpally, Hyderabad-72. Cell.: 9391093566

DRAFT PRACLUMATION
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE HUMNABAD
MVC NO. 578/2021

Sarswathi and another v/s Mohammed dead LRs and another
TO
R-1 Mohammed & Mohammed Kagalwala died his LRS.
a) Yousuf Ali s/o Fida Ali are 83 years Occu; Rtd, pvt. Job R/o H.No. 20-2-630/2, Kabutar Khan Hussaoni, A.am,Charminer, Hyderabad (T.S.) 500002

Whereas the above named petitioners have filed the application for grant of compensation to the court.
You are hereby to appear in this court in person or by a pleader duly instructed on the 25-01-2023 at 10-30 AM to show cause against the application falling wherein the said application will be heard determined Ex-parte.

Given under my hand and seal of the court this 29-12-2022

CMO
SENIOR CIVIL JUDGE
HUMNABAD

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE:CITY CIVIL COURT: AT HYD
E.P.NO. 116 OF 2008
IN
O.S.NO. 554 OF 2004

Between:
M/s Margadarsi Chit Fund Limited .. Decree Holder

and

Mr.K.Sriranga Sayi & Others. .... Judgment Debtors

Mr. K.Sriranga Sayi, S/o. K.Bapaiah , R/o. D.No.5-5-426, The Skyline English Daily, Mukharamjahi Road,Nampally,Hyderabad JDR.No.01

TO WHOMSOEVERIT MAY BE CONCERN

The below mentioned movable properties are brought for sale to realize the Decree Debt of Rs.4,19,815/. Hence this notice is hereby given to the public that the attached movables (in the above said case) will be sold by auction by the Bailif of the above said Court on 25-01-2003 at 10.30 A.M., at City Civil Court premises, Hyderabad. Whoever is interested in purchasing can attend and participate in bid which is open to one and all.

PROPERTY OF JDR.NO.1

1.Samsung Colour T.V, 2. H.C.L. Computer,3. Samsung Fridge,4. Akira DVD Player,5. Kenstar Air Cooler,6. Steel Almaraiah,7. Dining Table with 6 Chairs, 8. Wooden Sofa Set 1+6, 9. Hitachi AC,10. Dressing Table,11. Max Print M.R-27 Mission,12. Ruri Well Mission,13. Prima Mission,14. Office Tables-5,15. Executive Chairs-10

The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.

((BY ORDER OF THE COURT))
R.CHAKRADHAR,
ADVOCATE,
H.NO.6-1-295/1, II FLOOR, NEAR N.T.R.STATUE, PADMARAO NAGAR, SECUNDERABAD.

IN THE COURT OF THE HON'BLE IX ADDL., DISTRICT JUDGE, R.R. DISTRICT, AT L.B. NAGAR
O.S.No. 1011 of 2022

Between:
Md Narseen Begum and another ....Plaintiffs

And

Abdullah Khan and others ..Defendants

To
D15. P. Sambashiva Rao S/o late P. Venkata Krishna Murthy,
D16. P. Venkata Rama Rao S/o late P. Venkata Krishna Murthy,
D17. M. Padmavathy D/o late P. Venkata Krishna Murthy,
All R/o Plot No.303, Sri Sainikethan Apts.. A.S. Raju Nagar, Kukatpally Hyderagad.

NOTICE

Please take notice that the above suit has been filed by the plaintiff against you for Partition and Separate Possession of the above suit scheduled property and you have been arrayed as defendant No.15 to 17. That the above suit is posted on 09-02-2023 at 10.30 a.m. for your appearance before the above said Hon'ble Court. If you fail to appear on the above said date and time the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
M/S. K. SRINIVAS RAO,
Advocate
"SRI SAI NILAYAM"
9-1-1/36, Bapu Nagar, Langer House, Hyderabad.
Ph.No.9440727044

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD.
O.S.No. 5042 of 2022

Between:
Smt. Kilari Sharmila and others. ....Plaintiffs

AND

1. The Mandal Revenue Officer, Khairatabad Mandal, Hyderabad.
2. All concerned. ....Defendants

NOTICE

To
Whom so-ever-it may concern The General Public are hereby informed that the above named plaintiffs filed the above suit for declaration of legal heirs of late Kilari Sreekanth, expired on 16-5-2020, and the same is posted to 3-2-2023 for appearance of objectors. If any body any objection in the above case make it convenient to appear before the above Hon'ble court at 10.30 a.m. on 3-2-2023 either in person or through an advocate duly instructed by you. If you failed to appear the Hon'ble court on 3-2-2023, the matter will be decided on merits in your absence.

/BY ORDER OF THE COURT/
T. RAJESHAM,
ADVOCATE,
Flat No.E-3, H.No.16-11-511/D/272, Shali vahana nagar, Dilsukhnagar, HYDERABAD.
PHONE NO.9347804848

BEFORE THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT COURTS,AT KUKATPALLY
O.S.No. 427 OF 2019

Between:
L. Radhakrishna Hegde And another ....Plaintiffs

AND

M/s Korner Stone Constructions And 2 others. ..Defendants

NOTICE

To,
M/s Korner Stone Constructions, S. No. 192-198, Villa No. 90, Maytas Hill County, Bachupally, Quthbullapur, Rangareddy, Telangana, India. ..Defendant No.1

Take Notice that the Plaintiffs have filed a Suit for recovery of money against you and two others and you are hereby summoned to appear in this Court in person or by a duly appointed pleader on 23-01-2023.If you do not enter appearance either in person or through an' Advocate, duly instructed, the matter will be determined ex-parte.

//BY ORDER OF THE COURT//
Sd/-
RANJAN MATTHEW
ADVOCATE
302, Pavani Estates, Road No. 2, Banjara Hills, Hyderabad 500 034, Telangana.
Ph.No. 8374998666
Email: matthewranjan@gmail.com

IN THE COURT OF HONBLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE-Cum- X METROPOLITAN MAGISTRATE ::MEDCHAL-MALKAJGIRI DISTRICT
At : ATHIVELLI
O.S. NO: 798 OF 2022

Between:
BOOBNA LALIT KUMAR & 2 OTHERS ......Plaintiffs 1 to 3

And

THE MANDAL REVENUE OFFICER MEDCHAL MANDAL & 2 OTHERS ......Defendants 1& 2

That the above named plaintiffs filed the above suit for declaration to declare them as Class-1 Legal Heirs of deceased Late Smt. SUNANDA BOOBNA who died intestate 30.04.2019 Against you and another, said suit is posted on 30.01.2023 for objections. If any person or persons is /are having any objections may appear before the Hon'ble Court on dtd 30.01.2023 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.
SCHEDULE OF PROPERTY: All that the open plot in The immovable property situated at survey no 120, plot no 715 , admeasuring 266.66 sq.yds or 222.42 sq.mtrs Toopranpet village and grampanchayat, Choutuppal mandal. Yadari-Bongir district (than Nalgonda district), Telangana and bounded by:-North: Layout Road,South: Plot No.724,East: Plot No.716,West: Plot No 714

//By Order of the court//
Advocate on record of the suit: SD/-
Ho.No: 2-81/59/43 Dwaraka nagar phase 1, Chengicherla, Hyderabad 500098,
Ph:9618214652, Email: ybharath716@gmail.com

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-II Addl Metropolitan Magistrate MALKAIGIRI, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJIGIRI
O.S.No. 549 of 2020

Between:
UNION BANK OF INDIA (Erstwhile Andhra Bank)Having its branch at NAGARAM, Hyderabad ....PLAINTIFF

AND

M/s. SRI DHANALAKSHMI WOOD CARVING & ANOTHER
Defendant No.1&2

To,
1. M/s SRI DHANALAKSHMI WOOD CARVING Represented by its Proprietor, Mr. K. ANIL KUMAR CHARY, S/o K. BHARMA CHARY Aged: 37 Years, Occ: Business Plot No. 243, H.No. 2-11-28,Venkateshwara Nagar, H.B. Colony, Molula ali, Hyderabad - 500 040
2. Mr. K. ANIL KUMAR CHARY, S/o K. BHARMA CHARY Aged: 37 Years, Occ: Business H.No: 1-66, Nr Water tank, Opp Lotus Lamp Public School, Main Road, Boduppal, Hyderabad - 500 092

NOTICE TO THE DEFENDANT No. 1-2

WHEREAS THE ABOVE NAMED PLAINTIFF HAS BEEN FILED A SUIT VIDE O.S No. 549 of 2020 UNDER SECTION 26 RW UNDER ORDER VII RULE 1 TO 7 OF C.P.C, BEFORE HON'BLE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-II Addl Metropolitan Magistrate MALKAJGIRI: AT MALKAJGIRI AGAINST YOU AND THE SAME IS POSTED FOR YOUR APPEARANCE ON 01-02-2023. WHOEVER MAY BE CONCERNED TO THIS PETITION ARE HEREBY DIRECTED TO TAKE NOTICE AND APPEAR BEFORE THE HON'BLE COURT ON 01-02-2023.AT 10.30 AM IN PERSON FAILING WHICH TH PETITION WILL BE HEARD AND DECIDED IN YOUR ABSENCE.

BY ORDER OF THE HONBLE COURT
II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-II Addl Metropolitan Magistrate MALKAJG,AT MALKAJGIRI.
ADVOCATE FOR THE PLAINTIFF:
G.DURGA PRASAD, M.B.A., B.L I,R,P,M.,Plot No.308, Street No.8-N, Bhavani Nagar, Kapra, ECIL Post, Hyderabad- 500 062,CELL: 9849708498

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, YADADRI-BHONGIRI DISTRICT, AT :: ALAIR
O.S. No. 377 of 2022

Between:
Jalaja Mohan & others ....Petitioner/Plaintiffs

AND

The Thasildhar, Yadagirigutta & All Concerns. ....Respondent/Defendants

NOTICE

To,
All Concerned,
Please take notice that, Plaintiffs herein have filed the above suit for Declaration to declare Plaintiffs No. 1 to 4 as Legal Heirs of Late. K.V. MOHAN KUMAR S/o Late. K.V.Vasudeva Nair If anyone has any objections, make it convenient to appear on 20-01-2023 at 10:30 A.M before the above Hon'ble Court either in person or through your Advocates, failing which the matter will be decided as per Law.

SUIT SCHEDULE PROPERTIES A &B

SUIT PROPERTY – A

All the Suit Property – A bearing Plot No. 43, 64 & 65, admeasuring 322 Sq. Yds or 269.22 Sq. Mts, in Survey No. 76, 80, 81, 83, 84 and 85 in "Shreenilaya Enclaves" Situated at Kalwapally Revenue Village, Rajapet Mandal, in Yadadri-Bhongir Dist.,Under the Registered Sale Deed Vide Document No. 2403/2010 on dated 11 th March 2010, and boundaries are as follows:North : Neighbors Land South : Plot No. 63 & 44,East : 30" wide Road,West : 30" wide Road

SUIT PROPERTY – B

All the Suit Property – B bearing Open Land admeasuring 2823 Sq. Yds or 2360.31 Sq. Mts, Situated in Minijumle in Survey No.'s 567, 568, 570 and 571 at " Shreenilaya Enclaves " Masaipet Village of Yadagirigutta Mandal in Yadadri-Bhongir Dist. under the Registrated Sale Deed Vide Document No. 6445/2013 on dated 6 th May 2013, and boundaries are as follows:North : Land of N. Srinivas Reddy South : 30" Wide Road,East : 25" Wide Road,West : Neighbors & G.P. Road

(By order of the Court)
M/s KGB LAW SOLUTIONS
KONDRONPALLY.GIRI BABU
S. PRADEEP CHANDRA
ADVOCATES
O/o H.NO 3-10-20/79, R.T.C. Colony, Ramanthapur, Hyderabad. 500013.
Cell: 9063435330

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఇద్దరికి 15 రోజుల జైలు




నవతెలంగాణ-ముషీరాబాద్

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఇద్దరు వ్యక్తులకు 15 రోజులు శిక్ష పడింది. ముషీరాబాద్ ఇన్స్పెక్టర్ జహంగీర్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. మౌలాలికి చెందిన ఆటో డ్రైవర్ జి నారాయణ, రాంనగర్ చెందిన వ్యాపారి డి చేతన్ కుమార్‌లు రాత్రి సమయంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ఇదేంటని ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ అటుగా వెళుతున్న మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని స్థానికుల నుంచి పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. దాంతో వారిద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొని వారికి బ్రీత్ అనలైజర్ టెస్టులు చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచారు. ఈ మేరకు నిందితులు ఇరువురికి మెజిస్ట్రేట్ మహేందర్ 15 రోజుల శిక్ష విధించారు.

రంగురంగుల ముగ్గులతో పల్లెలను తలపిస్తున్న పట్టణం



నవతెలంగాణ-అడిక్‌మెట్

సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి సందర్భంగా పట్టణం రంగురంగుల ముగ్గులతో పల్లెటూరులను తలపిస్తున్నదని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. విజయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అడిక్ మెట్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగురంగుల ముగ్గులతో సంక్రాంతి సంబరాన్ని తీసుకువచ్చిన స్థానిక మహిళలకు ఆయన బహుమతులు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్థానిక మహిళ జ్యోతి కు మొదటి బహుమతి, మేడిబాయ్ బస్తికి చెందిన విద్యార్థిని చిలుముల అనూషకు ద్వితీయ బహుమతి అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ముగుల పోటీలో యువ నాయకులు ముఠా జై సింహ, నాయకులు మాధవ్, ప్రసన్న పాల్గొన్నారు.

విదేశీ యూనివర్సిటీలను వ్యతిరేకిద్దాం..

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్
- ఓయూలో నిరసన



నవతెలంగాణ-ఓయూ

విదేశీ యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ యూజీసీ ఇచ్చిన ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ యూనివర్సిటీలలో అధ్యాపక, పరిపాలన సిబ్బంది తదితర ఖాళీలు భర్తీ చేసి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పరచాలని, భారతీయ యూనివర్సిటీలను ప్రపంచ స్థాయి యూనివర్సిటీగా అభివద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ఎదుట గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్‌లు మాట్లాడుతూ ప్రాచీన భారతదేశంలో వివిధ దేశాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకునేటువంటి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన నలంద, తక్షశిల యూనివర్సిటీలను కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం తీసుకొచ్చి విద్యను కాషాయికరణ చేస్తున్నదన్నారు. మరొకవైపు ప్రయివేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే కుట్ర చేస్తుందన్నారు. దేశంలో విదేశీ యూనివర్సిటీలకు ఆహ్వానిస్తుండడంతో ఆయా దేశాలకు చెందిన యూనివర్సిటీలు పాఠ్య ప్రణాళికలు తయారు చేసేటప్పుడు వారికి అనుకూలంగా ఏర్పాటు చేసుకొని భారతదేశం మానవనరులను వారి దేశానికి తరలించుకునే విధంగా చేస్తాయని తెలిపారు. కావున దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అదేవిధంగా భారతీయ ప్రభుత్వ యూనివర్సిటీలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్యానందించే వరకు పోరాడుతామని తెలియజేశారు. వెంటనే యూజీసీ ఇచ్చిన విదేశీ యూనివర్సిటీల ఆహ్వాన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రహమాన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, ఓయూ కార్యదర్శి సత్య నెల్లి, ఓయూ సహాయ కార్యదర్శి ఉప్పల ఉదయకుమార్, నాయకులు రాజు, రాధాకష్ణ, గోపాల్, మధు, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్రో ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు
- హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీకి వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రైల్‌లో టికెట్, క్యాష్ మేనేజ్‌మెంట్ ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలను వెంటనే పరిష్కారించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్షులు జె. కుమార్ స్వామి, కోశాధికారి ఆర్.వాణిలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ మెట్రో రైల్‌లో పనిచేస్తున్న టికెట్, క్యాష్ మేనేజ్‌మెంట్ సేవలు చేస్తున్న ఉద్యోగులకు నాలుగున్నరేండ్లుగా వేతనాలు పెంచలేదని, గతంలో ఉన్న కాంట్రాక్ట్ ఏజెన్సీవారు కనీస వేతనాలు ఇవ్వకుండా దోపిడీ చేశారని తెలిపారు. పనిలో అనేక ఒత్తిడిలకు, భయభ్రాంతులకు గురి చేశారని, అందుకే ఉద్యోగులు మెరుపు సమ్మెలోకి దిగారని వారు గుర్తుచేశారు. అందుకని ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని మెట్రో ఎండీని కోరారు.

డిమాండ్లు ఇవే..

1. మెట్రోరైల్ కార్మికులకు కనీస వేతనాలు అన్‌స్కిల్డ్- రూ.18,486/-, సెమీ స్కిల్డ్ - రూ.20,488/-, స్కిల్డ్- రూ. 22,516/-, హై స్కిల్డ్ - రూ. 24,416/-లు వేతనంగా పెంచి ఇవ్వాలి.
2. ప్రతినెలా సి.ఎల్ ఇవ్వాలి. సిక్ లీవ్, ఎర్న్ లీవులు ఇవ్వాలి.
3. షిఫ్ట్ రోస్టర్‌ను వారానికి ఒకసారి మార్చాలి.
4. లేట్ ఫైన్‌ను తొలగించాలి. గ్రేస్ పీరియడ్ ఇవ్వాలి.
5. భోజన విరామం ఒక గంట ఇవ్వాలి.
6. మెట్రో రైల్ సేవలను ఉచితంగా అందించాలి.
7. ఈఎస్ఐ, పీఎఫ్ జమలలో అవకతవకలు తొలగించాలి.
8. సూపర్‌వైజర్స్ హరాస్మెంట్స్ ఆపాలి.

సీవరేజ్ పైప్ లైన్ పనులకు పోటా పోటీగా శంకుస్థాపనలు

- వేరువేరుగా శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



నవతెలంగాణ-అడిక్‌మెట్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ మాధవరావు కాలనీలో రూ. 58 లక్షల వ్యయంతో సీవరేజ్ పైప్ లైన్ పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీజేపీ గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్‌లు గురువారం పోటా పోటీగా వేరువేరుగా శంకుస్థాపనలు చేశారు. నూతన పైప్ లైన్ పనులకు నిధులు మంజూరు చేయించింది మేమంటే మేమం టూ బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు అంటున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్‌కు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఏ విధంగా మంజూరు అవుతాయో కనీస అవగాహన లేదన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దష్టికి తీసుకెళ్తే వెంటనే నిధులు మంజూరు అవుతాయని అపోహలో ఉన్నారన్నారు. నూతన అభివద్ధి పనులకు నిధులు మంజూరు కావాలంటే ప్రత్యేక ప్రాణాళిక రచించాలన్నారు. కేంద్ర మంత్రి చెప్పిన ఎవరు చెప్పినా వెంటనే నిధులు మంజూరు కావని.. కార్పొరేటర్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. తాను మాట్లాడిన మాటల్లో ఏవైనా తప్పుగా ఉంటే ప్రజలు ఏ శిక్ష వేసినా భరిస్తానని చెప్పారు. కార్పొరేటర్ తమ సవాల్‌ను స్వీకరిస్తారా అని ప్రశ్నించారు.

కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ మాట్లాడుతూ ఆరు నెలలుగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రత్యేక చర్యలు తీసుకొని కాలనీవాసులతో కలిసి జల మండలి ఎండీ దాన కిషోర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఎమ్మెల్యే కనీసం స్పందించలేదన్నారు. కనీసం మాధవరావు నగర్ కాలనీలో పర్యటించిన దాఖలాలే లేవని తెలిపారు. ప్రజల ఇబ్బందులు చూడలేక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేక చొరవ చూపించి జలమండలి ఎండీ దాన కిషోర్ తో సమీక్షించి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఈ సేవరేజ్ పైప్‌లైన్ పనుల ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి స్వయంగా వస్తారని



తెలిపిన ఎమ్మెల్యే.. ప్రోటోకాల్‌కు వ్యతిరేకంగా రాజకీయ లబ్ధి కోసం వారి పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రారంభించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తెరలేపిన కొత్త రకం రాజకీయాలకు అనుగుణంగా తాము కూడా ఇప్పట నుంచి ప్రోటోకాల్‌కు స్వస్తి పలికి తాము మంజూరు చేయించిన అభివృద్ధి పనులకు తామే శంకుస్థాపన చేస్తాం అని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం ఇలా హడావుడి చేస్తూ ప్రోటోకాల్‌కు విరుద్ధంగా శంకుస్థాపనలు చేయడం ఎమ్మెల్యేకు సబబుకాదని హితవు పలికారు.

చెస్ట్ హాస్పిటల్ కార్మికులకు వేతనాలివ్వాలి

- సీఐటీయూ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జీవో నెంబర్ 60 ప్రకారం చెస్ట్ హాస్పిటల్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని హాస్పిటల్స్ సీఐటీయూ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాపర్తి అశోక్ ,వైస్ ప్రెసిడెంట్ ఎస్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం వారు హైదరాబాద్ డీఎంఈకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు నెలలుగా ప్రభుత్వ హాస్పిటల్స్ లోని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ జీవో 60 ప్రకారం వేతనాలు ఇస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం, ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్ కార్మికులను చిన్నచూపు చూస్తూ రూ. 9000 ఇస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు తో న్యూ అగ్రిమెంట్ చేసుకోకుండా పాత కాంట్రాక్ట్‌తోనే నడిపిస్తు కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. ధరలు పెరిగి కార్మికులు ఇంటి కిరాయిలు కట్టుకోలేక, పిల్లల ఫీజులు చెల్లించలేక పోతున్నారని, కావున వెంటనే డీఎంఏ స్పందించి ,న్యూ అగ్రిమెంట్ చేసుకొని రూ.15,600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని యెడల జనవరి 17 నుంచి సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతామని హెచ్చరించారు.



క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి

- సీపీఐ(ఎం) నగర నాయకులు మహేందర్

నవతెలంగాణ-అంబర్‌పేట

క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఐ(ఎం) నగర నాయకులు మహేందర్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనిగంటి వెంకటేశ్ డిమాండ్ చేశారు. గురువారం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా అంబర్ పేట జోన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన పోటీలకు వారు హాజరై గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో క్రీడలకు అధిక నిధులు కేటాయించాలని, యువత క్రీడల్లో రాణించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. విద్యార్థి, యువతను ప్రోత్సహించి వారి నైపుణ్యాన్ని బయటికి తీసుకొచ్చే విధంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాలు ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జావీద్ నాయకులు రవి, శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లెనిన్ నాయకులు నాగేందర్, ప్రశాంత్, వేణు వేమన అజయ్, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక హక్కులతో పాటు సమానత్వానికి పోరాడాలి

- నవతెలంగాణ చైతన్య సమితి ఆవిర్భావ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

సామాజిక రాజకీయ హక్కులతో పాటు సమానత్వానికి పోరాడాలని ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తుప్పుడు నరసయ్య అధ్యక్షతన నవతెలంగాణ చైతన్య సమితి ఆవిర్భావ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన హరగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణలో దొరల పాలన ద్వారా పేదలను విద్య వైద్యానికి దూరం చేస్తూ ముఖ్యంగా యువతను ప్రజలను తాగుబోతులుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మతతత్వ పాలన కొనసాగుతుందని, సాంస్కృతిక చైతన్యంతో సమాజంలో నెలకొన్న స్తబ్దతను తొలగించాలన్నారు.వ్యవస్థాపక అధ్యక్షులు తుప్పుడు నరసయ్య మాట్లాడుతూ నవతెలంగాణ చైతన్య సమితి ద్వారా రాజ్యాంగాన్ని కాపాడుకుందామన్నారు. 'మద్యం మానుకో ఓటు విలువ తెలుసుకో' అనే నినాదంతో గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేస్తామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలైన ఆత్మగౌరవం, హక్కులు, అధికారం కోసం ప్రజలను చైతన్యం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్ హబీబా, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజేష్ ,కార్యదర్శి బాస వరలక్ష్మి, కోశాధికారి తుప్పుడు అంజమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు బి ఆంజనేయులు, సునీత ,సంపత్ ,కుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతలో ఆరోగ్య సమస్యలకు కారణాలు ఇవే..



- విరించి ఆస్పత్రి వైద్య నిపుణులు, యజమాన్యం

నవతెలంగాణ-బంజారాహిల్స్

యువతలో నానాటికీ పెరుగుతున్న పలు రకములైన ఆరోగ్య సమస్యలకు ముఖ్యంగా ధూమపానం, మద్యం, డ్రగ్స్ వాడడం, సోషల్ మీడియా, నగర జీవనం, పనిలో ఒత్తిడి, తగ్గుతున్న శారీరక శ్రమ కారణమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని బంజారాహిల్స్‌లోని విరంచి ఆస్పత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి వైద్య నిపుణులు యజమాన్యం, వక్తలు ప్రసంగించారు. డైరెక్టర్,క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు, డా. శ్యాం సుందర్ మాట్లాడుతూ.. నేటి యువతకు ఐదు అంశాలు ఎక్కువగా ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు. ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తితే వెంటనే కోలుకొనే సామర్థ్యం ఉన్న యువత ఎక్కువగా రహదారులపై ప్రమాదాల బారిన పడుతున్న వారిలో ఉన్నారనే విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని చెప్పారు. అందుకే యువత ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. దాంతో పాటూ యువత డ్రగ్స్, ఆల్కహాల్, స్మోకింగ్ వంటి పలు దురలవాట్లకు లోనవుతున్నారని హెచ్చరించారు. వీటి వలన తాత్కాలికంగా ఆనందం లభించినా నానాటికీ వాటిపై ఆధారపడే పరిస్థితి తలెత్తి పలు ఆరోగ్య సమస్యలను తెచ్చుకుంటున్నారని అన్నారు. మంచి ఆరోగ్య నడవడికను అలవర్చుకోవడంతో పాటు ఈ వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన హితవు పలికారు. సోషల్ మీడియా కూడా యువతను పట్టి పీడిస్తోందని వివరించారు. ఆధునిక నగర జీవన శైలి కారణంగా రాత్రిళ్లు క్లబ్ లలో గడపడం లాంటి పలు చర్యల వలన సరైన నిద్ర లేకపోవడంతో పాటూ క్లబ్ కల్చర్‌కు అలవాటు పడి మత్తు పానీయాలు ఎక్కువగా సేవించడం, డ్రగ్స్ తీసుకోవడం వలన యువతలో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని హెచ్చరించారు. ఇక సరైన వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం కూడా యువత ఆరోగ్యం పాడుకావడానికి కారణమవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో డా. ఏ,సాయి రవి శంకర్, సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్టు సీఈఓ మాట్లాడుతూ... తాము చేస్తున్న పని పట్ల ఆసక్తితో ఇష్టపడి పని చేయడం నేర్చుకోవాలని సూచించారు. ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, విరించి హాస్పిటల్ డా. సత్యన్నారాయణతో పాటూ పలువురు వైద్యులు, నర్సింగ్ పారామెడికల్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో పని చేసే మహిళా సిబ్బందికి రంగోలీ పోటీలను నిర్వహించారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సీఐటీయూ రాజీలేని పోరాటం



- సీఐటీయు జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీఐటీయు రాజీలేని పోరాటం చేస్తున్నదని సీఐటీయు సౌత్ జిల్లా కార్యదర్శి ఎం శ్రావణ్ కుమార్ అన్నారు. బెంగళూరులో జరుగుతున్న సీఐటీయు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని మలక్‌పేట్ మార్కెట్‌లో పేపర్ బెండల్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సీఐటీయు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ నెల 18 నుంచి 22 వరకు కర్ణాటకలోని బెంగళూరులో జరుగనున్న జాతీయ మహాసభలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులను శ్రమ దోపిడీ చేస్తోందని, దేశ సంపద కార్పొరేటు పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతుందని ఆయన విమర్శించారు. సీఐటీయూ మహాసభలు ప్రాధాన్యతతో కూడినవని అన్నారు. భవిష్యత్తులో మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడేందుకు ఈ మహాసభలో అనేక అంశాలపై తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఇలాంటి మహాసభలు జయప్రదం కావాలని దేశవ్యాప్తంగా జెండావిష్కరణలు, సభలు సమావేశాలు నిర్వహించి కార్మిక లోకాన్ని ఐక్యం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎండీ సలీం, కే వెంకటేష్, వీరభద్ర చారి, మల్లేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సంక్రాంతిని జీస్క్వేర్ ఎపిటోమ్ ఇంటిగ్రేటెడ్ సిటీ వద్ద వేడుక చేయండి!

నవతెలంగాణ : దక్షిణ భారతదేశంలో అతి ముఖ్యమైన పండుగ మకర సంక్రాంతి. ఈ పండుగ సంతోషం, ఉల్లాసం, సానుకూలతను ప్రజల జీవితాలకు తీసుకువస్తుందని నమ్మిక. ఈ శుభప్రదమైన పండుగను మరింత ఆనందమయంగా మారుస్తూ ఉత్సాహపూరితమైన బహుమతులను జీస్క్వేర్ ఎపిటోమ్ ఇంటిగ్రేటెడ్ సిటీ వద్ద వినియోగదారులకు అందించనుంది జీస్క్వేర్. ఈ ఆఫర్ కాలంలో ఈ భారీ ఇంటిగ్రేటెడ్‌సిటీ ని సందర్శించిన వినియోగదారులు 5 కార్లు మరియు 20 బైక్‌లను సొంతం చేసుకునే అవకాశం ఉంది. అంతేకాదు, ప్రతి రోజూ 100 బంగారం నాణెములను సైట్‌ను సందర్శించిన సందర్శకులకు అందిస్తామనే హామీ కూడా అందిస్తున్నారు. ఇక్కడితో ముగియలేదు... ప్లాట్ బుక్ చేసిన వినియోగదారులకు హాంగ్‌కాంగ్, మలేషియా, సింగపూర్ లేదా దుబాయ్ లాంటి దేశాలకు ఇద్దరు వెళ్లేందుకు పూర్తిగా చెల్లించిన ట్రిప్‌ను పొందవచ్చు. ఈ విదేశీ ట్రిప్ వద్దనుకుంటే 40 గ్రాముల బంగారం నాణెమును కూడా ఎంచుకోవచ్చు. వినియోగదారులు ఈ పండుగ సందర్భంగా ప్రత్యేక బహుమతులను చీరలు, టీషర్ట్‌ల రూపంలో ప్రతి రోజూ సైట్ సందర్శించిన ఎడల పొందవచ్చు. ఇక కుటుంబ సభ్యులతో కలిసి ఈ ప్రాజెక్ట్‌ను సందర్శిస్తే విభిన్న అనుభూతులనూ సొంతం చేసుకోవచ్చు.

మైత్రీ మూవీ మేకర్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్న బిస్లరీ

నవతెలంగాణ : పరిమిత ఎడిషన్ బాటిళ్లను విడుదల చేయడానికి బిస్లరీ నూతన చలనచిత్రాలు వాల్తేరు వీరయ్య, వీరసింహా రెడ్డిలకు సంబంధించి మైత్రీ మూవీ మేకర్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ అనుబంధంలో భాగంగా, వాల్తేరు వీరయ్య, వీర సింహరెడ్డి పరిమిత ఎడిషన్ బాటిళు 500 ఎంఎల్, 1 లీటర్లలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో అందుబాటులో ఉన్నాయి. ఈ అనుబంధం గురించి బిస్లరీ ఇంటర్నేషనల్ మార్కెటింగ్ హెడ్ తుషార్ మల్హోత్రా మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణా మార్కెట్లలో - వాల్తేరు వీరయ్య అండ్ వీరసింహా రెడ్డి - రెండు బ్లాక్బస్టర్ విడుదలలతో కూడిన రెండు లిమి టెడ్ ఎడిషన్ ప్యాక్లను ఆవిష్కరించడానికి తాము సంతోషిస్తున్నామన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ తరఫున రవిశంకర్ మాట్లాడుతూ.. బిస్లరీ వంటి లెగసీ బ్రాండ్తో భాగస్వామికావడం తమకు ఆనందంగా ఉందన్నారు. పరిమిత-ఎడిషన్ బాటిల్స్ ఈ చిత్రాలు, దిగ్గజ బ్రాండ్ రెండింటి సమష్టి స్టార్ తారాగణం పరిపూర్ణ సహజీవనానికి ప్రతీకలన్నారు. ఈ అనుబంధం ఆకర్షణీయమైన సంబంధాలను సృష్టిస్తుందని, పరిమిత-ఎడిషన్ బాటిళ్లపై స్థానిక ప్రేమను పెంపొందిస్తుందని తాము ఆశిస్తున్నామన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో న్యాయ విద్యలో రాణించాలి

- జస్టిస్ చంద్రయ్య



నవతెలంగాణ-ఓయూ

అంబేద్కర్ స్ఫూర్తితో న్యాయ విద్యలో రాణించాలని జస్టిస్ చంద్రయ్య అన్నారు. పరిశోధక విద్యార్థిని ఎల్ ఎల్ బి, ఎల్ఎల్ఎం విభాగాల్లో "గోల్డ్ మెడల్" సాధించి పి జి ఎల్ సెట్‌లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన నేహా అగర్వాల్‌కు 2023 ఓయూ లా డీన్ అవార్డును, గత సంవత్సరం జూనియర్ రీసెర్చ్ పెలోషిప్స్ సాధించిన 4 విద్యార్థులకు ప్రోత్సాహక అవార్డ్‌లను గాలి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. తెలంగాణ మొదటి మానవ హక్కుల కమిషన్ చైర్మెన్ జస్టిస్ చంద్రయ్య, పొలిటికల్ అనాలిసిస్ట్ సీనియర్ ప్రొ. నాగేశ్వర్, లాడ్ ఇన్ ప్రొ. గాలి. వినోద్ కుమార్, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ లా ప్రొ. వెంకటేశ్వర్లు, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక యాదవ్, మాజీ లీగల్ సెల్ డైరెక్టర్ డా. రాంప్రసాద్, డాక్టర్ నతానియల్, చేతుల మీదుగా అవార్డులు పదానం చేశారు. ఈ సందర్భంగా ప్రొ. గాలి వినోద్ కుమార్, సతీష్ చంద్ర, రచించిన " లెక్చర్స్ ఇన్ క్రిమినల్ " అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆ పుస్తకం రివ్యూ (విశ్లేషణ), వెంకటేశ్వర్లు చేస్తూ విదేశీ రచయితల కంటే మన రచయితల రచన సులభంగా ఉంటుందని, ఈ పుస్తకంవిద్యార్థులకు పరిశోధకులకు న్యాయవాదులకు న్యాయ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని, అన్ని ప్రయివేటు కళాశాలల్లో ప్రిన్సిపాల్‌లు ఈ పుస్తకాన్ని గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. అంబేద్కర్ మేధస్సును జనవరి 12, 1953 సంవత్సరంలో గుర్తించి గౌరవించిన ఓయూ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిందని గుర్తు చేశారు. గత సంవత్సరం నుంచి డీన్ అవార్డ్‌లను ప్రదానం చేస్తున్నట్టు ప్రొ. గాలి వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దృక్పథం రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై ప్రొ. నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రాజ్యాంగ మౌలిక సూత్రాలకు ప్రమాదం ఏర్పడిందని వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థ దేనిని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ స్వామి వివేకానంద, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావులని ప్రపంచ ప్రతిభావంతులని వీరిద్దరు స్ఫూర్తితో నవభారత నిర్మాణానికి రాజ్యాంగ మౌలిక సూత్రాల ఆధారంగా న్యాయవ్యవస్థ కృషి చేయాలని జనవరి 12న దేశంలో మొదటిసారిగా డీన్ అవార్డు ప్రకటించిన ఘనత ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అని ఆయన నిజమైన అంబేద్కర్ వాదని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రయివేటు లా కళాశాల ప్రిన్సిపల్ న్యాయ పరిశోధక విద్యార్థులు న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు. అవార్డ్స్ స్వీకరించిన విద్యార్థులను అతిథులు అభినందించారు. కార్యక్రమంలో ఆన్లైన్ ద్వారా లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రొపెసర్ అల్పషా , ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రో.లింబాద్రి లు ప్రసంగించారు.

అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో
ఫిబ్రవరి 13, 14 తేదీలలో అంతర్జాతీయ సదస్సు



అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ ఎండీ డాక్టర్ సంగీతారెడ్డి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ పేషెంట్ సేఫ్టీ కాన్ఫరెన్స్ (ఐహెచ్‌డీ) 9వ ఎడిషన్‌తో పాటుగా 10వ ఇంటర్నేషనల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విత్ ట్రాన్స్‌ఫార్మింగ్ హెల్త్‌కేర్ (టీహెచ్‌ఐటీ) సదస్సును 2023 ఫిబ్రవరి 13, 14 తేదీలలో న్యూఢిల్లీలో తాజ్ ప్యాలెస్‌లో నిర్వహించనున్నారు. అపోలో హాస్పిటల్స్ వ్యవస్థా పకుడు, చైర్మెన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దార్శనీకతను ప్రశంసిస్తూ రాబోయే 90వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఈ సదస్సు ఒక భాగం కానున్నది.

ఐపీఎస్‌సీ అండ్ టీహెచ్‌ఐటీ కాన్ఫరెన్స్ అనేది అపోలో హాస్పిటల్స్ అండ్ అపోలో టెలిమెడిసిన్ నెట్‌వర్కింగ్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించబడుతున్న అతిపెద్ద పేషెంట్ సేఫ్టీ అండ్ హెల్త్‌కేర్ ఐటి-ఆధారిత అంతర్జాతీయ సమావేశం, వాణిజ్య ప్రదర్శన. ఈ సదస్సుకు డాక్టర్ ప్రతాప్ సి రెడ్డితో పాటు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మెన్, జాయింట్ మేనేజింగ్ డెరెక్టర్, డాక్టర్ సంగీత రెడ్డి హాజరుకానున్నారు. 30 దేశాల నుంచి 200 మంది కిపైగా వక్తలు, 1700 మంది ప్రతినిధులు సదస్సులో పాల్గొం టారని అంచన వేస్తున్నారు. వ్యవస్థాపక దినోత్సవంను పురస్కరించుకుని కొనసాగుతున్న వేడుకలలో రాబోయే కాన్ఫరెన్స్ భాగంగా ఉంటుంది. ఇది అపోలో హాస్పిటల్స్ దూరదృష్టి గల వ్యవస్థాపకుడు, చైర్మెన్, ఆధునిక భారతీయ ఆరోగ్య సంరక్షణ రూపశిల్పి అయిన డాక్టర్ ప్రతాప్ సి రెడ్డికి అభినందనలు తెలిపే కార్యక్రమం అని అన్నారు.

"డ్రీం, డేర్, డిజైన్" అనే నేపథ్యంతో నిర్వహించే ఐపీఎస్‌సి ఒక లాభాపేక్ష లేని కార్యక్రమం. ఇది రోగి భద్రతలో క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడానికి, అభిప్రాయాలను, పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని అందించే ఆసియాలోనే అతిపెద్ద రోగి భద్రత-కేంద్రీకృత సదస్సు. ఈ సదస్సు పరిశోధన సహకారాలు, నెట్‌వర్కింగ్‌ను ఏర్పాటు చేస్తుంది. అపోలో టెలిమెడిసిన్ నెట్‌వర్కింగ్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించబడుతున్న భారతదేశంలో అతిపెద్ద కార్యక్రమం అని అన్నారు.

అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మెన్ మాట్లాడుతూ, "కోవిడ్ అనంతర ప్రపంచంలో అంతర్జాతీయ ఆరోగ్య సంభాషణలు, చర్చలు, అభిప్రాయాల మార్పిడిని ప్రోత్సహించడానికి కీలకమైన, భాగస్వామ్యులందరి మధ్య ఉమ్మడి అవగాహన ద్వారా సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించే అవకాశం ఉన్నది. దీనికి అనుగుణంగా, రోగి భద్రత, ఆరోగ్య సంరక్షణ ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ ముఖ్యమైన అంశాలపై అంతర్జాతీయ ఆరోగ్య సంభాషణల ద్వారా నిరంతర సంస్థాగత అభ్యాసాన్ని పెంపొందించడం, ఫ్రేమ్‌వర్క్‌ను అందించడం, పాలసీ డెవలప్‌మెంట్‌లో భాగస్వామ్యాన్ని మెరుగు పరచడంలో మేము ముందున్నందుకు గర్విస్తున్నాము. ఆరోగ్య సంరక్షణ మార్గదర్శకులుగా, నాణ్యతను నడిపించడం మా బాధ్యత . ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సేవలను సురక్షితమైనదిగా చేయడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ పేషెంట్ సేఫ్టీ 2021-2030 దశాబ్దంలో ఈ సమావేశాలను నిర్వహించడానికి మేము ముందంజలో ఉన్నాము" అని అన్నారు.

స్వామి వివేకానంద జయంతిలో పాల్గొన్న మంత్రి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఇసామియా బజార్‌లోని స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకల్లో పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్, మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు టీఎన్జీవోస్ యూనియన్ డైరీ అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో



టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా నూతన డైరీని హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణికి గురువారం ఆ సంఘం స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంట్ జిల్లా యూనిట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, ఎం.భాస్కర్, జాయింట్ సెక్రెటరీ జయంతి రెడ్డి, ఈసీ ప్రియాదేవ్ ఠాకూర్, కార్యవర్గంతోపాటు సెక్టోరియల్ ఆఫీసర్ రజిత, సూపరిటెండెంట్ జి. రాజ్‌కుమార్, అర్చన, అరుణ, లావణ్య, రమేష్, సూర్యప్రకాష్, కిరణ్, మీర్జా, శ్రీకాంత్ ఎండీఎం, అజీజ్, ప్రాథమిక సభ్యుల సమక్షంలో అందజేశారు.

నిలోఫర్ హాస్పిటల్ వద్ద రోగుల సహాయకులకు అన్నదానం

నవతెలంగాణ-సిటీబ్యూరో



టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో గురువారం నీలోఫర్ హాస్పిటల్ వద్ద సుమారు 800 మంది రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. ఆకలితో బాధపడుతున్న వారికి అన్నదాన చేయడం సంతృప్తిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఖాలీద్ అహ్మద్, ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-దుండిగల్

సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తూ సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యరకమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు, 3వ డివిజన్ కార్పొరేటర్ బి.వెంకటరామయ్య, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి.వెంకటరాజ్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ, కార్మిక చట్టాల సవరణ చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చూసే ప్రక్రియ బీజేపీ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. దీన్ని దేశంలో ఉన్న అన్ని రంగాల కార్మికులు ఏకమై ప్రతిఘటించాలన్నారు. కార్మిక చట్టాల సవరణ



పేరుతో నాలుగు లేబర్ కోడ్‌లుగా అమలు చేయాలని కేంద్రం చూస్తుందన్నారు. కార్మిక చట్టాలను, భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. దేశంలో 40 శాతం మంది కార్మికులు అసంఘటిత రంగంలో పని చేస్తున్న వారికి ఎలాంటి హక్కులు చట్టాలు లేక తీవ్రమైన అణచివేతకు గురవుతున్నారన్నారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు ఏడాదికి కనీసం 150 రోజులు పని కల్పించాలని సమగ్ర చట్టం చేయాలని కోరారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. మున్సిపల్ కార్మికులకు అసంఘటిత కార్మికులకు రాష్ట్రవ్యాప్త రంగాల్లో పని చేస్తున్న వారందరికీ కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పెంటయ్య, లింగమ్మ, నరసింహ, తదిరులు పాల్గొన్నారు.

బహుజనులంతా ఏకమై పోరాడాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాజ్యాంగ పరిరక్షణకు బహుజనులంతా ఏకమై పోరాడాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కే.ఏసురత్నం పిలుపునిచ్చారు. గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ (నల్లమల గిరిప్రసాద్ విజ్ఞాన కేంద్రం) సీపీఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ సమితి అధ్యక్షులు కత్తుల దుర్గయ్య ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య రక్షణ, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల సాధనకు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు యేసురత్నం, ఆత్మీయ అతిథిగా సీపీఐ మండల కార్యదర్శి ఉమామహేష్ హాజరై మాట్లాడారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మనకు రాజ్యాంగం కల్పించిన హక్కులను భావ ప్రకటన, వ్యక్తిగత జీవనం, ఘడితర హక్కులను కాలరాస్తుందన్నారు. ఇప్పుడున్న రోజుల్లో మనం ఏ దేవుణ్ణి మొక్కాలో, ఏ బట్టలు వేసుకోవాలో, ఏ తిండి తినాలో కూడా మోడీ ప్రభుత్వం నిర్ణయించే దిశగా పని చేస్తుందన్నారు. నేడు బీజేపీ ప్రభుత్వం మళ్ళీ రాజరిక పాలన తేవాలని చూస్తుందన్నారు. ప్రజలందరూ రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కు ద్వారా బహుజనులంతా ఏకమై తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీహెచ్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, ఎం.ఎఫ్.ఐ.డబ్ల్యూ నియోజకవర్గ అధ్యక్షురాలు ఉజ్జిని హైమావతి, పర్వీన బేగం, ఏఐటీయూసీ అధ్యక్షులు ఉజ్జిని హరినాథ్ రావు, బాబు, నర్సయ్య, సహదేవరెడ్డి, మల్లేష్, చంద్రయ్య, సుధాకర్, దేవానందం, శ్రీనివాస్, రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-కూకట్ పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంప్ కార్యాలయంలో గురువారం 80 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే కాకుండా, నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించడంలో దేశంలోనే తెలంగాణను అగ్రగామి నిలబెట్టారన్నారు. ఇప్పటికే కూకట్‌పల్లి నియోజకవర్గంలో 15వేల మందికి పైగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. నిరుపేద ఆడబిడ్డకు పెండ్లి చేసిన తర్వాత తల్లిదండ్రులకు ఈ పథకం ద్వారా వచ్చే రూ.1లక్షా 116 వేలతో ఉపయోగకరంగా ఉంటున్నాయన్నారు. నిరుపేదల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, మహేశ్వరి శ్రీహరి, పండాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

నవతెలంగాణ-బాలానగర్



ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయాల ప్రారంభం సందర్భంగా పోలీసులు అర్ధరాత్రి నుంచే ఎస్ఎఫ్ఐ నాయకుల ఇండ్లకు వెళ్ళి మరీ అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు బ్యాగారి వెంకటేష్ మాట్లాడుతూ పోలీసులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టులు చేస్తున్నారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వాని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అర్ధరాత్రి నుంచే ఇండ్లకు వెళ్ళి అరెస్ట్ చేసి ఎక్కడో దూర ప్రాంతాల పోలీసు స్టేషన్లకు తరలించడం సరికాదన్నారు. నిరంతరం విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా ఆయా జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్స్, గురుకులాలు, హాస్టల్స్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని పోరాడుతున్నా పట్టించుకోని ముఖ్యమంత్రిని నిలదీస్తామని అరెస్టు చేయడం సరికాదన్నారు. తక్షణమే అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

మాణిక్‌రావు థాక్రేను కలిసిన వెంగల్‌రావు



నవతెలంగాణ-కూకట్ పల్లి

ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపిట్టిన తర్వాత మొదటి సారిగా తెలంగాణకు వచ్చిన మణిక్ రావ్ టాక్రేని గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డితోపాటు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ డెలికేట్ మెంబర్ గొట్టిముక్కల వెంగళరావు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి స్వాగతం పలికారు.

నిత్యావసర సరుకులు అందజేయడం హర్షణీయం

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ అధ్యక్షులు పి.రామచంద్రయ్య ఆధ్వర్యంలో గురువారం బాలానగర్ డివిజన్ పరిధిలో గల నిరుపేద వృద్ధులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపనీ చేసుకోలేని నిరుపేదలు ఆర్థిక ఇబ్బందులతో ఒకపూట తింటూ, మరోపూట పస్తులతో ప్రతి నిత్యం అర్ధాకలితో అలమటించే వారిని గుర్తించి సీనియర్ సిటిజన్స్ నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమం



లో అసోసియేషన్ సభ్యులు పి.దయానంద్, సత్యనారాయణ, పి.ఎస్.రావు తోపాటు స్థానిక నాయకులు దారం వెంకటేశం గుప్తా, జెరిపోతుల రవీందర్, మహంకాళి సూరి, ఎన్.వి.రత్నం, సుజాతాగౌడ్, నర్రా దేవేందర్ రెడ్డి, నాగేందర్ గౌడ్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-శామీర్ పేట

మూడు చింతలపల్లి మండలం కొల్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్టీయూటీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో పీఆర్టీయూటీ ఎస్ 2023 క్యాలెండరును ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని అన్ని పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూటీఎస్ సంఘం బలపరచిన అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి భిక్షపతి, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు భాగ్యమణి, శ్రీనివాస ప్రభాకర్, రామచందర్, శ్రీనివాసబాబు, ముత్యం గౌడ్, పుష్ప, రాజశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అశోక్, రాజిరెడ్డి, రాష్ట్ర బాధ్యులు పద్మారెడ్డి, గురురావు, రమేష్, సంపత్‌కుమార్, రాధిక, కార్యదర్శిమధు సూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు శివలక్ష్మి, ఇందిరాకుమారి, పద్మావతి, రాణి పద్మశ్రీ, ఉమా మహేశ్వరి, హరిశంకర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ -దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, ఇన్‌చార్జి కమిషనర్ రామకృష్ణా రావు, డీఎంహెచ్ఓ నిర్మలతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో కంటివెలుగు కార్యక్రమంపై కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఉన్నత అధికారులతో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కంటి వెలుగు రెండో విడుత ఈ నెల 18వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు డివిజన్ల వారీగా ఉంటుందన్నారు. కంటి పరీక్ష కేంద్రాలు 6 నెలల పాటు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం, అవసరం ఉన్నవారికి కండ్లద్దాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని కంటి సమస్యల నుంచి విముక్తి పొందాలన్నారు. ఈ సదస్సులో కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు ఎన్ఎంసి మెడికల్ ఆఫీసర్ అజీజ్ ఖాసిమ్, ఉన్నత అధికారులు, శానిటేషన్ సూపర్వైజర్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S. NO. 63 OF 2021
Between:
Yandapally Ravinder Reddy, ... Plaintiff
AND
Ragula Anjaneyulu & others ... Defendants
To
(D-2) Ragula Vijay Kumar, S/o. Anjaneyulu, aged 22 years, Occ: Student, R/o Tellekunta, Gandhamalla Village, M.Thurkapally Mandal, Yadadri Bhuvanagiri district, presently residing at H.No.1-7-43-116, Saideepthi Apartment, Mahesh Nagar, Kapra, ECIL post, Medchal Malkajgiri district.
(D-3) Ragula Shivaram, Slo. Anjaneyulu, aged 19 years, Occ: Student, R/o Tellekunta, Gandhamalla Village, M.Thurkapally Mandal, Yadadri Bhuvanagiri district, presently residing at H.No.1-7-43-116, Saideepthi Apartment, Mahesh Nagar, Kapra, ECIL post, Medchal Malkajgiri district.
NOTICE
Please take summons that the above named plaintiff is filed the above suit against you and others, suit filed for Specific performance of Agreement of sale dated 26-03-2021 in respect of land in the Sy.No. 416 admg Ac.2-10 gts situated at Gandamalla Revenue Village, M.Thurkapally Mandal, Yadadri Bhuvanagiri district and the above suit is posted to 23-01-2023 for your appearance. Therefore you may appear in person or through an Advocate by 10-30 A.M. on 23-01-2023. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in ex-parte.
"BY ORDERS OF THE HON'BLE COURT "
PAILLA LINGA REDDY
Advocate,
H.No: 3-2-121/2,
Meena Nagar,Bhongir,
Yadadri Bhuvanagiri Dist
Cell: 9848026024
Place: Bhongir,
Date: 12-01-2023.

IN THE HONOURABLE COURT OF THE PRICIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
O.S.37/2022
BETWEEN:
State Bank of India, Main Branch, represented by its Chief Manager, Srikakulam. ...Petitioner/Plaintiff
AND
1)M/.s APNA Bhoomi Services rep by its Managing partner Smt. Leena Basanthi and another ...Respondents/Defendants
To
D-1) M/.s APNA Bhoomi Services rep by its managing partner Smt. Leena Basanthi, D/o Sivaji Prasad, aged 41 years R/o H.No.9-4-86/28/1A, 2nd floor, Salarjung Colony, Mehedipatnam, Hyderabad.
NOTICE TO THE DEFENDANT NO-1
Please Take notice that the above Suit O.S.37/2022 Stands Posted on 23-01-2023 for your appearance before the above Hon'ble Court. The Hon'ble Court ordered notice to you. Therefore you are hereby directed to appear before the Hon'ble Principal Senior Civil Judge, Srikakulam on 23-01-2023 at 10:30AM Either in Person or through an Advocate failing which the matter will be decided in your absence.
KOTHA TIRUMALA RAO
Advocate, Srikakulam.
9440550455
Dated : 05-01-2023

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDL. METROPOLITAN MAGISTRATE, R.R.DISTRICT, KUKATPALLY AT. PRASHANTHNAGAR
O.S.No.1131 of 2022 (New)
O.S.No. 674 of 2020 (Old)
Between: Canara Bank, Chandenagar Branch. R.R.Dist., ...Plaintiff
And
Sri Abhi Subramanyam ...Defendant
To
Sri Abhi Subramanyam S/o A. Brahmaiah, aged about 35 years, Occ: Business, R/o D.No:8-3-884/1/A/28, Vengal Rao Nagar, Madhura Nagar, SR Nagar, Hyderabad-500038 . PH NO: 9885621126.
Take notice that the above named Petitioner/ Plaintiff have instituted the above suit against you for recovery of Rs.7,75,630/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 19th January, 2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
//By Order of the Court//
N. VENUGOPALARAO
A. PRASHANTH KUMAR
ADVOCATES. 98492 64568
1-2-234/2/1, PLOT NO.2/P, ROAD NO.4, SRL COLONY, KOTHAPET, HYDERABAD

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDL. METROPOLITAN MAGISTRATE, R.R.DISTRICT, KUKATPALLY AT. PRASHANTHNAGAR
O.S.NO.1306 Of 2022
O.S.No. 405 of 2020
Between: Canara Bank, Chandanagar Branch R.R.Dist., ...Plaintiff
And
Sri K. Suresh ... Defendants
To
Sri K.Suresh S/o K.V.V.S.Subba Rao, Aged about 39 years, R/o D.No.14-81/140/5/1, F.No.105, Bhajrang Nivas, Maruti Nagar, Beeramguda, Ameenpur, Patancheuruvu, Medak-502032. PH NO:9704611176.
Take notice that the above named Petitioner/ Plaintiff have instituted the above suit against you for recovery of Rs.5,41,404/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 15 th February, 2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
//By Order of the Court//
N.VENUGOPALARAO
A.PRASHANTH KUMAR
ADVOCATES 98492 64568
1-2-234/2/1,PLOT NO.2/P,ROAD NO.4, SRL COLONY,KOTHAPET,HYDERABAD

CHANGE OF NAME
I, BHOGADI SUJATHA, W/o. BHOGADI PRABHU DHEER, aged about 49 years, Occupation: Doctor, residing at H.No. 10-5-7/10, UCO Bank Colony, Masab Tank, Hyderabad-500 028, Telangana, India, do hereby solemnly affirm and states an oath as follows: However my name, my date of birth and my Husband's name has been spelt in my Documents as follows:
My Name:
1. BHOGADI SUJATHA as per my Aadhaar & PAN Card and Passport
2. KOLA SUJATHA - as per my SSC
My Husband Name:
1. BHOGADI PRABHU DHEER
I hereby state that both names of myself refer to same person. I also state that name mentioned in the Passport, Aadhaar Card, PAN card is used for all official purposes, by myself. I hereby declare that if any litigation arises regarding the above said matter, I will be held responsible. What is said above is true and correct to the best of my Knowledge and belief and nothing has been concealed or misrepresented.

BEFORE THE DISTRICT CONSUMERS DISPUTES REDRESSAL COMMISSION AT KHAMMAM
C.C. NO. 01 OF 2022
Between :
దుంగ్రోత్ నాగరాజు ...వాది
మరియు
EASE MY TRIP PRIVATE PLANNERS ......ప్రతివాది
పైన పేర్కొన్న వాది విమాన టిక్కెట్లు రద్దు పైకం మొత్తం చెల్లించని కారణంగా ప్రతివాదిపై గౌరవ న్యాయస్థానమునందు డిక్లరేషన్ దావా వేసి ఉన్నారు. కావున పైన పేర్కొన్న దావాపై ప్రతివాది గాని, వారి తరపున న్యాయవాది గాని ది. 30.01.2023న ఉ.గం. 10.30 ని॥లకు వివరణ ఇవ్వవలసింది.
(గౌరవ న్యాయస్థానము వారి ఉత్తర్వులతో)
భూక్యా రమేష్
అడ్వకేట్, ఖమ్మం.
సెల్ : 9133879717

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE: IBRAHIMPATAN: R.R.DISTRICT: AT IBRAHIMPATAN.
O.S.NO. 1816 OF 2014
BETWEEN:-
K. Yadaiah .....Plaintiffs
AND
K. Ayyanna & others .....Defendants
To
Annepu Jangamma W/o Ramulu, aged 43 years, Occ: Household, R/o H.No.3-14-36/P.No.47, Shubodaya Colony, Mansoorabad, L.B.Nagar, Ranga Reddy District. ... Defendant No.27.
Whereas the above named Plaintiff has instituted the above suit for partition in respect of the suit lands against you and others. You are hereby summoned to appear in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the suit on 3-2-2023, at 10-30 A.M. Take notice in default of your appearance and to file written statement the suit will be heard and determined in your absence.
(BY ORDER OF THE COURT)
Mr. D. RAVINDER REDDY,
ADVOCATE
Ibrahimpatan, R.R.District.
Cell: 98491 93422

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: MAHESHWARAM: R.R.DISTRICT: AT MAHESHWARAM.
O.S.NO. 217 OF 2021
BETWEEN:
K.Sumitra & another ....Plaintiffs
AND
D.Shanthamma & others ....Defendants
To
1. M.Raavi Kumar S/o Margabandu, aged 51 years, Occ: Business.
2. P.Upender S/o Nagabushanam, aged about 50 years, Occ:Business.
3. P.Shivaraj S/o Shiva Kashaiah, aged about 55 years, Occ: Business.
All are R/o Hyderabad. .....Defendants No.3, 6 & 7.
Whereas the above named Plaintiff has Instituted the above suit for partition and declaration in respect of the suit lands against you and others. You are hereby summoned to appear in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the suit on 25-1-2023, at 10-30 A.M. Take notice in default of your appearance and to file written statement the suit will be heard and determined in your absence,
(BY ORDER OF THE COURT)
Mr. D. RAVINDER REDDY,
ADVOCATE
Ibrahimpatan, R.R.District.
Cell: 98491 93422

IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, L.B. NAGAR
I.A. No. 720 OF 2021
IN
OS No. 220 of 2016
Between:-
Pradeep Raj and others
Rep by its their GPA Holder and other's .....Petitioners/ Plaintifis
AND
Mr. Pratap Karan (died per Lr's) & others ....Respondents/ Defendants
To
1. Deep Karan, S/o. Pratap Karan Aged about: 59 Yrs, Occ: Business, R/o. H.No. 10-2-289/99, Shantinagar, Hyderabad.
2. Rajiv Raj S/o. Late Eashwar Raj Aged about: 51 Yrs, Occ: Business R/o. H.No. 7-1-212, Shiv Bagh, Ameerpet, Hyderabad.
3. Tarun Raj, S/o. Late Eashwar Raj Aged about: 51 Yrs, Occ: Business, R/o. H.No. 7-1-212, Shiv Bagh, Ameerpet, Hyderabad.
4. Sandhir Raj, S/o. Late Rohini Raj, Aged about: 45 Yrs, Occ: Business, R/o. H.No. 7-1-212, Shiv Bagh, Ameerpet. Hyderabad.
5. Ravi Karan, S/o. Late Maharaj Karan, Aged about: 57 Yrs, Occ: Business, R/o. H.No. 13-6-436/C/C/9, Rock Hill Colony, Nana Nagar, Hyderabad.
6. A. Pandurangam, S/o. Late Veeraiah. Aged about: 61 Yrs, Occ: Business, R/o. H.No. 16-1-506/3, Saidabad, Hyderabad.
7. P. Janaki Rama Rao, S/o, Madhava Rao, Aged about: 58 Yrs, Occ: Business, R/o. H.No. 12-34/8, Adarsh Nagar, Opp: IDPL Colony, Balanagar,Hyderabad
8. Sanjeev Karan, S/o. Late Sri. Tej Karan, Aged about: 56 Yrs. Occ: Business., R/o. H.No. 8-2-547, Road No.7, Banjara Hills, Hyderabad,
9. Shweta, W/o Late Arun Raj Aged about: 46 Yrs. Oce: Household, R/o. H.No. 2-1-212, Shiv Bagh, Ameerpet, Hyderabad.
10. Anuj Raj. S/o. Late Arun Raj Aged about: 26 Yrs, R/o. H.No. 7-1-212, Shiv Bagh, Ameerpet, Hyderabad.
11. Anil Karan, S/o. Late Sri. Iqbal Karan Aged about: 58 Yrs,Occ: Business, R/o. Shivam, H. No. 8-2-350/5, Road No 3, Banjara Hills, Hyderabad.
12. Smt. Sheela karan, S/o. Late Sri. Iqbal Karan, Aged about: 80 Yrs, Occ: Household, R/o.Shivam, H.No.8-2-350/5, Road No 3, Banjara Hills, Hyderabad.
It is intimated that the above I.A, No. 720/2021 in OS.NO. 220/2016 on the file of Hon'ble III Addl. District Judge, R.R. District at LB Nagar against the respondents/ defendants herein for Under Section 5 Limitation Act.
Please take notice that the petitioners/ plaintiffs has filed the IA No 720/2021 in OS No 220/2016. The said application is posted on 30-01-2023 for your appearance and reply if any, please make it convenient to appear before the Court of Hon'ble III Addi. District & Sessions Judge. R.R. District at L.B. nagar either personally or through advocate at 10:30 AM. on 30-01-2023 or else the matter will be decided in your absence in accordance with law.
(BY ORDER OF THE HON'BLE COURT)
P. Rajeshwara Rao,
Plot No 701, Prashanth Nagar, Vanasthalipuram, Ranga Reddy District.
Mobile No. 9848721528

IN THE COURT OF THE MACT CUM CHIEF JUDGE : CITY CIVIL COURTS : AT HYDERABAD.
O.P.NO. 164 OF 2022
Between:
Smt. P. Lakshmi & others .....Claimants
AND
A. Satyanna & others ....Respondents/ Respondents
NOTICE
To
Bandi Ravi, S/o. B. Balaraju,
R/o. Plot No.43, Dwarakamai Nagar,
Bagh Hayathnagar, R.R. Dist. - 500 070. ....(Respondent No.2)
Please take notice that the above named claimants have filed the case against you for grant of compensation on account of death of late P. Ravi Varma, in a motor vehicle accident.
That the above case is posted to 19-01-2023 at 10.30 a.m., for your appearance. If you fail to attend before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence, as per law.
(BY ORDER OF THE COURT)
T. VISHWARUPA CHARY
ADVOCATE
101, 1st Floor, Harikrishna Residency, H.No.11-10-1/A, Vijayapuri Colony, Road No.1, Kothapet, Hyderabad- 35.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDL. METROPOLITAN MAGISTRATE, R.R.DISTRICT, KUKATPALLY AT. PRASHANTHNAGAR
O.S.NO.1313 Of 2022
O.S.No. 403 of 2020
Between: Canara Bank, Chandanagar Branch R.R.Dist., ...Plaintiff
And
Sri Yaredla Ram Reddy and another ... Defendants
To
1. Sri Yaredla Ram Reddy, S/o Y.Lakshmi Narasimha Reddy, aged about 44 years, Occ: General Manager, R/o Plot No. 162, Flat No.302,Siri Enclave, Vignanpur Colony, Meerpet, Saroornagar, R.R.District-500070. PH NO:8498084940.
2. Smt Yaredla Madhavi W/o Y.Ram Reddy, Aged about 34 years, R/o Plot No. 162, Flat No.302, Siri Enclave, Vignanpur Colony, Meerpet, Saroornagar, R.R.District-500070. PH NO:9703263740.
Take notice that the above named Petitioner/ Plaintiff have instituted the above suit against you for recovery of Rs.4,46,096/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 15 th February, 2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
//By Order of the Court//
N.VENUGOPALARAO
A.PRASHANTH KUMAR
ADVOCATES 98492 64568
1-2-234/2/1,PLOT NO.2/P,ROAD NO.4, SRL COLONY,KOTHAPET,HYDERABAD

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDL. METROPOLITAN MAGISTRATE, R.R.DISTRICT, KUKATPALLY AT. PRASHANTHNAGAR
O.S.NO.1298 Of 2022
O.S.No. 409 of 2020
Between: Canara Bank, Chandanagar Branch R.R.Dist., ...Plaintiff
And
Sri K.N.Kamal Kumar and another ... Defendants
To
1. Sri K.N.Kamal Kumar S/o K.Dodappa, Aged about 35 years, Occ.Business, Represented by sole proprietor M/s. D K K Y R S S Enterprises, R/o H.No.2-131/A/G/9, NVS Residency, Near old Police Station Chandanagar, Hyderabad-500050. P H NO: 9908828043.
2. Karnakota Doddappa, S/o. Karnakota Shivalingam, aged about 62 years, R/o.C3-274, HUDA Colony, Beside MMTS Lane, Chandanagar, Hyderabad-500050. PH NO: 9160099850.
Take notice that the above named Petitioner/ Plaintiff have instituted the above suit against you for recovery of Rs.1,83,464/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 15 th February, 2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
//By Order of the Court//
N.VENUGOPALARAO
A.PRASHANTH KUMAR
ADVOCATES 98492 64568
1-2-234/2/1,PLOT NO.2/P,ROAD NO.4, SRL COLONY,KOTHAPET,HYDERABAD

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDL. METROPOLITAN MAGISTRATE, R.R.DISTRICT, KUKATPALLY AT. PRASHANTHNAGAR
O.S.NO.1311 Of 2022
O.S.No. 402 of 2020
Between: Canara Bank, Chandanagar Branch R.R.Dist., ...Plaintiff
And
Smt. Naneeta Bhati and others ... Defendants
To
1.Smt. Naneeta Bhati, W/o Hukmichand Bhati, aged about 39 years,Occ:Business, Represented by the Sole Proprietor M/s Jai Ganesh Home Appliances, R/o Shop No.16 Block-2, Sri Kalyan, RBR Complex,Miyapur, R.R.District-500050. P H NO : 9640463294.
2. Sri Hukmichand Bhati S/o Badrilal Bhati, Aged about 39 years,Occ: Business, R/o Shop No.16 Block-2, Sri Kalyan RBR Complex,Miyapur, R.R. District-500050. P H NO: 9246363291.
3. Sri Choturam Bhati, S/o. Madan Lal Bhati, Aged about 39 Years,R/o. H.No. 23-112/A, Ashok Nagar Colony, Ganesh Temple, R.C.Puram,Medak-502032. PH NO: 8019998921.
Take notice that the above named Petitioner/Plaintiff have instituted the above suit against you for recovery of Rs.3,22,070/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 15 th February, 2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
//By Order of the Court//
N.VENUGOPALARAO
A.PRASHANTH KUMAR
ADVOCATES 98492 64568
1-2-234/2/1,PLOT NO.2/P,ROAD NO.4, SRL COLONY,KOTHAPET,HYDERABAD

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE cum-XIV ADDL. METROPOLITAN MAGISTRATE, R.R.DISTRICT AT HAYATHNAGAR
O.S.No.932 OF 2022
BETWEEN:-
Jaini Revathi & 3 Othere .....PLAINTIFFS
AND
1.The Mandal Revenue Officer, Abdullapurmet Mandal.
2.All concerned ....DEFENDANTS
To,
All Concerned.
That the above named Plaintiffs filed the above suit for declaring them as the only Legal Heirs of Late Jaini Koteshwar Rao S/o. Prem Chander Mohan and to succeed the suit schedule property i.e., the land bearing Plot No.39, admeasuring 200 Sq. yards equivalent to 167.23 Sq. meters in Sy.No.283/AA situated at Ragannaguda H/o. Turkayamjal village, Hayathnagar Mandal (now under Abdullapurmet Mandal), R.R.District.
That the above suit is posted on 06-02-2023 before the above said Hon'ble Court for objections if any from general public and objections from anybody with regard to title may appear the above said Hon'ble Court on 06-02-2023 and may file their objections if any, otherwise the Hon'ble Court may proceed legally if any objections are not received by the said date.
HARI KRISHNA DORNALA
Advocate,
Flat No.301, Shankar Nilayam, Road No.1, Haripuri Colony, Kothapet, Hyderabad-102
TS/3336/2001
Cell No.98663 27820

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM VI METROPOLITAN MAGISTRATE MEDCHAL MALKAJGIRI, AT: L.B.NAGAR
O.S.NO. 372 OF 2022 (old Number)
O.S No. 2742 OF 2022 (New Number)
Between:
Smt. Pachipulusula Varalakshmi Kumari .....Plaintiff
AND
Pasala Jyothi & Others ....Defendants
To
Balla Jyothi W/o. B. Balram
Aged about: 28 years, Occ: Housewife, R/o. H.No. 2-12-69, Beerappaguda, Uppal Mandal, Medchal-Malkajgiri District.
Please take notice that the above named plaintiff had filed the above suit against you and others for suit filed for declaration and for cancellation of registered documents. In the above suit as you are not taking the notice and avoiding the same, thus the Hon'ble Court was please to order notice through substitute service, by publishing the same in the news paper. Thus, take notice that the above suit is posted to 25.01.2023 for your appearance.
Therefore please take notice and appear in person or through advocate before this Hon'ble II Addl. Junior Civil Judge Cum VI M.M. Medchal-Malkajgiri District at L.B.Nagar on 25.01.2023 at: 10:30 AM. Failing which the matter will be adjudicated in your absence.
(By order of the court)
G.V.S. RAMAIAH NAIDU
VENKATESHWARI
M.B.MANDAKINI
M.SANDHYARANI
ADVOCATES
Flat No. 202, 12-5-35, Deepthi Chambers, Opp:N.I.N, Tarnaka, Secunderabad.
Cell: 9246536536

నవచిత్రం

దర్శకుడికే ఆ క్రెడిట్ : హరీష్ శంకర్



సన్నీ, దివి, హన్షిత, హర్షిత్‌రెడ్డి, సుబ్బరాజు, హరీష్‌శంకర్

ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5తో హరీష్ శంకర్, నిర్మాత దిల్‌రాజు కలిసి 'ఏటీఎం' అనే వెబ్ సీరీస్‌ని రూపొందించారు. వీజే సన్నీ, కృష్ణ, రవిరాజ్, రాయల్ శ్రీ, దివి తదితరులు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సి.చంద్రమోహన్ దర్శకత్వం వహించారు. ఈనెల 20న రాబోతున్న ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా దర్శకుడు చంద్ర మోహన్ మాట్లాడుతూ, 'ఈ కథను నాకు ఇచ్చి చేయమని చెప్పిన హరీష్ శంకర్‌కి థ్యాంక్స్' అని తెలిపారు. 'హరీష్ శంకర్ ఆలోచనల్లోంచే ఈ ఏటీఎం కథ పుట్టింది. దర్శకుడు చాలా బాగా తెరకెక్కించారు. నటీనటులంతా కూడా చక్కగా నటించారు' అని నిర్మాత హన్షిత అన్నారు. మరో నిర్మాత హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, 'సుబ్బరాజు ఈ సినిమాలో నటించినందుకు థ్యాంక్స్. ఏటీఎంలో నటించిన నలుగురు కుర్రాళ్లు అద్భుతంగా నటించారు' అని తెలిపారు. డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ.. 'ఈ సినిమాకు ప్రశంసలు వస్తే.. అవన్నీ దర్శకుడు చంద్ర మోహన్‌కు మాత్రమే దక్కాలి. సినిమాను అద్భుతంగా తీశారు. బడ్జెట్ విషయంలో సహకరించిన జీ5 టీంకు థ్యాంక్స్' అని చెప్పారు.



తమన్, శ్యామ్, శరత్‌కుమార్, జయసుధ, వంశీపైడిపల్లి, దిల్‌రాజు, శ్రీకాంత్

తెలుగులోనూ బ్లాక్‌బస్టర్ ఖాయం

విజయ్, వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'వారసుడు' (తమిళంలో వారిసు). రష్మిక మందన్న కథానాయికగా నటించిన ఈ చిత్రాన్ని శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా పతాకాలపై దిల్ రాజు, శిరీష్, పరమ్ వి పొట్లూరి, పెరల్ వి పొట్లూరి నిర్మించారు. ఈనెల11న తమిళంలో విడుదలైన 'వారిసు' అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించి బ్లాక్ బస్టర్ విజయం సాధించింది. ఈనెల 14న 'వారసుడు'గా తెలుగులో విడుదల కానుంది.

ఈ సందర్భంగా దర్శకుడు వంశీ పైడిపల్లి మాట్లాడుతూ,'కష్టాల్లో కూడా మనకి తోడు ఉండేది మన కుటుంబమే. ప్రతి కుటుంబంలోనూ లోపాలు ఉంటాయి. కానీ ఉన్నది ఒకటే కుటుంబం. ఈ ఆలోచనతోనే వారసుడు కథ పై వర్క్ చేశాం. తమిళనాట ఈ సినిమాకి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. సినిమా చూసి అందరూ నిలబడి క్లాప్స్ కొడుతుంటే కన్నీళ్ళొచ్చాయి. 14వ తేదిన అదే రెస్పాన్స్ తెలుగు ప్రేక్షకుల నుండి వస్తుంది. ఎందుకంటే ఇది ఒక తెలుగు గుండె తీసిన సినిమా. దిల్ రాజుకి కృతజ్ఞతలు' అని తెలిపారు.

"బొమ్మరిల్లు' సినిమాని శాంతి థియేటర్‌లో చూస్తున్నపుడు ఒక ఫోన్ కాల్ వస్తే నేను ఏడ్చా. మళ్ళీ ఇన్నాళ్ళకు ఈ సినిమా చూస్తున్నపుడు కన్నీళ్లు వచ్చాయి. ఇది అనుకున్నది నిజం అవ్వడం వలన వచ్చే ఆనందం, సినిమాతో కనెక్ట్ అయితే ప్రేక్షకులు ఇచ్చే ఆదరణ' అని నిర్మాత దిల్‌రాజు అన్నారు.

శ్రీకాంత్ మాట్లాడుతూ,'దర్శకుడు వంశీ పైడిపల్లికి, తమిళ ఇండస్ట్రీలో సినిమా నిర్మించి, అక్కడ సూపర్ హిట్ కొట్టిన నిర్మాత దిల్ రాజుకి కంగ్రాట్స్. నేను తొలిసారి తమిళ్‌లో చేసిన సినిమా సూపర్ హిట్ కావడం ఆనందంగా ఉంది. ఇదొక హార్ట్ టచింగ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. తమిళ్‌లో ఎంత పెద్ద హిట్ అయ్యిందో తెలుగులో కూడా అంతకంటే పెద్ద విజయం సాధిస్తుందని నమ్మకం ఉంది' అని చెప్పారు.

ఏ సన్నివేశాన్నీ ఊహించలేం



శివ కందుకూరి, రాశిసింగ్

శివ కందుకూరి, రాశి సింగ్ హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'భూతద్దం భాస్కర్ నారాయణ'. పురుషోత్తం రాజ్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తూ స్నేహల్ జంగాల, శశిధర్ కాశి, కార్తీక్ ముదుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్, విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ఈచిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం ఫస్ట్‌లుక్ నుంచి రీసెంట్‌గా విడుదల చేసిన మోషన్ పోస్టర్ వరకూ సినిమా కాన్సెప్ట్‌ని ఇన్‌సర్ట్ చేసి వైవిధ్యంగా ప్రెజెంట్ చేసిన నిర్మాతలు ఈ చిత్రాన్ని మార్చి 31న విడుదల చేస్తున్నారు. ఈ ప్రకటనని కూడా చిన్న మోషన్ పోస్టర్‌తో ఎనౌన్స్ చేయటం విశేషం.

'ఈ సినిమా థియేటర్‌కి వచ్చిన ప్రతి ప్రేక్షకుడికి ఎడ్జ్ ఆఫ్ ద సీట్‌గా ఉంటుంది. ఈ చిత్రంలో ఏ సన్నివేశాన్నీ ముందుగా ఊహించడం చాలా కష్టంగా ఉండేలా దర్శకుడు స్క్రీన్‌ప్లే ఉంటుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి' అని చిత్ర బృందం తెలిపింది.

ఈ చిత్రానికి సంగీతం: శ్రీచరణ్ పాకాల, విజయ్ బుల్గానిన్, డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: గౌతమ్ జి, ఎడిటర్: గ్యారీ బిహెచ్, ప్రొడక్షన్ డిజైనర్: రోషన్ కుమార్, స్టంట్స్: వింగ్ చున్ అంజి.

సకుటుంబ కథా చిత్రం



ప్రియా భవానీ శంకర్, సంతోష్‌శోభన్

సంతోష్ శోభన్, ప్రియా భవానీ శంకర్ జంటగా నటించిన సినిమా 'కళ్యాణం కమనీయం'. ఈ చిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మించింది. పెళ్లి నేపథ్యంతో సాగే ఆహ్లాద కరమైన కథనాలతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈనెల 14న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ సందర్భంగా నిర్వహించిన చిత్ర ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ, 'చిరంజీవి బాలకృష్ణ సినిమాలతో సంక్రాంతికి మళ్ళీ ఒక కళ వచ్చింది. వాళ్ళ సినిమాలతో పాటు మా సినిమా కూడా రిలీజ్ అవ్వడం హ్యాపీ. ఇప్పటివరకు నేను చేసిన సినిమాల కంటే ఇది చాలా కొత్తగా ఉంటుంది' అని తెలిపారు. 'సినిమాలో చేసిన శృతి క్యారెక్టర్ ఎలాంటిదో నాది ఇంచుమించు అలాంటి క్యారెక్టరే' అని ప్రియ భవాని శంకర్ చెప్పారు. దర్శకుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ, 'జీవితంలో నేర్చుకోవాల్సిన చాలా పాఠాలు ఈ సినిమాలో ఉన్నాయి. ఈ సంక్రాంతికి సకుటుంబ సపరివార సమేతంగా చూడదగ్గ సినిమా ఇది' అని అన్నారు.




దర్శకుడు త్రినాథరావు నక్కినతో 'క్షణం ఒక యుగం' చిత్ర బృందం

మెప్పించే భిన్న ప్రేమ కథ

శ్రీ రూపా ప్రొడక్షన్ పతాకంపై మనీష్, మధునందన్, లావణ్య, అక్సాఖాన్, అలివియా ముఖర్జీ హీరో, హీరోయిన్స్‌గా తెరకెక్కిన చిత్రం 'క్షణం ఒక యుగం'. శివబాబు దర్శకత్వంలో రూప నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను డైరెక్టర్ నక్కిన త్రినాథరావు గ్రాండ్‌గా విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ, 'పోస్టర్ చాలా బాగుంది. పోలీస్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గెటప్‌లో ఉన్న రూప పోస్టర్‌ను చూడగానే ఇది పోలీస్ కథ అనుకున్నాను. అయితే ఇది లవ్ స్టోరీనే అయినప్పటికీ కథ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది' అని అన్నారు. 'నటీనటులు, టెక్నీషియన్లు అందరూ ఫుల్ సపోర్ట్ చేయడంతో సినిమా బాగా వచ్చింది' అని చిత్ర నిర్మాత రూప చెప్పారు. చిత్ర దర్శకుడు శివ బాబు మాట్లాడుతూ,'మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా అందరికీ కచ్చితంగా నచ్చుతుంది' అని తెలిపారు.

దేశం కోసం భగత్ సింగ్



రాఘువ

తెలుగు సినీ చరిత్రలో ఎవరూ ఇంతవరకు చేయనటువంటి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుల చరిత్రను ఆధారంగా చేసుకుని అద్భుతంగా తెరకెక్కించిన చిత్రం 'దేశం కోసం భగత్ సింగ్'. ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుని, విడుదలకు సిద్ధంగా ఉంది.

గతంలో 'అన్నల రాజ్యం, నాగమనాయుడు, రాఘవేంద్ర మహత్యం' లాంటి చిత్రాలను నిర్మించిన నాగలక్ష్మి ప్రొడక్షన్స్ అధినేత రవీంద్ర గోపాల ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. రవీంద్రజి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ, నిర్మించారు. దేశ భక్తి నేపథ్యంలో నిర్మించిన ఈ చిత్రంలో రవీంద్ర గోపాల, రాఘవ, మనోహర్ ప్రధాన పాత్రల్లో, సూర్య, జీవా, ప్రసాద్ బాబు, అశోక్ కుమార్, సుధ ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి కెమెరా : సి.వి.ఆనంద్, సంగీతం: ప్రమోద్ కుమార్, మాటలు: సూర్యప్రకాష్, రవీంద్ర గోపాల, పాటలు: రవీంద్ర గోపాల, ఎడిటింగ్: రామారావు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, నిర్మాత: రవీంద్రజి.



ఆటలు

మన ఆటలో మాయ చేస్తారా?



• పతకంపై కన్నేసిన టీమ్ ఇండియా • నేటి నుంచి హాకీ ప్రపంచకప్

భారత క్రీడా రంగంలో జీవిత కాల స్వర్ణయుగాన్ని ఆస్వాదించిన ఆట హాకీ. సువర్ణాక్షరాలతో కూడిన చరిత్ర కలిగిన హాకీ.. పూర్వ వైభవానికి ఎప్పుడూ దూరంగానే ఉంటోంది!. 1975లో చివరగా ప్రపంచకప్‌లో పతకం సాధించిన భారత్.. 1982 తర్వాత తొలిసారి వరల్డ్‌కప్‌లో ఒలింపిక్ మెడలిస్ట్‌గా పోటీపడుతోంది. వరుసగా రెండోసారి ఒడిశా ప్రభుత్వం ఆతిథ్యం ఇస్తున్న ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచకప్ నేటి ఆరంభం కానుంది. ఆతిథ్య భారత్ పతకంపై కన్నేసి సొంతగడ్డపై బరిలోకి దిగుతోంది. మన ఆటగా ప్రసిద్ధి గాంచిన హాకీలో టీమ్ ఇండియా మరోసారి మాయ చేస్తుందా? చూడాలి.

నవతెలంగాణ-భువనేశ్వర్

2023 ఎఫ్ఐహెచ్ మెన్స్ హాకీ ప్రపంచకప్‌కు సర్వం సిద్ధం. 16 జట్లు పోటీపడుతున్న మెగా ఈవెంట్‌ను వరుసగా రెండోసారి నిర్వహించేందుకు ఒడిశా ముస్తాబైంది. రౌర్కెలా, భువనేశ్వర్ స్టేడియాలు ఆతిథ్యమివ్వనున్న హాకీ ప్రపంచకప్ జనవరి 13 నుంచి ఆరంభం కానుంది. 2018 హాకీ ప్రపంచకప్ సైతం ఒడిశాలోనే జరిగింది. 2022లో 15వ హాకీ వరల్డ్‌కప్ నిర్వహించాల్సి ఉండగా, కోవిడ్ మహమ్మారి పరిస్థితుల్లో 2023 జనవరికి వాయిదా పడింది. నేడు ఆరంభం కానున్న హాకీ వరల్డ్‌కప్ విషయాలు తెలుసుకుందాం.

వరుసగా రెండోసారి :

ప్రపంచకప్‌లు వరుసగా రెండు సీజన్లు ఒకే వేదికపై నిర్వహించటం దాదాపుగా జరుగదు. కానీ ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచకప్ వరుసగా రెండు సార్లు ఒకే వేదికపై జరుగనుంది. 2018 మెన్స్ హాకీ వరల్డ్‌కప్‌కు భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం వేదికగా నిలిచింది. 2023 మెన్స్ హాకీ ప్రపంచకప్ మ్యాచులు కళింగ స్టేడియంతో పాటు బిర్సా ముండా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగనున్నాయి. 2010 మెన్స్ హాకీ ప్రపంచకప్ సైతం భారత్‌లోనే జరుగగా, న్యూఢిల్లీ వేదికగా నిలిచింది.

గతంలో ఎవరు నెగ్గారు? :

బెల్జియం డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతుంది. 2018 ఫైనల్లో షూటౌట్‌లో నెదర్లాండ్స్‌పై బెల్జియం పైచేయి సాధించింది. ఎఫ్ఐహెచ్ మెన్స్ హాకీ ప్రపంచకప్‌లో అత్యధిక పతకాలు సాధించిన జట్టు పాకిస్థాన్. పేలవ ప్రదర్శనలతో 2023 హాకీ ప్రపంచకప్‌కు ఆ జట్టు అర్హత సాధించలేదు. అగ్రజట్టు ఆస్ట్రేలియా లేకుండా జరిగిన టైటిల్ పోరుగా 2018 ఫైనల్ ప్రసిద్ధి. తాజా వరల్డ్‌కప్‌కు డిఫెండింగ్ చాంపియన్ బెల్జియంతో పాటు ఆస్ట్రేలియా సైతం టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది.

బరిలోని జట్లు, ఫార్మాట్ :

2023 హాకీ ప్రపంచకప్‌లో 16 జట్లు పోటీపడుతున్నాయి. గ్రూప్ దశలో 16 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. ప్రతి గ్రూప్‌లో నాలుగు జట్లు ఉంటాయి. గ్రూప్ దశలో ప్రతి జట్టు మిగతా మూడు జట్లతో ఆడనుంది. అగ్రస్థానంలో నిలిచిన జట్టు నేరుగా క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంది. గ్రూప్‌లో 2, 3వ స్థానాల్లో నిలిచిన ప్రీ క్వార్టర్‌ఫైనల్ ఆడతాయి. అందులో విజేత క్వార్టర్‌ఫైనల్‌కు అర్హత సాధించనుంది.

గ్రూప్-ఏ : ఆస్ట్రేలియా, అర్జెంటీనా, ఫ్రాన్స్, దక్షిణ ఆఫ్రికా
గ్రూప్-బి : బెల్జియం, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్
గ్రూప్-సి : నెదర్లాండ్స్, న్యూజిలాండ్, మలేషియా, చిలీ
గ్రూప్-డి : భారత్, స్పెయిన్, ఇంగ్లాండ్, వేల్స్

భారత్ అవకాశాలు ఎలా?



1982 తర్వాత తొలిసారి భారత జట్టు హాకీ ప్రపంచకప్‌లో ఒలింపిక్ పతక విజేతగా అడుగుపెడుతోంది. గ్రాహమ్ రీడ్ (ఆస్ట్రేలియా) టీమ్ ఇండియా చీఫ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. టోక్యో ఒలింపిక్స్ సెమీఫైనల్లో బెల్జియం చేతిలో భారత్ ఓడగా, కామన్‌వెల్త్ క్రీడల ఫైనల్లో ఆస్ట్రేలియాకు పసిడి కోల్పోయింది. యువ నాయకుడు హర్మన్‌ప్రీత్ సింగ్ భారత జట్టుకు సారథ్యం వహించనున్నాడు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడల్లో మంచి ప్రదర్శన చేసిన భారత్ ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచకప్‌లో పతకం ఆశిస్తోంది. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడల్లో భారత్‌కు అడ్డు నిలిచిన బెల్జియం, ఆస్ట్రేలియాలే ఈసారి పతక రేసులో సవాల్ విసరనున్నాయి. 2018 ప్రపంచకప్ గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన భారత్.. క్వార్టర్‌ఫైనల్లో నెదర్లాండ్స్ చేతిలో కంగుతింది. గ్రూప్ దశలో బెల్జియంను వెనక్కి నెట్టి ప్రథమ స్థానం సాధించినా.. పతకం దక్కకుండా పోయింది.

2023 ప్రపంచకప్ గ్రూప్ దశలో భారత్ కఠిన సవాల్ ఎదుర్కొనుంది. గ్రూప్-డిలో భారత్ ఉంది. స్పెయిన్, ఇంగ్లాండ్, వేల్స్‌లు భారత్‌తో పోటీపడనున్నాయి. నేడు తొలి మ్యాచ్‌లో స్పెయిన్‌తో తలపడనుండగా.. జనవరి 15న ఇంగ్లాండ్‌తో, జనవరి 19న వేల్స్‌తో పోటీపడనుంది. స్పెయిన్, ఇంగ్లాండ్‌తో మ్యాచులు రౌర్కెలాలో జరుగనుండగా, వేల్స్‌తో మ్యాచ్‌కు భువనేశ్వర్‌లో షెడ్యూల్ చేశారు.

భారత జట్టు : పీఆర్ శ్రీజేశ్, క్రిషన్ పాఠక్ (గోల్‌కీపర్లు). జర్మన్‌ప్రీత్ సింగ్, సురెందర్ కుమార్, హర్మన్‌ప్రీత్ సింగ్, వరుణ్ కుమార్, అమిత్ రోహిదాస్ (వైస్ కెప్టెన్), నీలం సంజీప్ (డిఫెండర్లు). మన్‌ప్రీత్ సింగ్, హార్దిక్ సింగ్, నీలకంఠ శర్మ, శంషేర్ సింగ్, వివేక్ సాగర్ ప్రసాద్, ఆకాశ్‌దీప్ సింగ్ (మిడ్‌ఫీల్డర్లు). మన్‌దీప్ సింగ్, లలిత్ కుమార్ ఉపాధ్యాయ్, అభిషేక్, సుఖజీత్ సింగ్ (ఫార్వర్డ్లు). రాజ్‌కుమార్ పాల్, జుగ్‌రాజ్ సింగ్ (రిజర్వ్ ఆటగాళ్లు).



నవతెలంగాణ-కోల్‌కత

కుల్దీప్ మాయజాలం, రాహుల్ అజేయ అర్థ సెంచరీతో ఈడెన్‌గార్డెన్స్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. పేసర్లు, స్పిన్నర్లు వికెట్ల వేటలో కదం తొక్కగా తొలుత శ్రీలంక 215 పరుగులకు కుప్పకూలింది. భారత టాప్ ఆర్డర్ విఫలమైనా పాండ్య, అక్షర్ జతగా రాహుల్ నిలబడ్డాడు. మరో మ్యాచ్ ఉండగానే 2-0తో వన్డే సిరీస్ భారత్ వశమైంది.

సిరీస్ సొంతమాయె!

• కుల్దీప్ మాయ, మెరిసిన రాహుల్ • రెండో వన్డేలో భారత్ గెలుపు

2-0తో వన్డే సిరీస్ కైవసం

ఈడెన్‌గార్డెన్స్‌లో భారత్ జోరు కొనసాగుతుంది. శ్రీలంకపై రెండో వన్డేలో 4 వికెట్ల తేడాతో నెగ్గిన భారత్ వన్డే సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. కుల్దీప్ (3/51), సిరాజ్ (3/30) మూడు వికెట్ల ప్రదర్శనతో విజృంభించగా తొలుత శ్రీలంక 215 పరుగులకే కుప్పకూలింది. ఛేదనలో భారత టాప్ ఆర్డర్ విఫలమైనా.. కెఎల్ రాహుల్ (64 నాటౌట్, 103 బంతుల్లో 6 ఫోర్లు) అజేయ అర్థ సెంచరీతో భారత్‌ను విజయాన్ని అందించాడు. హార్దిక్ (36), అక్షర్ (21), శ్రేయస్ (28) విలువైన పరుగులు జోడించారు. కుల్దీప్ యాదవ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. నామమాత్రపు మూడో వన్డే ఆదివారం తిరువనంతపురంలో జరుగనుంది.

టాప్ తడబాటు : 216 పరుగుల ఛేదనలో భారత తడబాటుకు గురైంది. టాప్-3 బ్యాటర్లు పవర్‌ప్లేలోనే వికెట్లు చేజార్చుకున్నారు. రోహిత్ (17), గిల్ (21), కోహ్లి (4) నిరాశపరిచారు. పది ఓవర్ల ఆట ముగిసే సరికి భారత్ 67/3 వద్ద నిలిచింది. ఫామ్‌లో ఉన్న బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ (28) మంచి ఆరంభాన్ని సద్వినియోగం చేసుకోలేదు. 86 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన భారత్ ఒత్తిడిలో పడింది.

నిలబడిన రాహుల్ : క్లిష్ట పరిస్థితుల్లో కెఎల్ రాహుల్ (64 నాటౌట్) అజేయ అర్థ సెంచరీతో నిలబడ్డాడు. హార్దిక్ పాండ్య (36)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన రాహుల్.. భారత్‌ను విజయానికి చేరువ చేశాడు. రిస్క్ లేకుండా పరుగులు చేసిన ఈ జోడీ శ్రీలంకను వెనక్కి నెట్టింది. పాండ్య నిష్క్రమించినా అక్షర్ పటేల్ (21) ఓ ఫోర్, సిక్సర్‌తో ఉత్కంఠకు తెరదించాడు. కుల్దీప్ (10 నాటౌట్) సాయంతో రాహుల్ లాంఛనం ముగించాడు. ఆరు ఫోర్లు కొట్టిన రాహుల్ ఆజేయ అర్థ సెంచరీతో భారత్‌ను గెలుపు తీరాలకు చేర్చాడు.

సిరాజ్, కుల్దీప్ కుమ్ముడు : టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంకకు మంచి ఆరంభమే దక్కింది. ఓపెనర్ అవిష్క ఫెర్నాండో (20) త్వరగా నిష్క్రమించినా.. నువనిండు ఫెర్నాండో (50), కుశాల్ మెండిస్ (34) కీలక భాగస్వామ్యం నమోదు చేశారు. పవర్‌ప్లేలో 51/1తో మెరుగ్గా రాణించిన శ్రీలంక.. మంచి స్కోరు దిశగా సాగింది. ఫెర్నాండో ఆరు ఫోర్లతో అర్థ సెంచరీ బాదగా, మెండిస్ మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో దూకుడు చూపించాడు. ఈ ఇద్దరు క్రీజులో ఉండగా 102/1తో శ్రీలంక పటిష్ట స్థితిలో నిలిచింది. ఇక్కడే భారత బౌలర్లు మాయ చేశారు. పవర్‌ప్లే వికెట్‌తో బ్రేక్ ఇచ్చిన మహ్మద్ సిరాజ్, చైనామన్ కుల్దీప్ యాదవ్ కుమ్మేశారు. చెరో మూడు వికెట్లతో శ్రీలంక పతనాన్ని శాసించారు. మెండిస్, అసలంక (15), శనక (2)ను కుల్దీప్ అవుట్ చేయగా.. ధనంజయ (0)ను అక్షర్ సాగనంపాడు. ఫెర్నాండో రనౌట్‌గా నిష్క్రమించాడు. వరుసగా వికెట్లు కోల్పోయిన శ్రీలంక కష్టాల్లో కూరుకుంది. ఉమ్రాన్ మాలిక్ సైతం జత కలవటంతో లోయర్ ఆర్డర్ బ్యాటర్లు పరుగులు చేసినా.. 39.4 ఓవర్లలోనే శ్రీలంక కథ ముగిసింది. 215 పరుగులకే శ్రీలంక కుప్పకూలింది. కుల్దీప్, సిరాజ్ మూడేసి వికెట్లు పడగొట్టగా.. మాలిక్ రెండు వికెట్లతో మెరిశాడు.

స్కోరు వివరాలు :

శ్రీలంక ఇన్నింగ్స్ : అవిష్క (బి) సిరాజ్ 20, నువానిండు (రనౌట్) 50, మెండిస్ (ఎల్బీ) కుల్దీప్ 34, ధనంజయ (బి) అక్షర్ 0, అసలంక (సి,బి) కుల్దీప్ 15, శనక (బి) కుల్దీప్ 2, హసరంగ (సి) అక్షర్ (బి) మాలిక్ 21, డునిత్ (సి) అక్షర్ (బి) సిరాజ్ 32, కరుణరత్నె (సి) అక్షర్ (బి) మాలిక్ 17, రజిత నాటౌట్ 17, కుమార (బి) సిరాజ్ 0, ఎక్స్‌ట్రాలు : 7, **మొత్తం : (39.4 ఓవర్లలో ఆలౌట్) 215.**

వికెట్ల పతనం : 1-29, 2-102, 3-103, 4-118, 5-125, 6-126, 7-152, 8-177, 9-215, 10-215.

బౌలింగ్ : షమి 7-0-43-0, సిరాజ్ 5.4-0-30-3, పాండ్య 5-0-26-0, మాలిక్ 7-0-48-2, కుల్దీప్ 10-51-3, అక్షర్ 5-0-16-1.

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ (సి) మెండిస్ (బి) కరుణరత్నె 17, గిల్ (సి) అవిష్క (బి) కుమార 21, కోహ్లి (బి) కుమార 4, శ్రేయస్ (ఎల్బీ) రజిత 28, రాహుల్ నాటౌట్ 64, పాండ్య (సి) మెండిస్ (బి) కరుణరత్నె 36, అక్షర్ (సి) కరుణరత్నె (బి) ధనంజయ 21, కుల్దీప్ నాటౌట్ 10, ఎక్స్‌ట్రాలు : 18, **మొత్తం : (43.2 ఓవర్లలో 6 వికెట్లకు) 219.**

వికెట్ల పతనం : 1-33, 2-41, 3-62, 4-86, 5-161, 6-191.

బౌలింగ్ : రజిత 9-0-46-1, కుమార 9.2-0-64-2, కరుణరత్నె 8-0-51-2, హసరంగ 10-0-28-0, డునిత్ 2-0-12-0, శనక 2-0-6-0, ధనంజయ 3-0-9-1.

క్వార్టర్స్‌లో ప్రణయ్

మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్



కౌలాలంపూర్ : మలేషియా ఓపెన్‌లో భారత సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ క్వార్టర్‌ఫైనల్లోకి చేరుకున్నాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్లో ఇండోనేషియా షట్లర్‌పై గెలుపొందిన ప్రణయ్ టైటిల్ రేసులో ఓ అడుగు ముందుకేశాడు. మూడు గేముల మ్యాచ్‌లో 21-9, 15-21, 21-16తో చికా ఆరా వార్డోయో (ఇండోనేషియా)పై హెచ్.ఎస్ ప్రణయ్ విజయం సాధించాడు. నేడు క్వార్టర్‌ఫైనల్లో జపాన్ షట్లర్ కొడాయ్ నరోకాతో ప్రణయ్ పోటీపడనున్నాడు. పురుషుల డబుల్స్ విభాగంలో స్టార్ జోడీ సాత్విక్, చిరాగ్ సైతం క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించారు. 21-19, 20-22తో వరుస గేముల్లో ఇండోనేషియా జోడీ మొహమ్మద్ ఫిక్రి, బగాస్ మౌలానాలపై సాత్విక్‌సాయిరాజ్ రాంకీరెడ్డి, చిరాగ్ శెట్టిలు గెలుపొందారు. మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి, ట్రెసా జాలీ జంట నిష్క్రమించింది. 13-21, 21-15, 17-21తో బల్గేరియా జంటపై మూడు గేముల్లో పోరాడి ఓడింది.

స్టార్, బీసీసీఐ రాజీ?

రూ.130 కోట్ల డిస్కౌంట్‌కు బోర్డు నిరాకరణ



ముంబయి : బీసీసీఐ ఇంటర్నేషనల్, డొమెస్టిక్ సీజన్ ప్రసార భాగస్వామి స్టార్ ఇండియాతో బోర్డు అపెక్స్‌కౌన్సిల్ విభేదించింది. ఐదేండ్ల ఒప్పందం ప్రకారం స్టార్ ఇండియా సగటున మ్యాచ్‌కు రూ.60 కోట్లు చెల్లించాలి. ఒప్పందం ప్రకారం ప్రతి మ్యాచ్‌కు తొలి ఏడాది రూ.46 కోట్లు, రెండో ఏడాది రూ.47 కోట్లు, మూడో ఏడాది రూ.46.5 కోట్లు, నాల్గో ఏడాది రూ.77.4 కోట్లు, ఐదో ఏడాది రూ.78.4 కోట్లు చెల్లించాలి. కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో ఐదో ఏడాది రూ.78.4 కోట్లకు బదులుగా మూడో ఏడాది చెల్లించిన రూ.46.5 కోట్లు ఇస్తానని అంటోంది. కోవిడ్ పరిస్థితుల్లో జరిగిన భారత్, దక్షిణాఫ్రికా వైట్‌బాల్ సిరీస్‌పై స్టార్ ఇండియా అభ్యంతరం తెలిపింది. ఈ అంశంపై బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ విభేదించింది. దీంతో రూ.130 కోట్ల తగ్గింపు అంశంపై బీసీసీఐ, స్టార్ ఇండియా రాజీ చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.